సంపుటము - VII
నెం. 3

28 జూలై, 1998.
మంగళవారము,
(శక సం. 1920,
శ్రావణం - 6)

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

### విషయ సూచిక

పేజి నెం.

1. సభా కార్యక్రమము: .. 341
వాయిదా తీర్మానముల అనుమతి గురించి.

2. ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు. .. 343

3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు. .. 373

4. ప్రకటనలు : .. 377

1. నక్షత్రపు గుర్తుగల, నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు వాటి సమాధానములు (జాబితాలో చేర్చబడనివి) సభా సమక్షంలో ఉంచుట గురించి.

2. స్వల్ప వ్యవధి ప్రశ్నలు, 74 మరియు 304 నిబంధనల క్రింద ప్రస్తావించబడిన అంశములకు (అజెండాలో చేర్చబడనివి) సమాధానములు నేరుగా సభ్యులకు పంపించుట గురించి.

3. రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీలలో గౌరవ సభ్యుల నియామకము గురించి.

(తరువాయి మూడవ కవరులో)

---

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది
1998.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ యనమల రామకృష్ణుడు |
| ఉప సభాపతి | : | శ్రీ ఎన్. మహమ్మద్ ఫరూక్ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ పి. చంద్రశేఖర్ |
| | | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| | | డా. అబ్దుల్ రెహమాన్, ఎస్. |
| | | శ్రీ డి. ఎస్. రెడ్యానాయక్ |
| | | శ్రీ డి. రాజగోపాల్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ సి. వెంకటేశన్ |
| కార్యదర్శి | : | శ్రీ ఎస్. డి. కమలాకర్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ బి. వి. శర్మ |
| | | శ్రీ కె. తుల్జానందసింగ్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి టి. అంజనీబాయి |
| | | శ్రీ టి. వి. సత్యనారాయణ |
| | | శ్రీ కె. వి. డేవిడ్ జ్ఞానకన్ |
| | | శ్రీ ఆర్. భాస్కరన్ |
| | | శ్రీ ల్పైకూర్ రెహమాన్ అన్సారి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఆర్. అంజయ్య |
| | | శ్రీ సయ్యద్ అహమద్ |
| | | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| | | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీమతి ఇందిరాగాంధి |
| | | శ్రీ పి. కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎమ్. ఎ. సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్. ఆర్. సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

### (పదునాల్గవ సమావేశము : తొమ్మిదవ రోజు)

---

మంగళవారం, జూలై 28, 1998

---

(సభ ఉదయం 9-00 గంటలకు సమావేశమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

### సభా కార్యక్రమము

### వాయిదా తీర్మానముల అనుమతి గురించి

(ప్రతిపక్ష సభ్యులంతా ఒక్కుమ్మడిగా లేచి మాట్లాడడానికి ప్రయత్నించారు)

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం):- అధ్యక్షా, హోంగార్డ్స్‌కు అట్లాగే ఫారెస్టు వర్కర్స్ గురించి అస్యూరెన్స్ ఇచ్చారండీ ఈ హౌస్‌లో ···

శ్రీ గాదె వెంకటరెడ్డి (పరుచూరు):- 1997-98లో ఇవ్వవలసిన ఇళ్ళు ఇంతవరకు ఇవ్వలేదు వీకర్ సెక్షన్స్‌కు ···

శ్రీ పి. రామయ్య (నిడుమోలు):- ఫారెస్టు వర్కర్స్ గురించి ఈ హౌస్‌లో అస్యూరెన్స్ ఇచ్చారండీ ···

Mr. Speaker:- I have received your Adjournment Motions.

First Adjournment Motion given notice of by 1. Sri Gade Venkata Reddy, 2. Sri J.C. Diwakar Reddy, 3. Sri M. Kodanda Reddy, 4. Sri Kanna Lakshmi Narayana, 5. Dr. D.L. Ravindra Reddy, 6. Sri M. Sashidhar Reddy, 7. Sri D. Nagender, 8. Sri D.S. Redya Naik, 9. Sri K.R. Suresh Reddy, 10. Sri E. Pratap Reddy, 11. Sri T. Jeevan Reddy, 12. Sri M. Sikhamani, 13. Sri N. Venkata Rama Raju, 14. Sri N. Varadarajulu Reddy, 15. Sri M. Narayana Reddy, 16. Sri K. Ram Bhupal Reddy, 17. Sri S. Sambaiah, 18. Sri Y.S. Vivekananda Reddy, 19. Smt. K. Jyothi Devi, 20. Sri Devineni Rajasekhar, 21. Sri R. Damodar Reddy, 22. Sri M. Narsimhulu, 23. Sri G. Muddu Krishnama Naidu, 24. Sri K. Prakash Reddy and 25. Sri N. Gade Lingappa with regard to non sanction of Houses for weaker sections in the State during 1997-98 has been disallowed and

you are entitled to raise it during the zero hour. It will be open hour today.

Second Adjournment Motion given notice of by 1. Sri P. Nageswara Rao. 2. Sri Ch. Rajeswara Rao, 3. Sri Vanka Satyanarayana 4. Sri M. Anjaneyulu, 5. Sri Ch. Vittal Reddy, 6. Sri K. Subba Raju, 7. Sri K. Rama Krishna, 8. Sri D. Chinna Mallaiah, 9. Sri M.B. Chowhan, 10.Sri U. Narayana Rao 11.Sri G.M.N.V. Prasad 12. Sri V. Abbaiah, 13. Sri G. Demudu, 14. Sri G. Yadagiri Reddy and 15. Sri G. Mallesh with regard to non-implementation of the assurances given in the House on Village Forest Workers and on Home Guards has been disallowed. I will get - the assurance given on the Floor of the House by the Minister I will see what the reply is from the Government, and

Third Adjournment Motion given notice of by 1. Sri Asaduddin Owaisi and 2. Sri Mumtaz Ahmed Khan with regard to the clogging of drain water in many parts of the low lying areas in Twin Cities due to the failure of emergency squad of M.C.H. in assisting to drain out rain water from low lying areas on 27-7-1998 has been disallowed.

Sri Asaduddin Owaisi (Charminar):- It is very important.

Mr. Speaker:- Shall I adjourn the House to go to clean the drains.

Sri Asaduddin Owaisi:- Sir, No Sir.

Mr. Speaker:- That is why, it has been disallowed. You can raise it during the zero hour.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ (పెదకూరపాడు):- 22 లక్షల ఇళ్ళు ఇస్తామని బడ్జెట్‌లో ప్రామిస్ చేశారు. ఇంతవరకు ఇవ్వలేదు ....

Mr. Speaker:- You raise during the zero hour.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- ఇంతవరకు అసలు మొదలుపెట్టలేదు .....

Mr. Speaker:- Today we have got lot of business. If you are able to complete before 2.00 p.m., I will be happy otherwise, I will adjourn the House at 2.00 p.m. sharply. If possible, even before that.

## ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

### విజయనగరంలోని హజరత్ బాబా ఖాదర్‌వలి దర్గావద్ద అభివృద్ధి కార్యక్రమాలు

81-

*7301-(ఓ)-సర్వశ్రీ ముంతాజ్ అహ్మద్ ఖాన్ (యాకుత్‌పూరా), అసదుద్దీన్ ఒవైసీ:- దేవదాయ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) విజయనగరంలోని హజరత్ బాబాఖాదర్‌వలి దర్గా దేవాలయ శాఖ నియంత్రణ క్రింద వున్న విషయం, హిందూ, ముస్లిం భక్తులిరువురూ పెద్ద సంఖ్యలో ఆ దర్గాను సందర్శిస్తారను విషయం వాస్తవమేనా;

(ఆ) దేవదాయశాఖ వారు మసీదును నిర్మించేందుకు, స్త్రీ, పురుషులకు స్నాన సదుపాయాలు మున్నగు వాటిని కల్పించేందుకు ఎట్టి చర్యలను తీసుకొనని విషయం, ఎట్టి అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టని విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, సక్రమ నిర్వహణకై ఈ దర్గాను వక్ఫ్ బోర్డుకు అప్పగించేందుకు ప్రభుత్వం యోచిస్తున్నదా;

(ఈ) లేనిచో, అందుకుగల కారణములెవ్వి?

దేవాదాయ శాఖ మంత్రి (సింహాద్రి సత్యనారాయణ రావు):- (అ) అవునండి.

(ఆ) లేదండి. సందర్శించే యాత్రికుల కోసం తాత్కాలిక మరుగుదొడ్లు, స్నానపు గదులను కల్పించడమయింది.

(ఇ) లేదండి.

(ఈ) చట్టంలోని 38వ విభాగం క్రింద ఈ ధర్మాదాయ సంస్థ ప్రముఖమైనదిగా, రిజిస్టరు అయినందున, 1987, ఆంధ్రప్రదేశ్ ధర్మాదాయ, హిందుమత సంస్థలు, దేవాదాయాల చట్టంలోని నిబంధనలు దీనికి వర్తిస్తాయి. ఈ సంస్థ స్వభావానికి సంబంధించిన విషయం కాకినాడలోని దేవాదాయశాఖ, డిప్యూటీ కమీషనరు సమక్షంలో వివాదంలో ఉన్నది.

Sri Asaduddin Owaisi:- Sir, there should not be any dispute as all the Dargas are under Wakf Board. They are wakf

properties. Secondly, I want to know from the Hon'ble Minister. What is the dispute regarding the nature of the institution? How long will this enquiry take place by the Deputy Commissioner, Endowments Department? It is also true that the Mecca Masjid and the Royal Mosque which were once under the control of the Endowments Department are now under the Minorities Welfare Department? Citing the same example, why can't you give back this Darga to the Minorities Welfare Department or to the Wakf Board because the Mecca Masjid and the Royal Mosque were also registered under Section 38 of the Act.

శ్రీ సింహాద్రి సత్యనారాయణ రావు:- అధ్యక్షా, డిప్యూటీ కమీషనర దగ్గర విచారణలో ఉంది. ఈ దర్గా దేవాదాయ, ధర్మాదాయ శాఖ క్రిందకు వస్తుందా, రాదా డిస్పైడ్ వేయడానికి వారి దగ్గర విచారణ జరుగుతున్నది. అది డిస్పైడ్ కాగానే వారికే స్వాధీనం చేయడానికి సిద్ధంగా ఉన్నాం.

Sri Asaduddin Owaisi:- I want to mention one point. The Hon'ble Minister can answer this. The Mecca Masjid and the Royal Mosque were registered under Section 38 of the Act. Without any enquiry they were given to the Wakf Board. Therefore, this Darga can also be given to Wakf Board. Sir, majority of the Dargas are under the control of the Walk Board.

శ్రీ సింహాద్రి సత్యనారాయణరావు:- మైనార్టీ వాళ్ళు సివిల్ కోర్టుకు వెళ్ళడం జరిగింది. కోర్టులో కేసు డిస్పోజ్ ఆఫ్ కాగానే మేము వారికి స్వాధీనం చేస్తాం.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (వర్ధన్నపేట):- అసలు దర్గాను తీసుకొని వెళ్ళి ధర్మాదాయ శాఖకు లింక్ పెట్టడం ఏమిటి? ఈ దర్గాకు సంవత్సరానికి ఎంత ఆదాయం వస్తుంది. ఆ ఆదాయాన్ని ఏ రూపంలో ఖర్చుపెడుతున్నారు. ఎవరు దానికి ఆధిపత్యం వహిస్తున్నారు? అట్లాగే ఇప్పటివరకు వచ్చిన ఆదాయంతో భక్తులకు ఏ సౌకర్యాలు సమకూర్చారు?

శ్రీ సింహాద్రి సత్యనారాయణరావు:- అధ్యక్షా, ఈ దర్గాకు సంవత్సరానికి 40, 50 వేల రూ.ల వరకు ఆదాయం వస్తుంది. వచ్చిన ఆదాయంతో భక్తుల కొరకు దర్బార్ హాల్, రెస్టు రూమ్, సిట్టింగు రూమ్, మెస్ హాల్, బాత్‌రూమ్స్, బోర్‌వెల్ త్రవ్వడం మొదలైనవివ చేయడం జరిగింది. These are the things done by the Management.

మేనేజ్‌మెంట్ అక్కడ ఒక సేవా సమాజాన్ని ఏర్పాటు చేసింది. అప్పట్లో విజయనగరం జిల్లా కలెక్టరుగా పనిచేసిన అతను కూడా ముస్లింకు చెందినవాడే. అప్పుడు వాళ్ళు వెళ్ళి ఈ దర్గా కొరకు ఒక కమిటీని వేయమని కోరగా, కమిటీని వేయడం జరిగింది. అదేవిధంగా విజయ నగరం మహారాజా వారు 18 ఎకరాలు ఇవ్వడం జరిగింది. దాంట్లో 13 ఎకరాల్ని 'వుడా' వారు అక్వయర్ చేయడం జరిగింది. దానికి 5 లక్షల రూ.లు కావాలన్నారు. అది కూడ డిస్‌ప్యూట్‌లో ఉంది. ఇవన్నీ డిస్పోజ్ కాగానే స్వాధీనం చేస్తాం.

శ్రీ గద్దె బాబూరావు (చీపురుపల్లి):- అధ్యక్షా, మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. విజయనగరంలోని ఈ దర్గాకు హిందువులు కూడ ఎక్కువగా వెళ్ళుతూ ఉంటారు. అయితే అక్కడ భక్తుల కొరకు బాత్‌రూమ్స్, లేవట్రీస్ టెంపరరీగా మాత్రమే ఉన్నాయి. చాలా ఎక్కువ మంది భక్తులు వస్తున్నారు కాబట్టి పర్మినెంట్ బాత్‌రూమ్స్, లేవట్రీస్ ఎప్పటిలోగా కడతారు?

9.10 ఉ. రెండవది, ఆ పక్కనే పైడితల్లి అమ్మవారి గుడి కూడా వుంది. అక్కడకు వచ్చిన వాళ్ళు కొంచెం దూరం అయినప్పటికీ యిక్కడకు కూడా వెడతారు. కాబట్టి వీటికి పెరమనెంటు సదుపాయాలు ఎప్పటిలోగా చేస్తారు?

శ్రీ సింహాద్రి సత్యనారాయణరావు:- కాంపెన్సేషను ఎమౌంటు రాగానే పెరమనెంటు స్ట్రక్చర్స్ ఏర్పాటు చేస్తాము.

Sri Basheeruddin Babukhan:- Sir, this particular Darga is still under the control of the Endowments Department and the Department will have a budget for its maintenance and development. How much money is allocated by the Endowments Department for betterment of facilities? How much money was allocated and how much money was spent during the last year? Will the Government take steps to provide all the amenities? Secondly Sir, there are other Dargas which have substantial income and are under the Control of the Wakf Board. What steps the Government is taking to improve the facilities utilising the large amounts of deposits that are coming by way of auction of various things? What are the developmental activities that are being taken up thereon?

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్ (చాంద్రాయణగుట్ట):- సార్, యాక్చ్యువల్‌గా ఈ దర్గాకు మొత్తం ఆంధ్రప్రదేశ్‌లో వుండే హిందువులు మాత్రమే కాక గుల్బర్గా అజ్మీర్ నుంచి కూడా వస్తారు. అందరూ వస్తారు.

మిస్టర్ స్పీకర్:- విజయనగరం గురించి చెప్పండి.

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్:- హిందువులే కాదు అందరూ వస్తారు.

Mr. Speaker:- The people of Vizianagaram are more secular. That is why they visit Dargas.

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్:- హిందువులే వస్తారు కాబట్టి ఎండోమెంటు అనడం కాదు. ఆ సమస్య లేదు. విజయనగరంలో ఈ దర్గా ఉన్నది. మాస్క్ కావాలి. మాస్క్ లేదక్కడ. ముస్లిమ్సు కమిటీ ఉన్నదక్కడ. మైనారిటీ వెల్ఫేర్ బోర్డుకు షిఫ్టు చేస్తే మంచిది.

శ్రీ సింహాద్రి సత్యనారాయణరావు:- ఇది ఎన్.ఎం.డి. డిపార్టుమెంటు ఖర్చు పెట్టలేదు. డోనర్సు యిచ్చిందే ఖర్చు పెడుతున్నారు. మిగతా దర్గాల గురించి నా వద్ద యిప్పుడు సమాచారం లేదు. ఈ దర్గా గురించి చెప్పడం జరిగింది. అమానుల్లాఖాన్‌గారు చెప్పినట్లు అందరు వెడుతున్నారు, ఎక్కువగా హిందువులు వెడుతున్నారు. ఎక్కువగా హిందువులే డొనేట్ చేస్తున్నారు. అది డిసైడ్ చేయగానే స్వాధీనం చేస్తాము.

### రాష్ట్రంలో ఆర్. అండ్ బి. శాఖ క్రింద రెస్టు షెడ్ - కమ్ రెస్టారెంట్లు

82-

*7300-(ఒ)-సర్వశ్రీ పి. రాంభూపాల్‌రెడ్డి (గిద్దలూరు), ఎం. కాశిరెడ్డి (కనిగిరి), బి. రాజశేఖరరెడ్డి (నందికొట్కూరు):- రోడ్లు, భవనాల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) జెడ్చెర్ల సమీపాన కర్నూలు - హైదరాబాద్ జాతీయ రహదారి ప్రక్కన గల రెస్ట్‌షెడ్-కమ్-రెస్టారెంటును రోడ్లు, భవనాల శాఖ నిర్మించినదా;

(ఆ) అందుపై చేసిన వ్యయమెంత;

(ఇ) ప్రస్తుతం ఆ రెస్టారెంటు ఉపయోగములో లేని విషయం వాస్తవమేనా;

(ఈ) అయినచో, అందుకు గల కారణములెవ్వి?

(ఉ) ప్రస్తుతం రాష్ట్రంలో అట్టి రెస్టారెంట్ కమ్ - రెస్టు షెడ్లు ఎన్ని కలవు?

రోడ్లు, భవనాల శాఖమంత్రి (శ్రీ ఎస్.వి. సుబ్బారెడ్డి):- (అ) అవునండి.

(ఆ) రూ. 20.00 లక్షలు.

(ఇ) అవునండి.

(ఈ) ఈ దారి ప్రక్క సదుపాయాలను 01-4-1993 నుండి కౌలుకు తీసుకున్న కంట్రాక్టరు వెనక్కు వెళ్లారు. దరిమిలా పిలిచిన టెండర్లకు ఎలాంటి జవాబు రాలేదు.

(ఉ) 4వ జాతీయ రహదారి మద్రాసు - చిత్తూరు బెంగుళూరు విభాగంపై పలమనేరు వద్ద మరొక షెడ్డు-కం-రెస్టారెంటు (దారిప్రక్క సదుపాయాలు) ఉన్నది. దానిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రయాణ, పర్యాటక అభివృద్ధి సంస్థ లిమిటెడుకు బదిలీ చేయడం జరిగింది. దానిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రయాణ, పర్యాటక అభివృద్ధి సంస్థ నిర్వహిస్తున్నది.

శ్రీ పి. రాంభూపాల్‌రెడ్డి:- అధ్యక్షా, రెస్టారెంటును నిర్మించారా అంటే అవునన్నారు. రూ. 20 లక్షలు వ్యయం అయ్యిందన్నారు. రూ.20 లక్షల ప్రభుత్వ ధనం ఖర్చు పెట్టి, దాదాపు 10 సంవత్సరాల నుంచి అది ఉపయోగంలో లేకుండా, మళ్ళీ కాంట్రాక్టరు వెనక్కు వెళ్ళే పరిస్థితిలో ప్రభుత్వం అయినా దానిని తీసుకుని నడపవలసిన అవసరం వుంది. ఆ రోడ్డు పైన ఎంతోమంది వాహనాలపై పోతూ వుంటారు. వారికి అది సౌకర్యంగా వుండే పరిస్థితి వుంది. 1993 నుంచి కౌలుదారు తీసుకుని, యింతవరకూ నడపలేదని మంత్రిగారు తెలియజేశారు. నడపకపోతే యింకెవరిన్నైనా టెండర్సు పిలవవచ్చు కదా? టెండర్సు పిలిస్తే రాకపోతే ఏమి చర్యలు తీసుకున్నారు?

శ్రీ ఎస్.వి. సుబ్బారెడ్డి:- కాంట్రాక్టర్లు బ్యాక్ అవుట్ అయ్యేక అక్కడ వున్న ఫర్నిచరు హాండోవరు చేసుకుని 6 సార్లు టెండర్లు కాల్‌ఫర్ చేశాము. కాల్‌ఫర్ చేసినప్పటికీ ఎవరూ ముందుకు రాలేదు. 1993-94లో టూరిజం డిపార్టుమెంటును కన్‌సల్ట్ చేయడం జరిగింది. వారు కూడా ముందుకు రాలేదు. తర్వాత మహబూబునగరు జిల్లా కలెక్టరు అక్కడ జిల్లా కోర్టును స్టార్టు చేయడానికి వారితో సంప్రదింపులు చేయడం జరిగింది. వారు కూడా ముందుకు రాలేదు. తర్వాత ఆర్టీసీతో సంప్రదింపులు చేశాము. వాళ్ళు కూడా ముందుకు రాలేదు. ఇప్పుడిప్పుడే టిటికం వారు ఆ బిల్డింగును తీసుకుంటామని అంటున్నారు. అది ఫైనలైజు కావలసి వుంది.

శ్రీ పి. రాంభూపాల్‌రెడ్డి:- ఏ ఉపయోగమూ లేని ప్రదేశంలో ప్రభుత్వం ఎంతో డబ్బు ఖర్చు పెట్టడం ఎందుకు జరిగింది? నాకు అర్థం కావడం లేదు. ఇప్పుడైనా ఆర్ అండ్ బి డిపార్టుమెంటు వారు ఆ భవనాన్ని గెస్టుహౌసుగా మార్చడానికి వీలవుతుందా?

శ్రీ ఎస్.వి. సుబ్బారెడ్డి:- అధ్యక్షా, దాని ప్రక్కనే ఒక ఆర్ అండ్ బి 3 సూట్ గెస్టుహౌసు యిప్పటికే వుంది. వేరే గెస్టుహౌసు స్టారు చేయడానికి అవసరం లేదు.

శ్రీ పి. రాంభూపాల్‌రెడ్డి:- ఆ భవనాన్ని వృధాగా అట్లాగే వదిలేస్తారా? లేక అమ్మడానికైనా ప్రయత్నం చేస్తారా? గెస్టుహౌసుకి ఉపయోగించకుండా, ఎవరూ కూడా తీసుకోకుండా ప్రభుత్వ సొమ్ము రూ. 20 లక్షలు ఖర్చు చేసి వృధాగా ఉంచడం కన్న ప్రభుత్వం అమ్మే ప్రయత్నమైనా చేస్తారా?

శ్రీ సి. రామచంద్రారెడ్డి (వాయల్పాడు):– అధ్యక్షా, రాష్ట్రంలో పలమనేరు, జడ్చెర్ల వద్ద రెస్ట్‌షెడ్–కం–రెస్టారెంట్లు కట్టారని మంత్రిగారు చెప్పారు. రాష్ట్రంలో పిల్‌గ్రిమ్ సెంటర్లు చాలా వున్నాయి. తిరుపతి, అన్నవరం, శ్రీశైలం వంటివి నేషనల్ హైవేస్‌కు అనుసంధానంగా వున్నాయి. ఇంకా స్టేట్‌లో యిటువంటి రెస్ట్‌షెడ్ కం–రెస్టారెంట్లు నిర్మించే ప్రతిపాదన వుందా? ఐడెంటిఫై యింకా చేశారా?

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపూర్):– అధ్యక్షా, ఈ భవనాలు ఆర్. అండ్ బి. నిర్మించిందా? మరి ఈ భవనాల నిర్మాణానికి విలువ ఎంత? ఎస్టిమేటు ఎంత? ఇవి యిప్పుడు శిధిలావస్థలో కూలిపోయే పరిస్థితిలో వున్నాయి. ఆ భవనాలు ఎవరూ తీసుకునే పరిస్థితి లేదు. మరి ఆ భవనాలను ఏమి చేస్తారు? మంత్రిగారు చెబుతారా?

శ్రీ డి. చినమల్లయ్య (ఇందుర్తి):– అధ్యక్షా, రామభూపాల్‌రెడ్డిగారు అడిగినట్లు 20 లక్షల రూపాయల విలువ చేసే భవనం నిరుపయోగంగా వుండే ప్రాంతంలో కట్టడానికి కారణాలు ఏమిటి? దాని మీద విచారణ చేసి, అటువంటివి యిక ముందు చేయకుండా ఆ విధంగా ఆలోచన చేసిన అధికారులపై కఠినమైన చర్య తీసుకునే అవకాశం వుందా?

శ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్):– అధ్యక్షా, నేషనల్ హైవే మీద కట్టిన రెస్ట్‌షెడ్ కం–రెస్టారెంట్లు 1993 నుంచి ఈ రోజు వరకూ ఖాళీగా వుండటానికి ఎందుకు బాధ్యులయ్యారు? ఆర్. అండ్ బి. వారిని అడుగుతున్నాను. టూరిస్టులు వస్తూ వుంటారు, వెహికిల్సు నడుస్తూ వుంటాయి. మరి రెస్టారెంటు నడపడానికి టూరిజం డిపార్టుమెంటుకు ఎందుకు హేండోవర్ చేయలేదు? వారు రాలేదని అనడం సరికాదు. ఆర్. అండ్ బి. మన ప్రభుత్వానిదే, అలాగే టూరిస్టు డిపార్టుమెంటూ మన ప్రభుత్వానిదే. వారికిస్తే అంతో యింతో యాత్రికులకు, ప్రయాణీకులకు లాభం కలుగుతుంది కదా?

శ్రీ డి. నాగేందర్ (ఆసిఫ్‌నగర్):– సార్, రెస్ట్‌షెడ్–కం–రెస్టారెంట్లు హైవే మీద కడితే, వి.ఐ.పి.లు గాని, ఎవరైనా గాని వెళ్ళినప్పుడు ట్రాన్సిట్ హోల్సుగా ఉపయోగ పడతాయి. ఇటువంటి రెస్టారెంట్లు ఎన్ని వున్నాయి?

9.20 ఉ. ఇందులో రెస్ట్‌షెడ్లు ఉన్నా లేకపోయినా లక్షలాది రూపాయలు వీటి రిపేర్ల కోసం అధికారులు దుర్వినియోగం చేస్తున్న మాట వాస్తవం. అది మంత్రిగారి దృష్టికి వచ్చిందా? వస్తే అధికారులపై ఎటువంటి చర్యలు తీసుకొన్నారు.

శ్రీ ఎస్.వి. సుబ్బారెడ్డి:– అధ్యక్షా, జడ్చర్ల రోడ్డు మీద నేషనల్ హైవే పైన ఉంది. దీని కోసం 6 సార్లు టెండర్లు పిలవడం జరిగింది. టెండర్లు పిలవడమే కాకుండా ఇతర డిపార్టుమెంట్లను కూడా సంప్రదించాము. టూరిజం డిపార్టుమెంట్‌తో 1994 లోనే సంప్రదించగా వారు ముందుకు రావడం లేదు. ఈ సందర్భంగా టెలికాం డిపార్టుమెంట్‌తో సంప్రదింపులు జరుపుతున్నాము. వారు ముందుకు వచ్చే అవకాశం ఉంది. వారు తీసుకోడానికి అన్ని రకాలుగా అవకాశం ఉందని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను. శ్రీ విఠల్‌రెడ్డిగారు ఎంత ఖర్చయిందని అడిగారు. 20 లక్షల రూపాయలు ఖర్చు చేశాము.

ఒకసారి టెండర్లు తీసుకొన్న తరువాత కంట్రాక్టరు బ్యాకవుట్ అయితే అతని ఫర్నిచర్ వేలం వేశాము· వాటికి 32 వేలు లభించింది· ఇది నేషనల్ హైవేపై వుంది· టూరిజం డిపార్ట్మెంట్ ముందుకు వస్తే ఇవ్వడానికి ఈ డిపార్ట్మెంట్ సిద్ధంగా వుందని మీ ద్వారా సభ్యులకు మనవిచేస్తున్నాను·

**CORRUPTION AT COMPOSITE CHECK-POST, SALOORA VILLAGE NIZAMABAD DISTRICT**

83-

*7301-(I)-Q-Sarvasri K. Viswanadham (Ungutur), Seethamsetti Venkateswara Rao (Yellavaram), Reddi Satyanarayana (Madugula), R. Chandra Sekhar Reddy (Wanaparthy) and Smt. K. Prathibha Bharathi (Etcherla):- Will the Chief Minister be pleased to state:

(a) whether the composite check post located at Saloora Village in Bodhan Mandal is credited with corruption, so much so, collection of commercial taxes has dropped down significantly;

(b) whether the R.T.O. Officials are not subjecting to weighment of over loaded lorries; and

(c) if so, the action taken thereon?

Deputising the Chief Minister for Finance (Sri P. Ashok Gajapathi Raju):- (a) No, Sir, However, fall in collection is noticed.

(b) Yes Sir, The weigh-bridge is under repairs.

(c) Efforts are being made to get the weigh-bridge repaired.

శ్రీ కె· విశ్వనాధం:- అధ్యక్షా, లేదండి అని సమాధానం ఇచ్చారు· మరి వసూళ్ళు తగ్గిపోయిందని సమాధానంలో ఉంది· దానికి కారణాలు తెలుసుకొని దీనిమీద చర్యలు చేపడతారా? రెండవ విషయం ఈ వే బ్రిడ్జి మరమ్మత్తులో ఉందని అన్నారు· 6 సంవత్సరాల నుండి మరమ్మతులో ఉందని అంటే దీనిపై అధికారుల నిర్లక్ష్యం అర్థం చేసుకోవాలని కోరుతున్నాను· 6 సంవత్సరాల నుండి బాగు చేయకుండా అధికారులు

నిర్లక్ష్యం చేస్తున్నారు అంటే దీనికి బాధ్యత తీసుకొని చర్య తీసుకొనే కార్యక్రమం గురించి చెప్పాలని కోరుతున్నాను.

Sri P. Ashok Gajapathi Raju:- At the integrated check-post traffic was reduced because the vehicles started diverting to another place called Madnoor. There the traffic is increasing. We have computerised the check-post to capture information. The main purpose of this check-post is to capture information so that the transactions can be brought to tax. That is what happened. The weigh-bridge has not been used for some time. We will get it repaired. On an average ten trucks have been taken for weighment on the weigh- bridge provided elsewhere. The transport authorities appear to have collected reasonable money on weighment. For 1996-97 they collected amount around Rs. 95 lakhs.

(At this juncture the noise of Cellular Phone was heard from the Press Gallery)

Mr. Speaker:- I alert the Press people not to use the Cellular Phones.

Sri P. Ashok Gajapathi Raju:- It can be confiscated.

శ్రీ కె. విశ్వనాథం:- అధ్యక్షా, ఇది 20.3.98న పేపర్లో వచ్చింది. 6 సంవత్సరాల నుండి ఈ బ్రిడ్జి మూల పడి వుందని పేపర్లో వచ్చి కూడా 6 మాసాలు అవుతోంది. పేపర్లో వచ్చిన తరువాత కూడా ఈ బ్రిడ్జి రిపేరు కాకుండా ఈ విధంగా ఉందంటే ఆ అధికారుల నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

Sri P. Ashok Gajapathi Raju:- Every effort is made to safeguard revenue. There has been some dealy in getting the weigh-bridge repaired and we will look into it.

శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు:- ఈ చెక్‌పోస్టు ఒక శాఖది కాదు. ఎక్సయిజ్ రవాణా, మార్కెటింగ్, పౌర సరఫరాలు, వాణిజ్యశాఖకు సంబంధించింది ఈ చెక్‌పోస్టు. 6 సంవత్సరాలుగా ఈ బ్రిడ్జి పాడయిపోయింది. ఈ చెక్‌పోస్టులో వెయింగ్ మిషన్ కూడా పాడయిందని 6 మాసాల క్రితం పేపర్లో వచ్చింది. దీనిని బాగుచేయడానికి అనుమతి ఇవ్వాలని అంటున్నారు. దీనికి అనుమతి ఇచ్చారా? ప్రతిరోజు ఈ బ్రిడ్జి నుండి వెళ్ళే

వాహనాలు ఎన్నో ఉంటాయి. అక్కడ తూకం లేని కారణంగా రకరకాల ఆరోపణలు చేసి లారీల యాజమాన్యం నుండి వేలాది రూపాయలు పిండుతున్న మాట వాస్తవమా? మంత్రిగారు చెప్పాలి.

Sri P. Ashok Gajapathi Raju:- In 1997-98 a total of 1,25,132 vehicles have been checked at this Check-post. In 1996-97 the number of vehicles checked at this Check-post is 1,45,425. It is a fact that there 's a drop in the number of vehicles. There is a thinking to go in for digital weigh-bridge. I already mentioned that it is an integrated check-post. In integrated check-posts many departments will be there.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఆర్థిక మంత్రిగారికి ప్రజల మీద పన్ను వేయడంలో వున్న ఉత్సాహం లీకేజీలు రెక్టిఫై చేయడంలో లేదు. బ్రిడ్జి చెడిపోయి 6 సంవత్సరాలయినా, ఆదాయం తగ్గిపోయినా పట్టించుకొనే స్థితిలో లేరు. ఇది అందరిది కానీ నా ఒక్కరిది కాదు. పోయేది పొత్తులోదే అనుకొంటున్నారు. ఇది మహారాష్ట్ర సరిహద్దులలో ఉంది. అక్కడినుండి ఇల్లీసిట్ లిక్కర్ భారీ సంఖ్యలో ఈ బ్రిడ్జి మీదగా రవాణా అవుతుంది. దీని వలన మనకు ఎంత ఆదాయం తగ్గుతుంది? ప్రభుత్వం తక్షణమే చర్య తీసుకోడానికి ఆలోచన చేయాలి.

శ్రీ పి. అశోక్ గజపతి రాజు:- అధ్యక్షా, ఎగవేతను అరికట్టడానికి తీవ్ర కృషి జరుగుతోంది. ఇందుకోసం వెహికల్స్ మద్నూరు డైవర్ట్ అయినా కంప్యూటరైజేషన్ ద్వారా ఇన్ఫర్మేషన్ క్యాప్చర్ చేశాము. ఎవరినీ విడిచి పెట్టడం లేదు. స్పెసిఫిక్‌గా ఏదన్నా కేసే వుంటే ప్రభుత్వ దృష్టికి తెస్తే తప్పకుండా చర్య తీసుకుంటాము. నింద వేయడం తప్ప తరువాత విషయాలలో సహకరించకపోతే ఇది మంచి పద్ధతి కాదని మనవిచేస్తున్నాను.

శ్రీ రెడ్డి సత్యనారాయణ:- అధ్యక్షా, ఈ చెక్‌పోస్టులో అవినీతికి పాల్పడుతున్నారా అని ప్రశ్న వేశాము. లేదని చెప్పారు. సంతోషం. కానీ వసూళ్లు తగ్గాయి. ఆపరేషన్ సక్సెస్‌ఫుల్ బట్ పేషెంట్ డెడ్ అంటే ఎట్లా సార్? వసూలు తగ్గిన దానిపై యాక్షన్ తీసుకోవాల్సిన అవసరం లేదా? 6 సంవత్సరాల క్రితం చెడిపోయిన దానికి వెంటనే చర్యలు తీసుకొంటారా?

శ్రీ పి. అశోక గజపతిరాజు:- అధ్యక్షా, వసూళ్లు తగ్గలేదు. ఆ ఆలోచన ఎందుకు వచ్చిందో నాకయితే అర్థం కావడం లేదు. వాహనాలు అక్కడ నుండి డైవర్ట్ కావడం జరిగింది. మద్నూరు ద్వారా రావడం ప్రారంభమయితే అక్కడ వున్న చెక్‌పోస్టును కంప్యూటరైజ్ చేసి ఏ మాత్రం తప్పులు లేకుండా వసూలు చేస్తున్నాము. అక్కడి

ఉద్యోగులు ఎవరయినా అవినీతికి పాల్పడినట్లు తెలిస్తే కఠినమైన చర్య తీసుకొంటానని మనవిచేస్తున్నాను.

9.30 ఉ. శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, ఈ చెక్‌పోస్టులు ఒక్క బోధన్ లోనే కాకుండా రాష్ట్రంలో అనేక రహదారులపైన వున్నాయి. మంత్రిగారు ఈ లీకేజీలను అరికట్టడానికి ఎప్పుడైనా విజిట్ చేసారా? మీరు కేవలం అధికారులు ఇచ్చే సమాచారం మీద, పత్రికలలో వచ్చే సమాచారం మీదా ఆధారపడుతున్నారు. గతంలో మేము అధికారంలో వున్నపుడు, బాపిరాజుగారు మంత్రిగా వున్నపుడు జవాబు చెప్పేవారు. ఆయన ముసుగు వేసుకుని స్వయంగా వెళ్ళి చెక్‌పోస్టులను విజిట్ చేసి వచ్చేవారు. మీరు ఆ విధంగా కృషి చేస్తారా? ఎందుకంటే 6 సంవత్సరాల నుంచి ఈ ఇష్యూ అలాగే వుంది.

మిస్టర్ స్పీకర్:- మీరు బాపిరాజుగారి ముసుగు ఇవ్వండి.

శ్రీ పి. అశోక్ గజపతి రాజు:- బాపిరాజుగారు నిజంగానే కమర్షియల్ టాక్సెస్ మినిస్టర్‌గా చేసారు, అందులో అనుమానం ఎవరికీ లేదు. I introduced this integrated check-post in 1985 when I first became Minister for Commercial Taxes.

మిస్టర్ స్పీకర్.- మీరు మారు వేషంలో వెళతారా అని అడుగుతున్నారు.

శ్రీ పి. అశోక్ గజపతిరాజు:- సర్, మారు వేషంలో కొందరు వెళతారు. మీసాల వల్ల బాపిరాజుగారికి రికగ్నిషన్ వచ్చేస్తుంది. నా విజన్ గ్లాసెస్ వల్ల నాకు రికగ్నిషన్ వస్తుంది.

## కె.సి. కాలువ క్రింద ఆయకట్టు అభివృద్ధి

84-

*2294-శ్రీ ఇ. ప్రతాపరెడ్డి (ఆత్మకూరు):- పెద్దతరహా, మధ్యతరహా నీటిపారుదల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కె.సి. కాలువ క్రింద సాగులో ఉన్న ఆయకట్టు విస్తీర్ణమెంత;

(ఆ) సాగులో వున్న ఆయకట్టు అభివృద్ధికై రానున్న సంవత్సరాలలో చేపట్టనున్న కార్యక్రమాలెవ్వి?

భారీ మరియు మధ్యతరహా సాగునీటి శాఖమంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వరరావు):- (అ) నికరంగా స్థిరీకరించిన ఆయకట్టు 2,63,000 ఎకరాలు ఉండగా, కె.సి. కాలువ ఆయకట్టు క్రింద సాగులో ఉన్న ఆయకట్టు 1,78,000 ఎకరాలు.

(ఆ) మిగిలిన 85,000 ఎకరాలు ఆయకట్టుకు సాగునీరును అందించడానికి,

(అ) మిగిలిన 85,000 ఎకరాల ఆయకట్టుకు సాగునీరును అందించడానికి, జపాన్ ప్రభుత్వ ఓవర్సీస్ ఎకనమిక్ కోఆపరేటివ్ ఫండ్ రుణ సహాయంతో కర్నూలు - కడప కాలువ ఆధునికీకరణను ఈ క్రింది అంశాలకు చెందిన పనులతో 1999, జనవరి నుండి చేపట్టడం జరుగుతుంది.

(i) సుంకేశుల బ్యారేజి నిర్మాణం;

(ii) అలగనూరు బ్యాలెన్సింగు రిజర్వాయరును ఏర్పాటు చేయడం;

(iii) ప్రధాన కె.సి. కాలువకు, పంపిణీ కాలువలకు లైనింగు, అవుట్ లైన్ చేసిన నిర్మాణాల ఆధునికీకరణ, మురుగుపారుదల సౌకర్యాలు మొదలగునవి.

శ్రీ ఎన్. వరదరాజులురెడ్డి (ప్రొద్దుటూరు):- స్పీకర్ సర్, 85,000 ఎకరాల ఆయకట్టుకు నీరు పారడం లేదని మంత్రిగారు చెప్పారు. ఈ 85,000 ఎకరాలకు ఎంత కాలం నుండి నీరు పారడం' లేదు? అలగనూరు బ్యాలన్సింగ్ రిజర్వాయర్‌కు సుమారు 1987లో ఫౌండేషన్ స్టోన్ వేయడం జరిగింది. దీనిని ఎన్ని టి.ఎం.సి.లకు ఆల్టర్ చేసి నిర్మాణం చేస్తున్నారు? అలాగే సుంకేసుల బ్యారేజ్ మీద నిర్మాణం చేపట్టారు. దీనిని కూడా ఎన్ని టి.ఎం.సి.లకు చేస్తున్నారు? ఎప్పటిలోగా పని పూర్తి చేస్తారు? టెండర్లు ఇంతవరకు పిలవలేదు. ఎప్పటిలోగా టెండర్లను పిలిచి పనులను ప్రారంభిస్తారు. ఈ విషయంలో బాగా ఆలస్యమయిపోతోంది. గతంలో మంత్రిగారు ఇచ్చిన అస్యూరెన్స్ ప్రకారం 1998లో మాడర్నైజేషన్ జరుగుతుందని అన్నారు. కానీ అలా జరగలేదు. ఇప్పుడు 1999లో జరుగుతుందని అంటున్నారు. ఇప్పటికైనా జరుగుతుందా అని అడుగుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- అధ్యక్షా, గౌరవనీయ వరదరాజుల రెడ్డిగారితో ఒక సమావేశం గల అసెంబ్లీ సమావేశాలలో ఏర్పాటు చేసాము. వివరాలు అన్నీ యాక్షన్ ప్లాన్‌తో సహా వారి సూచనలను తీసుకోమని అధికారులకు సూచించాము. అలగనూరు బ్యాలన్సింగ్ రిజర్వాయర్ 3 టి.ఎం.సి.ల సామర్థ్యంతో, రూ. 71.00 కోట్ల ఖర్చుతో టేకప్ చేసాము. సుంకేసుల బ్యారేజ్‌ను 1.2 టి.ఎం.సి.లతో, రూ. 41.00 కోట్లతో ప్రతిపాదించాము. టెండర్లను రెడీ చేసి ఈ నెలలో పనులకు చర్యలు తీసుకుంటాము. ఇదే కాకుండా మెయిన కెనాల్స్ 225 కి.మీ., డిస్ట్రిబ్యూటరీలు 790 కి.మీ. కూడా ఈ సంవత్సరం టేకప్ చేయాలని అధికారులకు సూచించడం జరిగింది. ఆ రకంగా కార్యక్రమాన్నంతా యాక్షన్ ప్లాన్‌తో సహా గౌరవ సభ్యులకు అందించామని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ కె. రామకృష్ణ (అనంతపూర్):- అధ్యక్షా, మంత్రులు ఇచ్చే సమాధానం మీరు కూడా కన్నగా వింటున్నారు. నేను ఎం.ఎల్.ఏ.గా గెలిచినప్పటి నుంచి మంత్రిగారు ఇదే సమాధానం చెబుతున్నారు. కె.సి. కెనాల్ మాడర్నైజేషన్ విషయం వచ్చినప్పుడు ఇప్పటికి 20 సార్లు మంత్రిగారి సమాధానంలో చెప్పి వుంటారు. 1999 జనవరిలో చేస్తామని

అంటున్నారు. స్పెసిఫిక్‌గా చెప్పండి, ఎప్పటిలోగా పూర్తి చేస్తారు, మాడర్నైజేషన్ కంప్లీట్ చేయడానికి మీకు ఎంత టైమ్ పడుతుంది? అలగనూరు బ్యాలన్సింగ్ రిజర్వాయర్ కెపాసిటీ పెంచే ప్రతిపాదన ఏమైనా వుందా? ఇప్పుడు ఎంత కెపాసిటీ పెట్టారు, దానిని పెంచడానికి చర్యలు తీసుకుంటారా?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- దీనికి ఆలస్యమైన కారణాలను కూడా గత శాసనసభలో చెప్పాను. అప్పు తెచ్చే డబ్బును సద్వినియోగం చేసే ఆలోచనతో కన్‌సల్టెన్సీ వారు అడిగిన డబ్బులు ఇవ్వకపోయిన మాట వాస్తవం. ఇప్పుడు అది కూడా ఫిక్స్ అయిపోయింది. అలగనూరు బ్యాలన్సింగ్ రిజర్వాయర్ 3 టి.ఎం.సి.లతో, రూ. 71.00 కోట్లతో ప్రతిపాదించడం జరిగింది. ఆ రకంగా ఇది పూర్తి చేస్తామని చెబుతున్నాను. ఇది 4 సంవత్సరాల ప్రోగ్రామ్. 3 సంవత్సరాలలోనే కంప్లీట్ చేయాలని ప్రభుత్వం సంకల్పించింది

**ప్రత్యేకింపు నియమాన్ని పాటించుటకై లయజాన్ అధికారులను నామనిర్దేశం చేయుట**

85-

*7374-శ్రీ ఎ. గోవింద నాయక్ (ఖానాపూర్):- గిరిజన సంక్షేమ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఎస్.టి.ల విషయంలో ప్రత్యేకింపు నియమం, ఇతర రాయితీలు ఖచ్చితంగా పాటించేటట్లు చూచుటకుగాను శాఖలు, అధీన సంస్థలు, కార్పొరేషన్లు మున్నగు వాటన్నింటిలోను లయజాన్ అధికారిని నామనిర్దేశం చేయాలను ప్రతిపాదన ఏదైనా కలదా;

(ఆ) శాఖలు, కార్పొరేషన్లు మున్నగు వాటన్నిటిలోను లయజాన్ అధికారులను నామనిర్దేశం చేయాలని ప్రభుత్వం జి.ఎ. (ఎస్.సి. అండ్ ఎస్.టి.సెల్) వారి 31.12.68 తేదీ నాటి జి.ఒ.ఎం.ఎస్. నెం.789 లో ఆదేశాలను జారీ చేసిన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, చాలా కార్యాలయాలు, కార్పొరేషన్లు మున్నగు వాటిని లయజాన్ అధికారులను నామనిర్దేశం చేయక పోవడానికి గల కారణాలెవ్వి;

(ఈ) లేనిచో, అందుకుగల కారణములెవ్వి?

గిరిజన సంక్షేమ శాఖామంత్రి (శ్రీ జి. నగేష్):- (అ) సచివాలయంలోనూ, అదే విధంగా శాఖల ప్రధాన కార్యాలయాల్లోనూ అనుసంధాన అధికార్లను నామినేటు చేయడానికై 31-12-1976 తేదీగల ఎం.ఎస్.నెం. 789 జి.ఓ.లో ఉత్తరువులను ఇప్పటికే జారీ చేయడం జరిగింది.

(ఆ) అవునండి.

(ఇ) మహాశయా! సచివాలయం శాఖలలోని ఎస్టాబ్లిష్‌మెంటుకు ఇన్‌చార్జిగా వున్న ఉప కార్యదర్శులను లేదా అదే హోదాగల ఎవరైనా ఇతర అధికార్లను అనుసంధాన అధికార్లుగా ఇప్పటికే నామినేటు చేయడం జరిగింది. అదేవిధంగా, ప్రతిశాఖ ప్రధాన కార్యాలయం, ప్రభుత్వ ఎస్టాబ్లిష్‌మెంట్లతో కలుపుకొని వాటికి అనుబంధంగా ఉన్న సబార్డినేటు కార్యాలయాలు, ప్రభుత్వ రంగ సంస్థలు, చట్టబద్ధమైన కార్పొరేషన్లలో ఒక అనుసంధాన అధికారిని నామినేటు చేయడమయింది. ఏదైనా శాఖ అనుసంధాన అధికార్లను నామినేటు చేయకపోవడం గురించిన ఎలాంటి కేసు ప్రభుత్వ దృష్టికి రాలేదు.

(ఈ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ ఎ. గోవింద నాయక్:– స్పీకర్ సర్, నేను చాలా సింపుల్ క్వశ్చన్ అడిగాను. గిరిజన సంక్షేమ శాఖామంత్రి స్వయానా గిరిజనుడు, మా ఆవేదనను అర్థం చేసుకుని తీర్చ వలసిన బాధ్యత ప్రభుత్వం పైన వుంది. జి.ఓ. ఎం.ఎస్.నెం. 789, తేది 31.12.68 నాడు ఇష్యూ కాబడింది. ఈ జి.వో. లోని ఉద్దేశ్యాలను ఎవరూ పాటించడంలేదు.

యూనివర్సిటీలు, పేపర్ మిల్స్, సింగరేణి కాలరీల సంస్థ, మునిసిపల్ కార్పొరేషన్ లలో, తిరుమల తిరుపతి దేవస్థానంలో, ఇతర డిపార్ట్‌మెంట్లలోను – ఏ డిపార్ట్‌మెంట్‌లోనూ లయిజన్ ఆఫీసర్ లేరు. లయిజన్ ఆఫీసర్స్ లేని కారణంగా కీలకమైన ఉద్యోగాలు ఇవ్వడంలో కాని, ప్రమోషన్లు ఇవ్వడంలో కాని, ఇళ్ళు, ఇళ్ళ స్థలాలు కేటాయించడంలో కాని, ఏదైనా గిరిజనులకు రావలసిన రిజర్వేషన్ పోస్టుల గురించి కాని, ఎందులోనూ నిబంధనలను పాటించడం లేదు.

అందుకోసం ప్రతి డిపార్ట్‌మెంట్‌లో లయిజన్ ఆఫీసర్స్‌ను నియమించి, వారు బోర్డు మీటింగులలో కూర్చునే అవకాశం కల్పిస్తే తప్ప, హరిజన, గిరిజనులకు రావలసిన ప్రయోజనాలు రావు. దయచేసి మంత్రిగారు దీనిపైన సమాధానం చెప్పవలసిందిగా కోరు తున్నాను.

శ్రీ డి. నాగేందర్:– సర్, ఆ ఆన్సర్ మాకు రాలేదు.

Mr. Speaker:- You have not put the question.

(Interruptions)

శ్రీ ఎ. గోవింద నాయక్:– ఇది కీలకమైన ఇష్యూ. లయిజన్ ఆఫీసర్స్ వుంటే తప్ప హరిజన, గిరిజనులకు జరపబడే నియామకాలలో కాని, ప్రమోషన్లలో కాని, రిజర్వేషన్లు అమలు జరగవు. కాబట్టి లయిజన్ ఆఫీసర్లను నియమించవలసిందిగా నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జి. నగేష్:– అధ్యక్షా, ఇప్పటికే సెక్రెటేరియట్‌లోనూ, ఇతర సంబంధిత శాఖల లోనూ లయేజన్ అధికారులను నియమించడం జరిగింది. గౌరవ సభ్యులు అడిగిన విధంగా పేపర్ మిల్స్‌లో కాని, సింగరేణి కాలరీస్‌లో కాని, టి.టి.డి.లో కాని, ఇతర సంస్థలలో కాని లయేజన్ ఆఫీసర్స్ లేరని వారు అడగడం జరిగింది. ప్రభుత్వం, ఆయా శాఖలు అన్నిటిలోను రిజర్వేషన్‌ను పాటించడం కోసం ఇప్పటికే అధికారులందరికీ ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడం జరిగింది. ఈ మధ్యనే జి.ఓ. ఎం.ఎస్.నెం.105, తేదీ 2.8.97 ద్వారా ఏ ఏ జిల్లాలలో, ఏ ఏ శాఖలలో ఖాళీలు వున్నాయో, అక్కడ రిజర్వేషన్ పాటించడం కోసం కమిటీలను ఏర్పాటు చేయవలసిందిగా ప్రభుత్వం నుండి కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

9.40 ఉ. శ్రీ ఎ. గోవింద నాయక్:– సర్, రీసెంట్‌గా ఎస్.టి. కమిటీ తిరుపతికి వెళ్ళింది, అక్కడ లయేజన్ ఆఫీసర్ లేరు. విజయవాడ కార్పొరేషన్‌ను విజిట్ చేసాము, ఖమ్మంలో పేపర్ మిల్స్‌ను విజిట్ చేసాము, సింగరేణి కాలరీస్ కూడా విజిట్ చేసాము. అక్కడెక్కడా లయేజన్ ఆఫీసర్స్ లేరు. క్లియర్‌గా జి.ఓ. వున్నప్పటికి దానిని ఎవరూ పాటించడం లేదు. ఇవి ఎగ్జాంపుల్స్‌గా చెప్పాను. మళ్ళీ ప్రభుత్వం దీనిపై ఒకసారి ఆలోచించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జి. నగేష్:– 1997లోని లయేజన్ ఆఫీసర్లను నియమించవలసిందిగా ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడం జరిగింది. వారిని ఇంకా నియమించనట్లయితే, త్వరగా నియమించ వలసిందిగా వారిని మేము ఆదేశిస్తాము.

**Mr. Speaker:-** When was the G.O. issued?

శ్రీ జి. నగేష్:– 2.8.97 నాడు జి.ఓ.ఎం.ఎస్.నెం.105 ను ఇవ్వడం జరిగింది. అసలు 1976 లోనే జి.ఓ. వుంది. ఆ జి.ఓ.ను సరిగా ఫాలో కాకపోతే, మళ్ళీ మేము ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాము. రీసెంట్‌గా జి.ఓ. ఇచ్చాము.

**Mr. Speaker:-** O.K. you pursue the matter.

శ్రీ డి. రాజగోపాల్ (అచంట):– మంత్రిగారు సెక్రెటేరియట్‌లోను, వేరే డిపార్ట్ మెంట్లలోనూ లయేజన్ అధికారులను నియమించామని అన్నారు. ఏ సంవత్సరంలో వారిని అపాయింట్ చేసారు, అపాయింట్ చేయకపోతే మీరు ఎటువంటి చర్యలు తీసుకున్నారు? ఇంతవరకు లయేజన్ అధికారులు ఎంతమందిని వేయవలసి వుంది, ఎప్పటిలోగా ఫిలప్ చేస్తారు?

శ్రీ జి. నగేష్:– 1976 నుంచి ఆయా శాఖలలో లయేజన్ ఆఫీసర్స్ వున్నారు. అప్పటి నుంచి ఆయా శాఖలలో రిజర్వేషన్ ఏ విధంగా అమలవుతుందనే విషయాన్ని చూస్తున్నారు. అంతేకాకుండా అక్కడ కొన్ని ఖాళీగా వున్న పోస్టులను రెవ్యూ చేయడం

జరుగుతోంది. గత సంవత్సరం వరకు 1672 ఎస్.టి. పోస్టులను ఆ విధంగా భర్తీ చేయడం జరిగింది. ఈ మధ్యనే జి.ఓ.ఎం.ఎస్.నెం.106, తేది 2.8.1997 ద్వారా రాష్ట్ర స్థాయిలో గిరిజన సంక్షేమానికి సంబంధించిన అంశాలను రెవ్యూ చేయడానికి నియమించడం జరిగింది.

శ్రీ గాదె వెంకటరెడ్డి:– స్పీకర్ సర్, ఈ ఎస్.టి.లకు సంబంధించినంత వరకు రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను పాటించడానికి గాను 1976 లోనే ఒక జి.ఓ. ఇష్యూ చేసాము, మళ్ళ 1997లో ఇష్యూ చేసామని మంత్రిగారు అంటున్నారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను పాటించని కార్పొరేషన్స్‌లో కాని, గవర్నమెంటులో కాని ఎన్ని కేసులు మీ ముందుకు వచ్చాయి? లయేజన్ ఆఫీసర్స్‌ను నియమించిన తరువాత ఎన్ని కేసులను సెటిల్మెంట్ చేసారు? ఎన్ని కేసులు – ఎస్.టి. బ్యాక్‌లాగ్‌లు గవర్నమెంటులో కాని, కార్పొరేషన్స్‌లో కాని వున్నాయి?

శ్రీ డి. నగేష్:– అధ్యక్షా, ఈ లయేజన్ ఆఫీసర్స్‌ను ఆయా శాఖలకు సంబంధించిన కొందరు అధికారులతో నియమించడం జరుగుతోంది. రిజర్వేషన్ పాటించని సంస్థలకు మేము ఈ పాటికే ఆదేశాలను ఇవ్వడం జరిగింది. కొన్ని పోస్టులను భర్తీ కూడా చేయడం జరిగింది. 1976లో వున్న జి.ఓ.ను మళ్ళ ఇంప్లిమెంట్ చేయడం కోసం ప్రభుత్వం నుండి 1997లో ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తున్నాము. ఈ రిజర్వేషన్ సరిగా పాటించడానికై రాష్ట్ర స్థాయిలో ఒక కమిటీని కూడా ఏర్పాటు చేయడం జరిగింది.

Sri Gade Venkat Reddy:- Speaker Sir, I want to know from the Government. How many cases have been detected in which rule of reservation was not followed? Secondly how many backlog vacancies are there so far as S.Ts. are concerned? ఇది ఎంతవరకు చేసారు? లయేజన్ అధికారులు ఛార్జ్ తీసుకున్న తరువాత ఎన్ని కేసులను డిటెక్ట్ చేసారు, ఎన్ని కేసులను రెక్టిఫై చేసారు? రిజర్వేషన్‌ను పాటించని కేసులు ఎన్ని వున్నాయి?

శ్రీ డి. నగేష్:– రిజర్వేషన్ పాటించని కేసుల గురించిన సమాచారం లేదు. రిజర్వేషన్ తప్పకుండా పాటించాలని చెబుతున్నాము. పాటించని సంస్థలకు, అధికారులకు పనిష్మెంట్ ఇవ్వడం కోసం గత సెషన్‌లోనే ఒక చట్టం తీసుకురావడం జరిగింది. దాని మూలంగా చర్యలు తీసుకోవడానికి ఆస్కారం వుంది. రాష్ట్ర స్థాయిలో, 28 శాఖలలో 5,782 ఎస్.టి. పోస్టులు ఖాళీగా ఉన్నాయి. గత సంవత్సరం వరకు 1,672 పోస్టులను మేము భర్తీ చేయడం జరిగింది. ఈ పోస్టులను నింపడానికి ఎటువంటి బ్యాన్ లేదు.

Mr. Speaker:- Question No. 86 (6993) is postponed at the request of the Minister.

## ఖమ్మం జిల్లాలోని కూసుమంచి వద్ద 132 కె.వి. సబ్ స్టేషన్

87.

*7300-(ఎల్)-సర్వశ్రీ ఎస్. వెంకట వీరయ్య (పాలేర్), పాటూరు రామయ్య, కె. వెంకట నరసయ్య (మధిర), ఎన్. రాఘవరెడ్డి, కె. బొజ్జి (భద్రాచలం), జక్కా వెంకయ్య (అల్లూరు), జె. రంగారెడ్డి (మిర్యాలగూడ), శ్రీమతి పి. భారతి (సత్తెన పల్లి), శ్రీ కె. రాములు (ఇబ్రహీంపట్నం):- ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఖమ్మం జిల్లాలోని కూసుమంచి వద్ద 132 కె.వి. సబ్ స్టేషన్, నిర్మాణం పనిని మధ్యలోనే నిలిపివేసిన విషయం వాస్తవమేనా; అయినచో, అందుకు గల కారణము లేవి;

(ఆ) దాని పర్యవసానంగా కలిగే నష్టాలను గూర్చి లో ఓల్టేజీ వల్ల ఆ ప్రాంతంలోని విద్యుత్ వినియోగదారుల ఇక్కట్లను గూర్చి ప్రభుత్వమునకు విధితమేనా;

(ఇ) అయినచో, దానిని పూర్తి చేయుటకు, ఆ ప్రాంతంలో విద్యుత్ సమస్యలను పరిష్కరించుటకు తీసుకున్న చర్యలేమి?

ముఖ్యమంత్రి తరఫున భారీ, మధ్య తరహా నీటిపారుదల శాఖామంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వరరావు) (అ) లేదండి. 1997-98లో తగినన్ని నిధులు లభ్యంగా లేనందువల్ల ఖమ్మం జిల్లా, కూసుమంచి వద్ద 132 కె.వి. సబ్‌స్టేషను నిర్మాణం పనులను నెమ్మదిగా నిర్వహించడం జరుగుతున్నది.

(ఆ) అవునండి.

(ఇ) 1998-99 బడ్జెటులో అవసరమైన నిధులను కేటాయించడమైనది. ఈ పనులను 1999, మార్చినాటికి పూర్తి చేయడమవుతుంది.

శ్రీ ఎస్. వెంకట వీరయ్య:- అధ్యక్షా, మీ ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగు తున్నాను. వాస్తవంగా 1997-98లో ఏ విధమైన పనులు అక్కడ జరగలేదు. మంత్రిగారు కూడా ప్రత్యక్షంగా చూసారు. నిర్మాణ పనులను కూడా 1996లోనే ఆపివేయడం జరిగింది. నిధులు లేక ఇప్పుడు సమాధానంలో 1998-99 బడ్జెట్‌లో కేటాయించామని అన్నారు. కానీ, 1998-99 సంవత్సరపు బడ్జెట్ సగం వరకు పూర్తయింది. ఈనాటి వరకు ఏ విధమైన నిర్మాణ పనులు అక్కడ పూర్తి కాలేదు. కాబట్టి 1999 మార్చి నాటికి పూర్తి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఇప్పటి వరకు మొదలే కాని పనులు ఏ విధంగా పూర్తి చేస్తారు? అక్కడ వున్న లో ఓల్టేజీ సమస్య మీకు ప్రత్యక్షంగా తెలుసు. కాబట్టి 1999 మార్చినాటికి

పూర్తి చేయడం కోసం వెంటనే నిధులను కేటాయించి ఎప్పటిలోగా నిర్మాణపు పనులను అక్కడ మొదలు పెడతారు? ఇప్పటికీ నిర్మాణ పనులు మొదలు కావడం లేదు. వాటికి ఏ విధమైన చర్యలు తీసుకుంటారు.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– అవును అధ్యక్షా, నేను కూడా ఆ సబ్ స్టేషన్‌ను చూడడం జరిగింది. బోర్డు అధికారులతో చర్చించి దానికి కావలసిన నిధులను ఈ సంవత్సరం సమకూర్చమని దానికి కావలసిన కార్యక్రమాన్ని చేపట్టమని కూడ ఆ బోర్డుకు ఆదేశాలు ఇచ్చాము. ఆ రకంగా తప్పనిసరిగా రేపు వేసవి కాలంలోనే కూసుమంచి సబ్‌స్టేషన్ నిర్మాణ పనులను పూర్తి చేస్తామని మనవిచేస్తున్నాను.

శ్రీ కె. నాగేశ్వరరావు (కొత్తగూడెం):– అధ్యక్షా, కూసుమంచి, 132 కె.వి. సబ్ స్టేషన్ గురించి అడిగాము. అట్లాగే పెనిబెల్లిలో కూడా సబ్ స్టేషను శాంక్షన్ అయిందని 5 సంవత్సరాల నుండి చెబుతున్నారు. ప్రతి డి.డి.ఆర్.సి. మీటింగులో ఆ ప్రస్తావన తీసుకొస్తున్నాము. అది మంత్రిగారికి, నా నియోజకవర్గానికి సంబంధించిన ఏరియా. అది ఎప్పుడు మొదలు పెడతారు? అది అయినా పూర్తి చేస్తారా లేక పోస్ట్‌పోన్ చేస్తారా?

Mr. Speaker:- It is a separate issue.

శ్రీ డి. చినమల్లయ్య:– అధ్యక్షా, మంత్రిగారి సమాధానం 'వేగ్'గా వుంది. అవసరమైనన్ని నిధులను కేటాయించామని చెప్పారు. 1998–99 సంవత్సరంలో అవసరమైనన్ని ఎన్ని, ఎన్ని నిధులు కేటాయించారు. పనులను ప్రారంభించారా లేదా చెప్పండి.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– సర్, దానికి మొత్తం రూ. 5.50 కోట్లు కావాలి. రూ. 1.00 కోటి ఖర్చు చేయడం జరిగింది. ట్రాన్స్‌మిషన్ లైన్స్‌కు రూ. 4.00 కోట్లు అవసరం వుంది. దానికి కావలసిన మెటీరియల్ కూడా ప్రొక్యూర్ చేసాము. తప్పనిసరిగా పూర్తి చేయవలసిన బాధ్యత బోర్డు తీసుకుంది కాబట్టి ఈ వేసవి కాలానికి పూర్తి చేస్తాము.

నాగేశ్వరరావుగారు అడిగిన సబ్ స్టేషన్ విషయంలో, ఆ సబ్ స్టేషన్‌ను ఒ.డి.ఎ.లో ఇన్‌క్లూడ్ చేసాము. అది మొన్ననే క్లియర్ అయింది. ఆ జిల్లాలో వున్న మిగిలిన 33/11 కె.వి., 132 కె.వి. సబ్ స్టేషన్లు, పెనిబిల్లి, మధిర, భద్రాచలంలలో కూడా పూర్తి చేస్తామని తెలియజేస్తున్నాను.

## తుఫాను బాధిత ప్రాంతాలలో పక్కా ఇళ్ల నిర్మాణం

88–

*4428–సర్వశ్రీ చిక్కాల రామచంద్రరావు (తాళ్లరేవు), బద్దం బాల్‌రెడ్డి, పి. రామస్వామి (మహారాజ్‌గంజ్):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) హడ్కో నుండి అందిన రూ. 190 కోట్ల సహాయ మొత్తంతో తుపాను బాధిత ప్రాంతాలలో పక్కా ఇళ్ళను నిర్మించాలను ప్రతిపాదన లేమైనా కలవా;

(ఆ) అయినచో, అందుకు సంబంధించిన వివరాలెవ్వి;

(ఇ) అది ఎప్పటికి కార్యరూపం దాల్చుతుంది?

ముఖ్యమంత్రిగారి తరఫున చిన్న నీటి పారుదల శాఖమంత్రి (శ్రీ బి. గోపాల కృష్ణా రెడ్డి) (అ) అవునండి.

(ఆ) 2.12.96 తేదీ గల నెం. హెచ్ ఆర్.ఓ./ఎ అండ్ పి/ఎ2/96/1978 లేఖ ద్వారా హడ్కో రూ. 190.00 కోట్ల మొత్తాన్ని మంజూరు చేసింది. వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:–

| | (రూ. కోట్లలో) |
|---|---|
| ఇ.డబ్ల్యు.ఎస్. (ఆర్) | 22.72 |
| ఇ.డబ్ల్యు.ఎస్ (యు) | 09.28 |
| ఎల్.ఐ.జి | 38.00 |
| ఎస్.హెచ్.టి. రీఫైనాన్సు | 40.00 |
| కె.ఎఫ్.డబ్ల్యు గ్రాంటు | 50.00 |
| మొత్తం | 190.00 |

(i) గ్రామీణ, పట్టణ కార్యక్రమాల క్రింద వరదలు/తుఫానుకు గురయ్యేన జిల్లాలకు, 12.4.97 తేదీగల గృహ నిర్మాణ శాఖ ఎం.ఎస్.నెం.31. జి.ఓ.లో 49,000 ఇండ్లను మంజూరు చేయడమయింది.

(ii) కెఎఫ్‌డబ్ల్యు తుఫాను ఇండ్ల నిర్మాణం క్రింద 4 జిల్లాలకు, 2.6.1997 తేదీ గల గృహ నిర్మాణ శాఖ ఎంఎస్.నెం. 42 జి.ఓ.లో 13,425 ఇండ్లను మంజూరు చేయడమయింది.

(ఇ) 49,000 ఇండ్లకు గాను 30.6.98 తేదీనాటికి 45,085 ఇండ్లను పూర్తి చేయడం జరిగింది. మిగిలిన 3915 ఇండ్లను గ్రామీణ/పట్టణ కార్యక్రమం క్రింద 1998 జూలై చివరినాటికి పూర్తి చేయడం జరుగుతుంది. 31–8–1998 తేదీ నాటికి కెఎఫ్‌డబ్ల్యు క్రింద ఇండ్లను పూర్తి చేసేందుకు ఆదేశాలను జారీ చేయడమయింది.

9.50 ఉ. శ్రీ చిక్కాల రామచంద్రరావు:– అధ్యక్షా, కోస్తా తీర ప్రాంతములో 1996వ సంవత్సరం నవంబరు నెలలో వచ్చిన తుఫాను వల్ల లక్షలాది ఇళ్ళు నష్టపోయిన

మాట వాస్తవమా? తూర్పు గోదావరి జిల్లా 4 లక్షల ఇళ్ల వరకు నష్టపోయింది. కానీ ప్రభుత్వం 49 వేల ఇళ్లు మాత్రమే ఇచ్చారు. కె. డబ్ల్యు.ఎఫ్. క్రింద 13 వేల ఇళ్లు ఇచ్చారు. తూర్పు గోదావరి జిల్లా ఎక్కువగా ఇళ్లను నష్టపోయినప్పటికీ రేషియో ప్రకారంగా తక్కువ ఇళ్లు ఇచ్చారు. దీనిని భర్తీ చేసే అవకాశం ఉందా? కె. డబ్ల్యు.ఎఫ్ స్కీమ్ మంజూరై సంవత్సరానికి పైగా అయ్యింది. దీని క్రింద ఇచ్చిన ఇళ్లు ఏ,ఏ దశలలో ఉన్నాయి? పూర్తి అయినాయా? కాలేదా? ఇళ్ల డిజైన్ మార్చడంవల్ల ఈ స్కీమ్ ద్వారా మంజూరైన ఇళ్ల నిర్మాణం పెండింగ్‌లో పడ్డ మాట వాస్తవమా? ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకొంటోందా? గతంలో 6 వేల రూపాయలు, 8 వేల రూపాయలు లోన్స్ తీసుకొని 1984, 85, 86వ సంవత్సరాలలో ఇళ్లు కట్టుకొన్నారు. వారిళ్లు తుఫానులో నష్టపోయారు. ఒకసారి లోన్ ఇవ్వడం జరిగింది కాబట్టి మళ్లీ ఇవ్వడానికి వీలు లేదని అధికార్లు అంటున్నారు. ఈ ఇళ్లు తుఫానులో కూలిపోయిన దృష్ట్యా మళ్లీ లోన్స్ ఇచ్చే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉందా?

శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి:– అధ్యక్షా, ఈస్ట్ గోదావరి జిల్లాలో 6848 ఇళ్లు టేకప్ చేయడం జరిగింది. వారు ప్రపోర్షనేట్‌గా డ్యామేజి ఎక్కువగా అయిన ప్రకారంగా ఇళ్లు కేటాయిస్తారా అని అడిగారు. ఈ 195 కోట్ల రూపాయల వ్యయంతో లక్షా 90 వేల ఇళ్లు తీసుకోవడం జరిగింది. దీంట్లో లక్షా 55 వేల రూపాయల విలువ గల ఇళ్లు పూర్తి కావడం జరిగింది. ఇంకో 25 వేల ఇళ్లు వివిధ దశలలో ఉన్నాయి. రాష్ట్ర మొత్తం మీద తుఫాను తాకిడికి గురైన 8 జిల్లాలలో వచ్చే మూడు నెలల కాలంలో పూర్తి చేయడానికి ఏర్పాట్లు చేయడం జరిగింది. కె.డబ్ల్యు.ఎఫ్. గ్రాంటు క్రింద 13 వేల 226 ఇళ్లు మంజూరు చేశాము. దీంట్లో 1894 ఇళ్లు మాత్రమే పూర్తి అయినాయి. డిజైన్స్ మార్పు వల్ల కొంత ఆలస్యం జరిగిన మాట వాస్తవమే. మిగిలిన 11,332 ఇళ్లు వచ్చే మూడు నెలల కాలంలో పూర్తి చేయడానికి చర్యలు తీసుకొంటున్నాము. గతంలో 6 వేలు, 8 వేల రూపాయలు లోన్ తీసుకొని పెంకుటిళ్లు కట్టుకోవడం జరిగింది. అవి తుఫానులో కూలి పోయాయి. వాటిని ఈ తుఫాను హౌసింగ్ క్రింద సాంక్షన్ చేస్తే బాగుంటుందని సభ్యులు కోరారు. ఒకసారి ఇళ్లు మంజూరు చేశారు కాబట్టి రెండవసారి ఇవ్వాలని చెప్పడం బాగా లేదని సభ్యులు తెలిపారు. 10, 20 సంవత్సరాల క్రితం లోన్ తీసుకొని ఇళ్లు కట్టుకొని ఈ తుఫానులో కూలిపోతే మళ్లీ లోన్ ఇవ్వనని అనడం బాగాలేదు. దీనిపైన ప్రభుత్వం పరిశీలించి లోన్ ఇప్పించడానికి ప్రయత్నం చేస్తుంది.

శ్రీ ఎ.జె.వి.బి. మహేశ్వరరావు (అల్లవరం):– అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెపుతూ గతంలో తుఫాను వల్ల ఇళ్లు కోల్పోయి తిరిగి నిర్మించుకొని ఈ తుఫానులో తిరిగి ఇళ్లు కోల్పోయిన వారికి కూడా ఇళ్లు ఇచ్చే అంశం ఆలోచిస్తామని చెప్పినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. వారికి తప్పకుండా సహాయం చేయాలని నేను కోరుతున్నాను. ఇప్పుడు వారు పెంకుటిళ్లు వేసుకోలేని పరిస్థితిలో ఉన్నారని తెలియ జేస్తున్నాను. కె.డబ్ల్యు.ఎఫ్. స్కీమ్ క్రింద సముద్రతీరానికి 5 కి.మీ. పై బడిన వాటికి 20 వేల రూపాయలు, లోబడిన వాటికి 30 వేల రూపాయలతో ఇళ్లు నిర్మించి ఇవ్వడం

జరుగుతుందని చెప్పారు. కానీ దురదృష్టవశాత్తు రెవిన్యూ అధికారులు ఈ 5 కి.మీ. రేంజ్ నిర్ణయించేప్పుడు చాలా పొరపాట్లు చేస్తున్నారు. 20 వేల రూపాయలతో వారు కట్టుకోలేని పరిస్థితుల్లో ఉన్నారు. కె.ఎఫ్.డబ్ల్యు. ఇండ్ల నిర్మాణం చేపడతారా?

శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి :- స్పెసిఫిక్‌గా ఎక్కైనా అటువంటివి ఉంటే చెప్పమనండి. 5 కి.మీ. లోపు, బయట ఉన్న వాటిని ఎగ్జామిన్ చేసి చర్యలు తీసుకొంటాము.

శ్రీ డి. రాజగోపాల్:- పశ్చిమ గోదావరి జిల్లాల్లో కె.డబ్ల్యు.ఎఫ్. గానీ, జర్మనీ హౌసింగ్ క్రింద ఇచ్చేవి కానీ, ఫుల్ డ్యామేజి అయిన ఇళ్ళు ఇవ్వడం వల్ల వారు కట్టు కోలేక పోతున్నారు. అందువల్ల ఆ స్కీమ్ నిలిచిపోయిన మాట వాస్తవమేనా? ఫుల్ డ్యామేజి కాబడిన ఇళ్ళ వారు ముందుకు రాకపోతే హాఫ్ డ్యామేజీ అయిన ఇళ్ళ వారికి మీ అధికారులు ఇవ్వకపోవడం వల్ల ఇళ్ళ నిర్మాణం నిర్వహించడం లేదు. మీరు ఈ విషయమై అధికార్లతో రెవ్యూ చేసి ఫుల్ డ్యామేజి కాకపోయిన, హాఫ్ డ్యామేజి అయిన ఇళ్ళ వారికైనా కె.డబ్ల్యు.ఎఫ్. స్కీమ్ క్రింద హౌసెస్ ఇవ్వడానికి చర్యలు తీసుకొంటారా? పశ్చిమ గోదావరి జిల్లాలో తుఫాను సందర్భంగా కె.ఎఫ్.డబ్ల్యు.స్కీమ్ క్రింద ఎన్ని ఇళ్ళు ఇచ్చారు. జర్మనీ హౌసింగ్ స్కీమ్ క్రింద ఎన్ని ఇళ్ళు ఇచ్చారు. ఎన్ని ఇళ్ళు నిర్మాణంలో ఉన్నాయి?

శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి:- అధ్యక్షా, వెస్ట్ గోదావరి జిల్లాలో తుఫానులో నష్టపోయిన వారికి గాను 5300 ఇళ్ళు మంజూరు చేయడం జరిగింది. వీటిని ఎన్.జి.ఓస్ ద్వారా అర్బన్ హౌసింగ్ కార్పోరేషన్ ద్వారా, రూరల్ హౌసింగ్ ద్వారా ఇళ్ళ కట్టిస్తున్నాము. అర్బన్ హౌసింగ్ క్రింద 1500 ఇళ్ళు వెస్ట్ గోదావరిలో పూర్తి చేయడం జరిగింది. కె. డబ్ల్యు.ఎఫ్. అకౌంట్ క్రింద వెస్ట్ గోదావరి జిల్లాలో ఎన్ని ఇళ్ళు శాంక్షన్ చేసింది, ఎన్ని ఇళ్ళు పూర్తి చేసిందన్న వివరాలు గౌరవ సభ్యులు శ్రీ డి. రాజ గోపాల్‌కి పంపించడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. కె.డబ్ల్యు.ఎఫ్.లో 11,332 ఇళ్ళు కట్టాల్సి ఉంది. కె.డబ్ల్యు.ఎఫ్. గ్రాంట్స్ ఆలస్యంగా రావడం వల్ల బ్యాలెన్స్ ఉంది. అవి రిలీజ్ అయిన వెంటనే పూర్తి చేయడానికి అన్ని చర్యలు తీసుకోవడం జరుగు తుందని తెలియజేస్తున్నాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా, ప్రకాశం జిల్లాలో కూడా తుఫాను సంభవించింది. నాకు అర్థం కానిదేమంటే ఇ.డబ్ల్యు.ఎస్., ఎల్.ఐ.ఇ., ఎన్.హెచ్.పి., కె.ఎఫ్.డబ్ల్యు.లు అంటే ఏమిటి? ఈ అబ్రివేషన్స్ ఎలాబరేట్ చేసి చెప్పమనండి. అసలు ఏ లోన్ క్రింద ఎవరు అప్పు ఇస్తున్నారు? మాకు చెప్పండి.

కె.డబ్ల్యు.ఎఫ్. గ్రాంటు క్రింద 20 వేల రూపాయలు సాంక్షన్ అయినాయని అన్నారు. స్కీమ్ క్రింద 16,500 రూపాయలని అన్నారు. ఇవి కరెక్ట్ ఫిగర్స్. మీరు చెప్పక పోయినా నేను చెపుతున్నాను. దీనిలో సబ్సిడీ పోర్షన్ ఎంత? అప్పు ఎంత? ఎవరు

ఎన్ని సంవత్సరాల లోపు అప్పు తీర్చుకోవాల్సి ఉంది? చెప్పండి. కె.ఎఫ్.డబ్ల్యు. స్కీమ్ క్రింద మా ప్రకాశం జిల్లాలో ఎన్ని ఇళ్ళు ఇచ్చారు. దాంట్లో ఎన్ని కంప్లీట్ అయినాయి. చెప్పండి.

శ్రీ టి. గోపాలకృష్ణారెడ్డి:– అధ్యక్షా, ఆర్.పి.హెచ్. అంటే రూరల్ ప్రోగ్రాం ఫర్ హౌసింగ్. ఇ.డబ్ల్యు.ఎస్. అంటే ఎకనమికల్లీ వీకర్ సెక్షన్స్, యు.ఎల్.ఐ.జి. అంటే అర్బన్‌లో ఇన్‌కం గ్రూప్స్, ఎన్.హెచ్.పి అంటే నేషనల్ హౌసింగ్ బ్యాంకు, కె.డబ్ల్యు.ఎఫ్. అన్నది జర్మన్ అబ్రివేషన్. దీని ద్వారా వచ్చిన గ్రాంటుల్ని హడ్కో ద్వారా అందజేస్తున్నాము. 190 కోట్ల రూపాయలు విడివిడిగా కాకుండా హడ్కో ద్వారా ఇవ్వడం జరిగింది. ప్రకాశం జిల్లాలో 7111 ఇళ్ళు శాంక్షన్ చేశారు. ఇక్కడే అత్యధికంగా మంజూరు చేశారు. దీంట్లో 6442 ఇళ్ళు పూర్తి చేయడం జరిగింది. బ్యాలెన్స్ 669 ఇళ్ళు ఉన్నాయి. అవి కూడా వచ్చే మూడు నెలల్లో పూర్తి చేయడం జరుగుతుందని తెలియ జేస్తున్నాను. మిగతా వాటికి కూడా ఆర్‌పిహెచ్‌లో ఏ విధంగా తీసుకున్నామో, హడ్కోలో
10.00 ఉ. ఏ విధంగా తీసుకున్నామో అదేవిధంగా దీనికి కూడా సబ్సిడీ పోర్షన్, రూల్ పోర్షన్, రీ షెడ్యూల్‌మెంట్ అన్నవి వుంటాయి.

శ్రీ గాదె వెంకటరెడ్డి:– అధ్యక్షా, నేను నాకు తెలిసినంతవరకు ఇందులోని రూల్ పోజిషన్ చెపుతున్నాను. 20 వేలు వున్నట్లయితే అందులో 10 వేలు అప్పు, 10 వేలు సబ్సిడీ గానూ, 16,500 అయినట్లయితే 10 వేల అప్పు 6,500 సబ్సిడీగాను, సైక్లోన్ ఎఫెక్ట్‌డ్ ఏరియాలలో ఆర్‌పిహెచ్‌లో 50 శాతం అప్పు 50 శాతం సబ్సిడీ అని వుంది. నా మనవి ఏమంటే దీనిలో సైక్లోన్ ఎఫెక్టెడ్ ఏరియాలకు సంబంధించినంతవరకు సబ్సిడీ పోర్షన్ తక్కువగా వుంది. లోన్ పోర్షన్ ఎక్కువగా వుంది. అసలు ఆర్.పి.హెచ్. మొత్తంలోనే లోన్ పోర్షన్ ఎక్కువ, సబ్సిడీ పోర్షన్ తక్కువగా వుంటుంది. అది వేరే విషయం. అందువల్ల ఈ విషయమై పరిశీలించి కె.ఎఫ్.డబ్ల్యు క్రింద వున్నటువంటి ఇళ్ళకు 10 వేల సబ్సిడీ, 19 వేల లోను, దానికి 10 వేలు అప్పు 6,500 సబ్సిడీ కాబట్టి దీనిని ఒకసారి రెక్టిఫై చేయడానికి ప్రభుత్వం ఏమి ప్రయత్నం చేస్తున్నది తెలుపవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ టి. గోపాల కృష్ణారెడ్డి:– నిజమేనండీ, కె.ఎఫ్.డబ్ల్యులో గౌరవ సభ్యులు చెప్పినట్లుగా యూనిట్ కాస్ట్ 20 వేలు వుంటే అందులో 10 వేలు లోను 10 వేలు సబ్సిడీ యివ్వవలసి వుంది. ఎక్కువ అమౌంటు యిస్తే అక్కడ ఎక్కువ సబ్సిడీ, తక్కువ అమౌంటు యిస్తే, తక్కువ సబ్సిడీ యివ్వడం జరిగింది. కనుక ఆ విషయాన్ని తప్పనిసరిగా పరిశీలిస్తాము.

శ్రీ ఎం.ఎ. గఫూర్ (కర్నూల్):– కంపేరిటివ్‌గా చూసినట్లయితే తక్కువగా వస్తుంది. కానీ గత రెండు సంవత్సరాలుగా చాలా పెద్ద మోతాదులో తుఫానులు, వరదలు వచ్చాయి. కడప ,కర్నూలు జిల్లాలు కూడా చాలా నష్టపోవడం జరిగింది. మా జిల్లాలో కూడా నష్టపోయిన వారికి ఇళ్ళు యిచ్చారు. ముఖ్యమంత్రిగారు కూడా కర్నూలు నగరాన్ని దర్శించడం జరిగింది. మాకు శాంక్షను చేయబడిన హౌసీలకు రెవిన్యూ

అధికారులు పొసెషన్ సర్టిఫికేట్స్ ఇవ్వలేదన్న పేరుతో చాలా వరకు పూర్తి చేయలేదు. నా నియోజకవర్గంలో 700 ఇళ్ళు అర్బన్‌లో యివ్వడం జరిగింది. అయితే 280 ఇళ్ళు మాత్రమే పూర్తి చేశారు. మిగతా వాటిని క్యాన్సిల్ చేశారు. మరి ఆ విధంగా చేయడంలో లబ్ధిదారుల ప్రమేయం, వారి తప్పు ఏమీ లేదు. రెవిన్యూ అధికారులు మన గవర్నమెంటు మెషినరీ ఫేల్యూర్ మూలంగా ఆలస్యం జరిగిందన్న పేరుతో వాటిని క్యాన్సిల్ చేశారు. దయచేసి ఈ విషయాన్ని పరిశీలించి, మాకు శాంక్షన్ చేయబడిన ఇళ్ళన్నింటినీ యివ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ బి. గోపాల కృష్ణారెడ్డి:- అధ్యక్షా, కర్నూలులో 3,216 ఇళ్ళు శాంక్షన్ చేశాము. వాటన్నింటినీ కంప్లీట్ చేయడం జరిగింది. అర్బన్ హౌసింగ్ విషయంలో ఎన్‌జాయ్‌మెంట్ సర్టిఫికేట్ లేదన్న ఉద్దేశ్యంతో శాంక్షను చేయలేదు. వారు చెప్పిన విషయాన్ని తెలుసుకుని పరిశీలించడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- కలెక్టర్స్‌ను కాంటాక్ట్ చేయండి.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి (పాతపట్నం):- అధ్యక్షా, మంత్రిగారు చెపుతూ దాదాపు 9 జిల్లాలలో తుఫాను నష్టం సంభవించిందని అన్నారు. మొత్తం ఇళ్ళు పూర్తి అయినట్లుగా వారన్నారు. ఏ,ఏ జిల్లాలో ఎన్నెన్ని ఇళ్ళు యిచ్చారు? ప్రభుత్వం తరఫున ఎన్ని యిచ్చారు? ఉదాహరణకు వెస్టు గోదావరి, ఈస్టు గోదావరి జిల్లాలలో ప్రయివేటు ఆర్గనైజేషన్స్ వారు ఎక్కువ ఇళ్ళు నిర్మించడం జరిగింది తప్ప ప్రభుత్వం నిర్మించినవి తక్కువ అని జనం అంటున్నారు. అదేవిధంగా సెంట్రల్ గవర్నమెంటు నిర్మించినవి ఎన్ని? తుఫాను మూలంగా పూర్తిగా నష్టం జరిగిన వాళ్ళ కోసం ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకున్నది? అలాగే పొలాలు, ఆస్తులు నష్టపోయిన వారికి ప్రభుత్వం ప్రత్యేక సబ్సిడీ ఏమైనా కల్పిస్తుందా? ఒక్క రుపాయి కూడా వారి నుండి తీసుకోకుండా మొత్తం ప్రభుత్వమే యిచ్చి నూరు శాతం సబ్సిడీతో ఇళ్ళు ప్రభుత్వం ఇచ్చేందుకు ముందు వస్తుందా అని తమ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- మత్స్య కార్మికులు చాలా మంది సముద్ర తీర ప్రాంతాలలో వుండి ఎన్నో బాధలు పడుతున్నారు. తుఫాను, వరదలప్పుడు ఇళ్ళను కోల్పోతున్నారు. వారికి ఎన్ని ఇళ్ళు యిచ్చారు? వారికి ఇచ్చిన ఇళ్ళ నిర్మాణం సక్రమంగా జరగడం లేదని, వారంతా రెవిన్యూ మినిస్టరుగారికి రిప్రజెంటేషను యివ్వడం జరిగింది. అసలు ఎక్కడ ఎన్ని యిళ్ళు ఇవ్వడం జరిగింది. ఎన్ని పూర్తి చేశారు? ఆ వివరాలు తెలుపవలసిందిగా కోరుతున్నాను. పూర్తి కానీ ఇళ్ళు ఎప్పుడు పూర్తి చేస్తారు? మత్స్యకారులు చాలా మంది ఇళ్ళు లేక, ప్రాణాలను కోల్పోయిన వారు వున్నారు. చనిపోయిన వారి కుటుంబాల వారికి ఇళ్ళు యిస్తామన్నారు, అవి ఎప్పుడు యిస్తారు? చాలా చోట్ల యిళ్ళు పూర్తి కావడం లేదు. వాటికి కారణాలు ఏమిటి? చెప్పవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ జక్కా వెంకయ్య:– అధ్యక్షా, ఈ సైక్లోన్ ప్రోన్ ఏరియాలో, నెల్లూరు జిల్లాలో గతంలో కట్టిన ఇళ్ళు అన్నీ తుప్పుపట్టి పాడైపోయాయి. ఈ విషయమై వారంతా మాకు చెప్పడం జరిగింది. మేము ఈ విషయమై పరిశీలించి ప్రభుత్వానికి రిప్రజెంట్ చేయడం కూడా జరిగింది. కనుక రిపేరింగ్ చేసుకునేందుకుగాను మళ్ళీ సహాయం చేయవలసిందిగా కోరుతున్నాము. అలా చేయక పోయినట్లయితే అవి నివాస యోగ్యం కాక రోగులు పడవలసిన పరిస్థితి వుందని ఎన్నో విజ్ఞప్తులు చేశాము. దానిమీద ప్రభుత్వం సైక్లోన్ ప్రోన్ ఏరియాగా కోస్తా ప్రాంతంలో వుండేటువంటి ఇళ్ళన్నింటినీ రిపేర్ చేయడానికి ఏదైనా పథకం రూపొందించదలచుకుందాని తమ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ బద్దం బాల్ రెడ్డి:– అధ్యక్షా, తుఫాను బాధితులకు ఇళ్ళు నిర్మించే కార్యక్రమంలో ఇంతవరకు ఎంత మందికి ఇళ్ళు కట్టవలసి వుంది? ఎన్ని కట్టించారు?

మిస్టర్ స్పీకర్:– ఇంతకు ముందు చెప్పారు.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– అధ్యక్షా, నేను ఇప్పుడే వచ్చాను. వినలేదు. కనుక అడుగుతున్నాను. రాఘవరెడ్డిగారన్నట్లుగా "రెడ్డి వచ్చె మొదలాడు" అని అడగడం లేదు. నా క్వశ్చన్ వుంది. కనుక నేను అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్:– ఏదో శాస్త్రం చెప్పినట్లు మీరు మళ్ళీ ఇప్పుడు వచ్చి అడుగుతున్నారు.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– బాధితులకు ఇళ్ళు కట్టి యివ్వలేదని ఫిర్యాదులు వున్నాయి. మరి వాళ్ళందరికీ ప్రభుత్వం యిళ్ళు కట్టించడానికి ఎప్పుడు ముందుకు వస్తుంది? మీరు 190 కోట్ల రూపాయల మొత్తం సహాయంగా తీసుకోవడం జరిగిందన్నారు. అందులో ఎంత ఖర్చు చేశారు? ముఖ్యమంత్రిగారు ప్రతిసారీ మేము అదనంగా డబ్బు ఖర్చు చేశామని చెపుతూ వుంటారు. మరి ఇప్పుడు ఎంత మొత్తం ఎక్కువ ఖర్చు చేయడం జరిగింది? కేంద్ర ప్రభుత్వ సహాయం ఎంత? రాష్ట్ర ప్రభుత్వం ఎంత ఖర్చు పెట్టిందీ వివరాలు తెలుపవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ టి. గోపాల కృష్ణారెడ్డి:– అధ్యక్షా, ఇది ఓవర్ ఎండ్ అబౌ నార్మల్ హౌసింగ్ ప్రోగ్రాము. దీనిని టేకప్ చేయడం జరిగింది. స్పెషల్ ప్రోగ్రాము క్రింద 190 కోట్ల రూపాయలు తెప్పించి, ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు ఆ రోజు సైక్లోన్ ఎఫెక్టెడ్ ఏరియాలలో కార్యక్రమాలు చేపట్టి ప్రశంసలు పొందిన విషయం తమకందరికీ తెలిసినదే. ఈస్టు గోదావరి, వెస్టు గోదావరి జిల్లాలలో ఎన్ని ఇళ్ళు యివ్వడం జరిగింది అన్న విషయం, తదితర విషయాలన్నీ డీటేల్డ్‌గా వున్నాయి. గౌరవ సభ్యులకు అవి ఇవ్వడం జరుగుతుంది. అలాగే ఈస్టు, వెస్టు గోదావరి ప్రాంతాలలోని ఇళ్ళు దాదాపుగా పూర్తి అవుతున్నాయి. ఎక్కువగా కోస్టల్ ప్రాంతాలలో సముద్ర తీరానికి

5 కి మీ. దూరంలో వున్న ప్రాంతంలో నివసించే వారికి, టీలో పావర్టీలైన్ వున్న వారికి యిచ్చే హౌసింగ్ ప్రోగ్రాము ఇది. నిజానికి డ్యామేజ్ అయిన ఇళ్ళు ఎక్కువ. మనం కట్టించిన ఇళ్ళు తక్కువ. ఈ ప్రోగ్రాముతో మొత్తం ఇళ్ళు కట్టడం పూర్తయిందని నేను అనడం లేదు.

బాల్ రెడ్డిగారు, జక్కా వెంకయ్యగారు, విఠల్ రెడ్డిగారు మాట్లాడుతూ గ్రాంటు 190 కోట్ల రూపాయలు వుందన్నారు. మళ్ళీ చెపుతున్నాను మొత్తం 190 కోట్ల రూపాయల 155.83 కోట్ల రూపాయలు ఇప్పుడు ఖర్చు పెట్టడం జరిగింది. ఇంకా 53 కోట్ల రూపాయలను ఖర్చు పెట్టవలసి వుంది. దాదాపు లక్షా 55 వేల 835 ఇళ్ళు పూర్తి చేయడం జరిగింది. ఇంకా 25,239 ఇళ్ళు నిర్మించవలసి వుంది.

'టీ'.కో పావర్టీలైన్ వున్న వారు చాలా మంది వున్నారు. వెస్టు, ఈస్టు గోదావరి జిల్లాలలో 6,848, 3,800 ఇళ్ళు, ప్రకాశం జిల్లాలో 7,111 ఇళ్ళు, నెల్లూరులో 4,720 ఇళ్ళు, చిత్తూరులో 2 300 ఇళ్ళు, అనంతపురంలో 3,219, కర్నూల్‌లో 3,216, కడపలో 4,184 ఇళ్ళు మొత్తం 37,598 ఇళ్ళు నిర్మించవలసి వుంది. అందులో 35 వేల ఇళ్ళు పూర్తి అయ్యాయి. ఇంకా 3,895 ఇళ్ళు పూర్తి చేయవలసినవి ఉన్నాయి. అదేవిధంగా ఎన్‌జిఓస్ ద్వారా టేకప్ చేసిన ఇళ్ళు, అలాగే అర్బన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా పూర్తి చేసిన ఇళ్ళు ఇలా వున్నాయి. మొత్తం డీటేల్స్ నా వద్ద వున్నాయి. సభ్యులకు డీటెల్స్ పంపడం జరుగుతుంది.

శ్రీ ముత్తా గోపాల కృష్ణ (కాకినాడ):– కె.ఎస్.డబ్ల్యు. హౌసింగ్ తాలూకు గోదావరి జిల్లాలో ఇళ్ళు యివ్వడం జరిగింది. అయితే గోదావరి జిల్లాలో అర్బన్ ఏరియాలో వుంటున్న వారికి చాలా ఎక్కువ అన్యాయం జరిగింది. సైక్లోన్ టైములో కాకినాడ పట్టణంలో కూడా మత్స్యకార్మికులు, తదితరులకు అనేక ప్రాంతాలలో చాలా నష్టం సంభవించింది. వీరు తీవ్రమైన నష్టాన్ని ఎదుర్కోవలసి వచ్చింది. కాని కాకినాడ పట్టణంలో 100 ఇళ్ళు మాత్రమే యిచ్చారు. చాలా మంది పేద వారు ఇళ్ళు లేక, అవస్థలు పడుతున్న వారున్నారు. ఏదైనా గ్రాండు వుంటే, అక్కడ ఇళ్ళ కోటాను పెంచేందుకు, మత్స్య కార్మికులకు న్యాయం చేసేందుకు అవకాశం కల్పించవలసిందిగా తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

10.10 ఉ. శ్రీ డి. రమేష్‌బాబు (వరంగల్):– అధ్యక్షా తుపాను భాదిత ప్రాంతాలలో పక్కా ఇళ్ళ నిర్మాణాన్ని ప్రభుత్వం చేపట్టినందుకు సంతోషం వ్యక్తం చేస్తున్నాను. అర్బన్ పారతాలలో ఉన్నటువంటి హౌసింగ్ కార్యక్రమం కుంటుపడినట్లు అనిపిస్తుంది. ఈ నిధులు ఆ ప్రాంతానికి మళ్ళిస్తున్నారేమోనని అనుమానం వుంది మాకు. మా వరంగల్ పట్టణానికి వెయ్యి ఇళ్ళు ఇచ్చారు. వాళ్ళు లింటల్ లెవెల్ దాకా నిర్మించుకున్నారు. ఇంతవరకు అక్కడ ఫండ్సు రిలీజ్ కావడం లేదు.

మిస్టర్ స్పీకర్:– సపరేట్ క్వశ్చన్ వేయండి.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా, ఈ హౌసింగ్ డిపార్టుమెంటు వాళ్ళు సిమెంటు బ్రిక్స్‌తోనే కట్టుకోమని ఒత్తిడి తీసుకొనివస్తున్నారు. లోకల్ జెనిఫిషర్సు బ్రిక్సుతో అయితే మాక సేఫ్టీ ఉంటుందని బ్రిక్సుతోటే కట్టుకంటామని వాళ్ళు అంటున్నారు. డిపార్టుమెంటు వాళ్ళు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ తయారు చేసినటువంటి సిమెంటు బ్రిక్స్‌తోనే కట్టుకోవాలని అంటున్నారు. ఆ స్టోన్సులో స్టాండర్డులో ఉన్నాయి బాగాలేవు. అందువలన బ్రిక్సుతో కట్టుకొంటామని అంటే పర్మిషన్ ఇవ్వడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా.

శ్రీ జక్కా వెంకయ్య:- అధ్యక్షా, కోస్తా ప్రాంతంలో చాలా ఇళ్ళు కూలిపోయేటట్లు ఉన్నాయి. వాటిని రివ్యూ చేయకపోతే మనం చేసింది వృధా అయిపోతుంది

శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి:- అధ్యక్షా, తీరప్రాంతాల్లో ఎప్పుడో 4 వేల రూపాయలతోటి పెంకుతో కట్టినారు. ఒకసారి శాంక్షన్ అయి కట్టిన తరువాత మళ్ళీ కట్టమని ఈ రోజు హౌసింగ్ పాలసీ. ఒకసారి ఇచ్చారు కదా మళ్ళీ ఇచ్చే దానికి పున: పరిశీలన చేయండని రామచంద్రరావుగారు అడిగారు. వాళ్ళకి కొత్తగా ఇళ్ళు ఇవ్వవలసిన అవసరం ఉంది అని చెప్పాను. అదీ ప్రభుత్వం తప్పకుండా పరిశీలిస్తుంది. సిమెంటు బ్రిక్సుతోనే కట్టుకోవాలని ఏమీ లేదు మట్టితో కట్టకూడదు. ఎందుకంటే మళ్ళీ అది కూలిపోతే మళ్ళీ కట్టకోవలసి వస్తుంది. మీరు చెబితే వాటిని పెంచమని రెక్మెండ్ చేయిస్తాము. లోకల్‌గా దొరికే మెటీరియల్‌తోనే కట్టుకోవచ్చు.

## కడప జిల్లాలో పామాయిల్ కల్తీ

89-

*7321-శ్రీ ఆర్. చంద్రశేఖర్ రెడ్డి, శ్రీమతి కె. ప్రతిభా భారతి, సర్వశ్రీ రెడ్డి సత్యనారాయణ, చింతల రామచంద్రారెడ్డి, శీతంశెట్టి వెంకటేశ్వర రావు, జి. విజయ రామారావు (గజ్వేల్), పి. చంద్రశేఖర్ (మహబూబ్‌నగర్), శ్రీమతి ఎర్నేని సీతాదేవి (ముదినేపల్లి):- ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ప్రత్యేకించి కడప జిల్లాలో పామాయిలను, వేరుశెనగ నూనెతో పెద్ద ఎత్తున కల్తీ చేయడం గురించి భారత ప్రభుత్వం విచారణకై ఆదేశించినదా;

(ఆ) కడపలో ప్రభుత్వ మార్కెట్ యార్డులు లేనందువల్ల ప్రజాపంపిణీకై సరఫరా అయిన పామాయిల్, సోయాబీన్ అయిల్‌ను ప్రయివేటు వర్తకులు నెలకు 200 నుండి 300 టాంకర్లను గ్రహింమతూ, కల్తీకి పాల్పడుతున్న విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, అందుపై తీసుకున్న చర్య ఏమి?

ముఖ్యమంత్రిగారి తరఫున వైద్య, ఆరోగ్య శాఖామంత్రి (డా॥ ఎన్. జనార్ధన్‌రెడ్డి:-- (అ) అవునండి.

(ఆ) కడప జిల్లాలవో వేరుశెనగ నూనెలో కలిపి కల్తీచేయడానికై, పిడిఎస్ పామ్ ఆయిల్‌ను మళ్లించిన కేసులు ఏవీలేవు.

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ ఆర్. చంద్రశేఖర్‌రెడ్డి:– అధ్యక్షా, కడప జిల్లాలో ఇస్తున్న పామ్ ఆయిల్ క్వాంటిటీ ఎంత? అక్కడ ఎన్ని ఏజెన్సీలు ఉన్నాయి? ఏజెన్సీ ఈ సంవత్సరం ఉంటే వచ్చే సంవత్సరం మూసివేసి కొత్తపేరుతో వాళ్లే ఏజెన్సీలు తీసుకొంటున్నారు. పేపర్లో కూడా వార్తలు వచ్చాయి. అట్లాంటి కేసులు ఏమైనా ప్రభుత్వ దృష్టికి వచ్చాయా? ఆయిల్ కేటాయింపులు కడప జిల్లా దాకా చేరడం లేదని ఆ జిల్లాలో వార్తలు వచ్చాయి. ఈ పత్రికా ప్రకటనలు మీ ద్వారా వారికి పంపిస్తున్నాను. ఏజెన్సీలు పేర్లు మార్చడం విషయంలో ఏమైనా కేసులు రిజిస్టర్ అయినాయా? లేని విషయంలో చెప్పమని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, కడప జిల్లాలో పామ్ ఆయిల్ మార్చి [illegible] 1997 వరకు [illegible] మెట్రిక్ టన్నులు అంటే 55 ట్రక్కులు సప్లయి చేయడం జరిగింది. అంతకు ముందు 4 కేసులలో మాత్రమే అడల్టరేషన్ కనుగొనడం జరిగింది. మూడింటి మీద ప్రాసిక్యూషన్ జరుగుతోంది. శాంపుల్సు పంపడం జరిగింది. 1997 నుండి మార్చి 1998 వరకు 117 శాంపుల్సు తీసుకోవడం జరిగింది. 106 శాంపిల్సును అనలైజ్ చేశారు, 9 శాంపుల్సులో మాత్రమే అడల్టరేషన్ వచ్చింది

## నగరంలోని సంజీవయ్య పార్కు

90–

*7455–సర్వశ్రీ వి. జనార్ధన్‌రెడ్డి (ఖైరతాబాద్), ఎం. కోదండరెడ్డి (ముషీరాబాద్) గాదె వెంకటరెడ్డి, కన్నా లక్ష్మీనారాయణ, జె.సి. దివాకర రెడ్డి, (తాడిపత్రి), డి. నాగేందర్, డి.ఎల్. రవీంద్రారెడ్డి (మైదుకూరు), కె. రాంభూపాల్ రెడ్డి (పాణ్యం), ఎస్. సాంబయ్య (చిలకలూరిపేట), డి. ముద్దుకృష్ణమనాయుడు (పుత్తూరు):– పురపాలక శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా;

(అ) నగరంలోని సంజీవయ్య పార్కుకు చెందిన భూమి ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ లిమిటెడ్‌కు అప్పగిస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, అందుకు గల కారణాలెవ్వి;

(ఇ) తోట మరియు పార్కులకై ప్రత్యేకించిన భూమిని ఇతరత్రా ఉపయోగించరాదని హైకోర్టు ఉత్తర్వులేవైనా కలవా?

పురపాలక శాఖమంత్రి (శ్రీ బి. సత్యనారాయణమూర్తి):– (అ) అవునండి. సంజీవయ్య పార్కులోని ఫెనిన్సులార్ టిప్ అయిన సుమారు 5.00 ఎకరాల భూమిని ఆంధ్ర ప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదపాయాల సంస్థ లిమిటెడ్‌కు అప్పగించాలని 22-4-1998 తేదీ గల మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ఎం.ఎస్.నెం.179 జి.ఓ.లో ఉత్తరువు చేయడమయింది.

(ఆ) కన్వెన్షన్ సెంటరును ఏర్పాటు చేయడానికి.

(ఇ) అవునండి.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:– అధ్యక్షా, మంత్రిగారి సమాధానంలో కన్వెన్షన్ సెంటరును ఏర్పాటు చేయడానికి అని చెప్పారు. పార్కులో కన్వెన్షన్ సెంటరు కట్టడం ఏమి న్యాయం? హైదరాబాదు సిటీ అంతా కాంక్రీట్ జంగిల్ అయిపోయింది. Establishment of Convention Centre is contrary to the direction of the High Court. పార్కులు ఎస్టేటిస్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉంచాలి మీరు ప్రయివేటు వ్యక్తులకు ఇవ్వకూడదు, టూరిజం డిపార్టుమెంటుకు ఇవ్వకూడదు, ఏపిఐఐసికి ఇవ్వవద్దు అని చెప్పితే హైకోర్టు డైరెక్షన్ ఇచ్చింది. కన్వెన్షన్ సెంటరును ఏర్పాటు చేసేందుకు సంజీవయ్య పార్కులో పీస్ ఆఫ్ ల్యాండ్ ఇవ్వాలని అంటున్నారు. ఇది హైకోర్టు డైరెక్షన్‌కు భిన్నంగా వుంది. కాబట్టి దయచేసి ప్రభుత్వం ఇప్పుడైనా ఈ ఆర్డరు విత్‌డ్రా చేసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ బి. సత్యనారాయణమూర్తి:– అధ్యక్షా, చెన్నారెడ్డి క్రిమినేషన్ ఇందిరా పార్కులో చేసినప్పుడు దానిని దృష్టిలో పెట్టుకొని పార్కులను అలాంటి విషయాల కొరకు వినియోగించవద్దు అని చెప్పి హైకోర్టు డైరెక్షన్ ఇవ్వడం జరిగింది. టూరిజంను ప్రమోట్ చేయాలని ఎగ్జిస్టింగ్ నెక్లస్ రోడ్డు సంజీవయ్య పార్కుకు ప్రత్యేక ప్రాధాన్యత రావాలని ఇంటర్‌నేషనల్ ఇండస్ట్రీస్ ప్రమోట్ చేయాలని ఒక మంచి దృక్పథంతో టూరిస్టు ప్యాకేజీగా ముఖ్యఉద్దేశ్యంగా కన్వెన్షన్ సెంటరును పెట్టాము. వేరే ఉద్దేశ్యంతో పెట్టినట్లయితే మేము దీనిని ప్రమోట్ చేసి ఉండే వాళ్లమే కాదు. ఇటు నెక్లస్ రోడ్డు, అటు సంజీవయ్య పార్కును మొత్తం కన్వెన్షన్ సెంటరు పెట్టి బుద్ధ పూర్ణిమ ప్రాజెక్టుకు మంచి అందం తీసుకురావాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రిగారు నిర్ణయించారు. దీనిపైన హైకోర్టు ఇంటీరియం స్టే వచ్చింది. దానిని కూడా హైకోర్టును రిక్వెస్టు చేసి కన్వెన్షన్ సెంటరును కొనసాగించాలని ప్రభుత్వం ఆలోచన అని చెప్పి డి.ఎల్. రవీంద్రారెడ్డిగారికి తెలియ చేస్తున్నాను.

డాక్టర్. డి.ఎల్. రవీంద్రారెడ్డి:– అధ్యక్షా, హైకోర్టు ఖచ్చితమైన ఆదేశాలు ఇచ్చింది. మంత్రిగారు సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. ఎక్కడైన పబ్లిక్ స్పేస్ ఉంటే మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉంచండి ... Do not give to APIIC or Tourism Corporation. స్పెసిఫిక్ డైరెక్షన్ ఇచ్చింది. దానిని వైలేట్ చేస్తూ ఈ

ప్రభుత్వం ఇచ్చింది. ఇది మంచిది కాదు. Convention Centres should be constructed somewhere else but not in parks.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, కన్వెన్షన్ సెంటర్సు ఇంటర్‌నేషనల్ స్టాండర్డ్సులో కన్సిడ్ చేస్తున్నాము. ప్రపంచంలో ఎక్కడికి పోయి చూసిన తరువాత అన్నీ ఆలోచించి కన్వెన్షన్ సెంటర్సు మంచి ప్లేస్‌లో పెట్టినట్లయితే దానికి ఇంపాక్టు ఉంటుంది. ఈ కన్వెన్షన్ సెంటర్సు మామూలుగా కాకుండా పది వేల మంది ఒకేసారి కూర్చోడానికి, అదే విధంగా సెమినార్సు కాని లేకపోతే ఎగ్జిబిషన్సు కండక్టు చేయడం కోసం ఇది ఉద్దేశించింది. చెన్నారెడ్డిగారి విషయంలో పేర్లు పెట్టి స్ట్రక్చర్సు కట్టడం మంచిది కాదనే ఇచ్చారు తప్ప ఇది కాదు. దీని మీద పర్పస్ చేస్తున్నాము. ఇది ఇండస్ట్రీస్ రావడానికి అన్ని విధాల ఉపయోగపడుతుంది, మంచి అభివృద్ధి జరిగే అవకాశాలు ఉంటాయి. అందుకనే మనం పెట్టింది. బేసిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కోసం కాకుండా ఆ లోకేషన్‌లో పెడితే ఎట్రాక్షన్ వస్తుందని ఉద్దేశ్యంతో అక్కడ పెట్టామని మీకు తెలియచేస్తున్నాను

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, ప్రభుత్వానికి సూచన చేస్తున్నాను. లుంబినీ పార్కు హైదరాబాదు అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీ నిర్వహిస్తుంది. బుద్ధ పూర్ణిమ ఉన్న స్థలం టూరిజం వాళ్ల ఆధీనంలో ఉన్నది. సంజీవయ్య పార్కును డెవలప్ చేయండి. దానికి అభ్యంతరం లేదు. టూరిస్టులను ఆకర్షించడానికి అన్నీ ఒకే వ్యవస్థ క్రిందకు తెస్తే బాగుంటుంది. టూరిస్టు డిపార్టుమెంటు నిర్లక్ష్యం చేసింది. ట్యాంకు బండ్‌పైన చాలా అవకాశాలు ఇచ్చినా కూడా డెవలప్ చేయలేకపోయింది. అందుచేత సమగ్రమైన డెవలప్ మెంటు చేయడానికి ఒకే వ్యవస్థ క్రిందకు తీసుకొని వస్తే చాలా బాగుంటుంది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, కోదండరెడ్డిగారు చెప్పింది అంతా ఆలోచనలో వుంది. ఒక ప్రక్కన హుస్సేన్‌సాగర్, ఒక ప్రక్క చూస్తే సంజీవయ్య పార్కు, ఎన్.టి.ఆర్. గార్డెన్సు, లుంబినీ పార్కు ఉంది. అక్కడ ఫిషరీస్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ ఆఫీసు ఉంది. ఇంకో ప్రక్కన యూత్ సర్వీసెస్ ఆఫీసు ఉన్నది. ఈ ఆఫీసులను వేరే దగ్గరకు పంపించి, ఒకే అథారిటీ క్రిందకు తీసుకొచ్చి మొత్తం బుద్ధ పూర్ణిమ ప్రాజెక్టు క్రింద తీసుకొచ్చి, ఒక పెద్ద టూరిజం ప్రాజెక్టు క్రింద ప్రమోట్ చేయబోతున్నామని నేను మీకు తెలియజేస్తున్నాను.

10.20 ఉ. శ్రీ డి. నాగేందర్:- సర్, ఈ సంజీవయ్య పార్కు గురించి ముఖ్యమంత్రిగారు పలు సందర్భాల్లో చెప్పటం జరిగింది. ఈ హైదరాబాదు సిటీని టూరిస్టు సిటీగా మారుస్తామని వారు అంటున్నారు. నెక్లస్ రోడ్డు నుండి సంజీవయ్య పార్కుకు వెళ్లే దారిలో ఆ చుట్టుప్రక్కల ఉండేవారు గార్బేజ్ వేయటం వలన పార్కు సరౌండింగ్స్ అన్నీ వీటితో నిండిపోయాయి. ముఖ్యమంత్రిగారు విజిట్స్‌లో ఇది చూసే ఉంటారు. నెక్లస్ రోడ్డులోని స్ట్రీట్ లైట్స్ వెలగనందున రాత్రి పూట కొన్ని ఇన్సిడెంట్స్ జరుగుతున్నాయి. ప్రపంచంలోనే ఎక్కడా లేనట్లు పార్క్ ఆఫ్ ది సిటీలో మనకు లేక్ ఉందని ముఖ్యమంత్రిగారు

చెబుతున్నారు. ఇటువంటి చిన్న చిన్న సమస్యలను వదిలేయకుండా ముఖ్యమంత్రిగారు వెంటనే స్పందించాలని కోరుతున్నాను. లేదంటే అక్కడ ఏదైనా జరగరాని ఇన్సిడెంట్ జరిగినట్లయితే ప్రభుత్వానికి, అందరికీ చెడ్డపేరు వస్తుంది.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– రాష్ట్రంలో టూరిజం డెవలప్ చేయాలని కోట్లాడి రూపాయలు ప్రభుత్వం వరల్డ్ బ్యాంక్ నుండి తెస్తున్నారు. 28వ తేదీన కేబినెట్ విస్తరణ చేయాలని ఎటూ అనుకుంటున్నారు కాబట్టి ఆ విస్తరణలో టూరిస్టు శాఖకు ఒక మంత్రిని ప్రత్యేకంగా నియమించాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– బద్దం బాల్‌రెడ్డిగారి సపోర్టు నాకు చాలా అవసరం. ఎందుకంటే వినాయక చవితి తరువాత గణేష్ విగ్రహాలన్నీ హుస్సేన్‌సాగర్‌లోనే ఇమ్మర్ష్ చేస్తున్నారు. అది అరికట్టడానికి వారి సహకారం నాకెంతోఅవసరం. ప్రపంచంలో ఎక్కడా లేనట్లుగా రెండు సిటీలను డివైడ్ చేస్తూ హుస్సేన్‌సాగర్ అనే ఒక ఎక్సలెంట్ లేక్ మనకు ఉంది. హుస్సేన్‌సాగర్ ప్రక్కనే ఎన్.టి.ఆర్. గార్డెన్స్, లుంబినీ పార్క్, సంజీవయ్య పార్క్, నెక్లెస్‌రోడ్డు మొదలైన వాటి అందచందాలన్నీ కలబోసి అక్కడ ఉన్నందువల్ల అది ఒక మంచి టూరిస్టు స్పాట్‌గా, ఒక ఇంటర్నేషనల్ విడిదిగా చేయ తల పెట్టాము. ఫుడ్ కోర్ట్స్ కూడా పెట్టి అని రకాల ఫుడ్ లభ్యమయేట్లు చేయాలని కూడా ప్రయత్నిస్తున్నాము. విశ్వేశ్వరయ్య భవనం నుండి ఒకఫ్లై ఓవర్ తీసుకొని ఎయిర్‌పోర్టు వరకు వేయాలని (రైల్వే గేటు క్రాస్ చేస్తూ), గ్రీన్‌లాండ్ ప్రభుత్వ గెస్టుహౌస్ వరకు మరియు మింట్ కాంపౌండ్‌కు కూడా ఆ ఫ్లై ఓవర్‌ను ఎక్స్‌టెండ్ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ట్యాంక్‌బండ్ ఏరియాలో ప్రైవసీకి ప్రాధాన్యత ఇచ్చేందుకొరకుగాను ట్రాఫిక్‌ను లోయర్ ట్యాంక్‌బండ్ మీదగా డైవర్టు చేయాలని భావిస్తున్నాము. యాత్రికులు ఆయా ప్రదేశాలలో తిరుగుట కొరకు బగ్గీలను కూడా ఏర్పాటు చేయాలనుకుంటున్నాము. గౌరవ సభ్యులు లైటింగ్ గురించి చెప్పారు. లైటింగ్ పెద్ద సమస్యే కాదు. నెక్లెస్ రోడ్డే చేశాము, లైటింగ్ సమస్యే కాదు. బద్దం బాల్‌రెడ్డిగార వరల్డ్ బ్యాంక్ గురించి చెప్పారు. వరల్డ్ బ్యాంక్ నుండి డబ్బులు మొబిలైజ్ చేద్దాం, అది పెద్ద సమస్యేమీ కాదు, ఈ ప్రాజెక్టులకు వరల్డ్ బ్యాంక్ నుండి ఎటువంటి డబ్బు తీసుకోలేదు. మీ సహకారం నాకు నిమజ్జన సమయంలో తప్పకుండా కావాలి. ఇంటర్నేషనల్ స్పాట్‌గా దీనిని త్వరలోనే అభివృద్ధి చేద్దాం. ఇక్కడ రిసొర్సెస్ ఉన్నాయి, భారతదేశంలోనే కాదు ప్రపంచంలోనే ఒక టూరిస్టు స్పాట్‌గా ఇది అభివృద్ధి చేస్తాం.

## నిజామాబాద్‌లో రైల్వే ఓవర్ బ్రిడ్జికి అప్రోచ్ రోడ్డు

21–

*7305–(1) శ్రీ సతీష్ పవార్ (నిజామాబాద్):– రోడ్లు, భవనాల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) నిజామాబాద్ పట్టణంలో షర్ఫాబాద్‌గంజ్ ప్రక్కన అప్రోచ్ రోడ్డును వేయ కుండా 1989లో ఒక రైల్వే ఓవర్ బ్రిడ్జిని నిర్మించిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, అప్రోచ్ రోడ్డు వేయడాన్ని ఎప్పుడు పూర్తి చేస్తారు;

(ఇ) అప్రోచ్ రోడ్డును పూర్తి చేయడంలో జాప్యానికి గల కారణాలేవి; అందుకు బాధ్యులైన వ్యక్తులెవ్వరు?

శ్రీ బి. సత్యనారాయణమూర్తి:- (అ) అవునండీ.

(ఆ) భూసేకరణ ప్రతిపాదనలు ఇంకా ఖరారు కాలేదు. అవి ఖరారుకాగానే, అప్రోచ్ రోడ్డును చేపట్టడం జరుగుతుంది.

(ఇ) భూ సేకరణ ప్రతిపాదనలు ఖరారు కానందువల్లను, నిధులు లభ్యంగా లేనందువల్లనూ, అప్రోచ్ రోడ్డును వేయడం చేపట్టడం జరుగలేదు.

శ్రీ సతీష్ పవార్:- సర్, ఇది 1989లో నిర్మింపతలపెట్టిన ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తయినప్పటికీ అప్రోచ్ రోడ్డు లేక అది నిరుపయోగంగా ఉన్నది. మార్కెట్ కమిటీ, మున్సిపాలిటీవారు, ఆర్.అండ్ బి.వారు పట్టించుకోకుండా ఉన్నారు. మంత్రిగారు దీనికి స్పష్టంగా జవాబు చెప్పాలి. ఎప్పటిలోగా కంప్లీట్ చేస్తారు? ఫండింగ్ ఎవరు చేస్తారు?

శ్రీ బి. సత్యనారాయణమూర్తి:- గౌరవ శాసనసభ్యులు చెప్పిన విషయం వాస్తవం. 25.1.85లో ఈ ఫ్లై ఓవర్ స్టార్ట్ చేయడం జరిగింది. వాస్తవంగా ఆనాడు రూ. 1.50 కోట్లతో రాష్ట్ర ప్రభుత్వం మరియు మునిసిపాలిటీవారు కలిసి ఫ్లై ఓవర్ టేకప్ చేయాలనుకున్నారు. రూ. 36 లక్షలతో ఫ్లై ఓవర్ పూర్తయినది. ల్యాండ్ ఎక్విజిషన్ భాగం, మరియు మిగిలిన మొత్తం మునిసిపాలిటీవారు ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది. అప్పుడు ఉన్నటువంటి మునిసిపల్ మంత్రివర్యులు ఆర్. అండ్ బి. వారిని ఈ ప్రాజెక్ట్ టేకప్ చేయమని కోరగా రూ. 3 కోట్లు మునిసిపాలిటీ వారు తమకు ఇచ్చినచో తాము టేకప్ చేయగలమని 1996లో ఆర్.అండ్ బి. మంత్రిగారు చెప్పడం జరిగింది. నిధులు లేక ఇప్పటివరకు ల్యాండ్ ఎక్విజిషన్ చేయనందువల్ల ఈ ప్రాజెక్ట్ ఇప్పటివరకు అసంపూర్ణంగా మిగిలిపోయింది. అందువలననే ఫ్లై ఓవర్ వరకు కట్టి అప్రోచ్ రోడ్డు నిర్మించలేదు. నిజామాబాద్ మునిసిపాలిటీ వారు అనాథరైజ్డ్ కన్‌స్ట్రక్షన్స్ మీద వసూలు చేసిన డబ్బు సుమారు రూ.1.10 కోట్ల వరకు ఉంది. ఆ డబ్బుతో త్వరలో ల్యాండ్ ఎక్విజిషన్ స్టార్ట్ చేస్తామని గౌరవ సభ్యులకు హామీ ఇస్తున్నాను. పాత అంచనాల కంటే ఇప్పుడు అంచనాలు సుమారు రూ.4 లేక రూ. 5 కోట్ల వరకు పెరుగుతాయి. నిజామాబాద్ మార్కెట్ కమిటీవారు కూడా లోన్ కొరకు ప్రయత్నిస్తున్నారు. నేను మార్కెటింగ్ మంత్రిగారితో, ఆర్. అండ్ బి. మంత్రిగారితో మాట్లాడి త్వరలో ఈ పనిని చేపడతామని గౌరవసభ్యులకు హామీ ఇస్తున్నాను.

శ్రీ సతీష్ పవార్:- మునిసిపాలిటీ డబ్బు రూ· 1·10 కోట్లు ఇందుకు వినియోగిస్తామని మంత్రిగారు చెబుతున్నారు· లోకల్‌గా వార్డులలో వసూలు చేసిన డబ్బును ఇందుకు వినియోగించటానికి కౌన్సిలర్లు వ్యతిరేకించవచ్చు· అటువంటప్పుడు దీనిని ఏ విధంగా డైవర్ట్ చేస్తారు? ఈ అప్రోచ్ రోడ్డు మార్కెట్‌కు టచ్ అవుతుంది కాబట్టి మార్కెట్‌కు మంచి ఉపయోగకరంగా ఇది ఉంటుంది· మార్కెటింగ్ వారు దీనిని తీసుకుంటే బాగుంటుంది·

10·30 ఉ· | శ్రీ ఎన్· అంజనేయులు (ఎల్లారెడ్డి):- అధ్యక్షా, మునిసిపాలిటీ వారు తమ స్థానిక వనరుల ద్వారా నిధులు సేకరించి, ఆ ఫ్లై ఓవర్ బ్రిడ్జి పూర్తి చేయాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను·

శ్రీ టి· సత్యనారాయణ మూర్తి:- అధ్యక్షా, శ్రీ పవార్‌గారు చెప్పారు· అనాథరైజ్‌డ్ కన్‌స్ట్రక్షన్ ద్వారా వచ్చిన అమౌంట్‌ను మునిసిపాలిటీ వినియోగించేలా చూడాలన్నారు· గతంలో ఈ రెగ్యులరైజేషన్ జి·ఓ· ఇచ్చినప్పుడు ప్రధానంగా మాస్టర్ ప్లాన్‌ను, రోడ్స్‌ను డెవలప్ చేయాలని నిర్దిష్టంగా చెప్పడం జరిగింది· నిజామాబాదు జోన్‌కు ఈ ఫ్లై ఓవర్, అదేవిధంగా బైపాస్ చాలా అవసరం· దానికి ప్రథమ ప్రాధాన్యతనివ్వవలసిన అవసరముంది· 1985 నుండి ఇప్పటివరకు ఫ్లైఓవర్ కట్టి అప్రోచెస్ లేకుండా, ల్యాండ్ అక్విజిషన్ లేకుండా నిలిచిపోయింది· గౌరవ సభ్యులు పవార్‌గారిని కోరేదేమంటే మునిసిపల్ కౌన్సిల్‌లో దీనికి మొదటి ప్రాధాన్యత ఇచ్చేలా కృషి చేయాలని కోరుతున్నాను 1991లో దీనికి మూడు కోట్లు ఖర్చువుతుందని అంచనా వేయగా ఇప్పటికి దాదాపు ఐదు, ఆరు కోట్లవుతుంది· మేము కూడా దీని గురించి ఆలోచిస్తున్నాము· త్వరలోనే మా డిపార్ట్‌మెంట్ మార్కెటింగ్, ఆర్·అండ్ బి· డిపార్ట్‌మెంట్ ఉన్నతాధికారులతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి దీనికి ఒక రూపకల్పన చేయాలనే ఉద్దేశంతో ఉన్నామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం· 7847 (ఎక్స్)- సర్వశ్రీ కె· హనుమంతరావు (నూజివీడు), ఎం·టి· చౌహాన్ (దేవరకొండ), డి·ఎల్· రవీంద్రారెడ్డి:- మునిసిపల్ పరిపాలన శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) 1992 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యుల కోసం శ్రీ వెంకటేశ్వర సహకార గృహనిర్మాణ సంఘం లిమిటెడు యొక్క ప్రస్తుతం మంజూరు అయి ఉన్న లేఅవుట్ రెగ్యులరైజేషన్ కోసం హైదరాబాదు జిల్లా, గోల్కొండ మండలం, హకీంపేట గ్రామం, సర్వే నెం· 102/1 లోని 4 ఎకరాల విస్తీర్ణం గల అదనపు భూమిని ప్రభుత్వం కేటాయించిన మాట వాస్తవమేనా;

(ఆ) అయితే, ఎన్·ఓ·సి·ని జారీచేయక పోవడానికి, సదరు సంఘం మంజూరు అయిన లేఅవుట్ పరిమితి లోపలే ఉన్న ఇండ్లను హైదరాబాదు జిల్లా కలెక్టరు కూల్చి వేయడానికి గల కారణాలు ఏమిటి;

(ఇ) సదరు సంఘం యొక్క మాజీ అధ్యక్షుడు శ్రీ డి.ఎల్. రవీంద్రారెడ్డి ద్వారా కాలనీవాసులు ఈ విషయమై ప్రభుత్వానికి విన్నవించుకొన్న మాట కూడా వాస్తవమేనా;

(ఈ) అయితే, దానిపై తీసుకున్న చర్య ఏమిటి?

శ్రీ టి. సత్యనారాయణ మూర్తి:- (అ) అవునండి.

(ఆ) శ్రీ సత్యనారాయణ ఆస్తి హక్కుకు సంబంధించి ఏర్పడిన వివాదం విషయం ప్రభుత్వానికి తెలుసు. అయన హైకోర్టుకు వెళ్ళి, డిమాలిషన్ను నిలిపివేస్తూ స్టే ఉత్తరువులు పొందారు. శ్రీ వెంకటేశ్వర సహకార గృహనిర్మాణ సంఘంలోని ప్లాటు నెం.97/సి లో నిర్మాణాలను రెగ్యులరైజ్ చేయవలసిందిగా అయన చేసుకొన్న విజ్ఞాపనను పరిశీలించవలసిందిగా కోర్టు ఆదేశించింది. ఈ విషయం ప్రభుత్వం పరిశీలనలో ఉంది.

(ఇ) లేదండి.

(ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కె. హనుమంత రావు:- అధ్యక్షా, నేను వేసిన ప్రశ్న రెవిన్యూ మినిస్టర్గారికి సంబంధించినది అయితే మునిసిపల్ మినిస్టర్గారు ఆన్సర్ ఇచ్చారు. పొరపాటు జరిగింది. దానిని రెక్టిఫై చేయాలి. రెవిన్యూ మినిస్టర్గారు ఆన్సర్ చెప్పాలి.

శ్రీ టి. సత్యనారాయణ మూర్తి:- అధ్యక్షా, ఈ అంశానికి సంబంధించి పార్టీ మా డిపార్ట్మెంటును అంటే ప్రిన్సిపల్ సెక్రటరీ, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ను పార్టీ చేసి వారు కోర్టును అప్రోచ్ కావడం జరిగింది.

Mr. Speaker:- This is with regard to the lay out which is within the purview of the Municipal Administration.

శ్రీ కె. హనుమంత రావు:- లేఅవుట్ సమస్య కాదు సార్.

Mr. Speaker:- O.K., you put supplementary. Any way Government is going to reply.

శ్రీ కె. హనుమంతరావు:- అధ్యక్షా, వెంకటేశ్వర కోపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీలో ముందు వంద ఎకరాలు ఎలాట్ చేశారు. తరువాత 103 ఎకరాలకు లేఅవుట్ వేశారు. తరువాత గవర్నమెంట్ మళ్ళీ 4 ఎకరాలకు పర్మిషన్ ఇచ్చింది. లే అవుట్ కూడా పూర్తయింది. లేఅవుట్ పరిధిలోనే ఉన్నప్పుడు డిమాలిషన్ చేస్తున్నారు. అది అన్యాయమని తమరి దృష్టికి తీసుకువస్తున్నాను. వంద ఎకరాలకు ఒకసారి, 4 ఎకరాలకు ఒకసారి

ప్రభుత్వం పర్మిషన్ ఇచ్చింది. క్యాబినెట్ కూడా ఆమోదించింది. ఈ పరిస్థితిలో వాటిని డిమాలిష్ చేయడం అన్యాయం. దీనిలో అవకతవకలు జరిగాయి. మొట్టమొదటి 100 ఎకరాల లేఅవుట్‌లో ఎన్‌క్రోచర్స్ ఉన్నారు. వారిని విడగొట్టకుండా పర్మిషన్ ఇచ్చిన దానికి డిమాలిష్ చేయడం పొరపాటు అని అభిప్రాయపడుతున్నాను. దానికి రెవిన్యూ మినిస్టర్‌గారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ బి. సత్యనారాయణ మూర్తి:- గౌరవ సభ్యులు హనుమంతరావుగారు మాట్లాడుతూ 100 ఎకరాలిచ్చారు, తరువాత 104 ఎకరాలిచ్చారని అన్నారు. వాస్తవంగా 1982లో వెంకటేశ్వర కోపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ కొరకు వంద ఎకరాలిచ్చారు. తరువాత అక్కడున్న ల్యాండ్ పొజిషన్ ప్రకారం డైరెక్టర్, టౌన్‌ప్లానింగ్ 103 ఎకరాలుగా ప్లాన్ అప్రూవ్ చేశారు. దాని తరువాత 4 ఎకరాలు మళ్లీ కావలసివచ్చి వారు గవర్నమెంటును అడిగితే 1988లో ఈ 4 ఎకరాలు ఇచ్చారు. మొత్తము 104 ఎకరాలు ఈ సొసైటీకి ఇవ్వడం జరిగింది. మొత్తం లేఅవుట్ అప్రూవ్ చేశారు. ఆ లేఅవుట్‌ను మార్చి 27.12.1983 లో ఒక లేఅవుట్ అప్రూవ్ చేశారు. దీనిని మళ్లీ మాడిఫై చేయాలని 28.8.1984న ఇంకొక లేఅవట్ ఇచ్చారు. ఈ రకంగా 14.4.1985న ఇంకొక లేఅవుట్, ఈలాగా నాలుగుసార్లు ఈ సొసైటీ వారు లేఅవుట్ పంపడం జరిగింది. ఇప్పటికి కూడా లేఅవుట్‌లో 2.6 కామన్ ఏరియాకు షార్టేజ్ ఉంది. అది కూడా గవర్నమెంట్ పరిశీలనలో ఉంది. ఇకపోతే డిమాలిషన్ గురించి చెప్పారు. ఈ సొసైటీలో లేఅవుట్ అప్రూవ్ చేసిన ప్లాట్స్‌లో ఏ మాత్రం కూడా మేము డిమాలిషన్ చేయడం కాని, నోటీసులివ్వడం కాని జరగలేదు. కాకపోతే ఈ సొసైటీలో ఎగ్జిస్టింగ్ హుడా, మాదాపూర్ హైటెక్, ఇతర రెవిన్యూ ల్యాండ్స్ ఉన్నాయో వాటిని 84 మంది సుమారు 26,386 చదరపు మీటర్లు వరకు ఎన్‌క్రోచ్ చేశారు. ఎవరయితే ఎన్‌క్రోచ్ చేశారో, ఎగ్జిస్టింగ్ ప్లాట్స్‌లో ఉన్నారో వారికి ప్లాట్ ఏరియా కంటె ఎక్కువ ల్యాండ్ ఉంది కాబట్టి ఆ ప్లాట్స్‌ను మాత్రమే ఎం.సి.హెచ్. ఆబ్జెక్టు చేస్తున్నది. ఈ సత్యనారాయణ అనే వ్యక్తి కోర్టుకు వెళ్లాడు. కాని మేము ఆ ప్లాట్ డిమాలిషన్‌కు నోటీసు ఇవ్వలేదు. కాని ఆయనే స్యూమోటోగా హైకోర్టుకు వెళ్లి ఎం.సి.హెచ్. నా బిల్డింగ్‌ను డిమాలిష్ చేస్తున్నదని విన్నవించుకున్నాడు. హైకోర్టు ఆ అప్లికేషన్‌ను పరిశీలన చేయమని మాకు పంపించింది. కాని వాస్తవంగా ఆయన అప్లై చేసింది రెవిన్యూ డిపార్టుమెంట్‌కు. ఆయనకు అలాట్ చేసిన ప్లాట్ విస్తీర్ణం కంటే అదనంగా ఆయనకు స్థలం ఉండడం వల్ల ఆయన రెవిన్యూ డిపార్టుమెంటుకు అప్లయ్ చేశాడు. కాని మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటును పార్టీగా చేసి ఆయన హైకోర్టుకు వెళ్లడం జరిగింది. ఈ వెంకటేశ్వరా హౌస్ బిల్డింగ్ సొసైటీలో అవకతవకలు జరిగాయన్నారు. అది వాస్తవం. గతంలో శ్రీ మాధవరెడ్డిగారు వేసిన ప్రశ్న పైన శ్రీ టి.ఆర్. ప్రసాద్‌గారిచే ఎంక్వయిరీ కూడా జరిగింది. ఈ వెంకటేశ్వ సొసైటీ గాని, జూబ్లీ హిల్స్ సొసైటీ గాని ఒక సీనియర్ ఆఫీసర్ చేత విచారణ చేయించగలనని మీ ద్వారా హనుమంతరావుగారికి తెలియ జేస్తున్నాను.

శ్రీ ఎం.బి. చౌహాన్:- అధ్యక్షా, ఇది రెవిన్యూ మినిస్టర్‌గారికి సంబంధించినది అయితే మునిసిపల్ శాఖామాత్యులు జవాబు చెప్పడానికి ప్రయత్నం చేశారు కాని వారు

జబ్బుకు తగిన ఇంజక్షన్ ఇవ్వలేదు. ఆయన చాల వివరంగా చెప్పారు గానీ మేము అడిగిన వాటిలో మొదటి దానికి ఒప్పుకున్నారు. ఏమని అంటే ఈ వెంకటేశ్వర సొస్కైటీ లేఅవుట్‌ను రెగ్యులరైజ్ చేయడానికి నాలుగు ఎకరాలు ఇచ్చారా అంటే అవునన్నారు. మీరు కాదన్నా మా దగ్గర జి.ఓ. ఉంది. అది ఆక్యుపేషన్‌లో ఉంది. ఇళ్లు కూడా కట్టారు కాబట్టి దానిని కాదనలేదు. కాని బి., సి., ప్రశ్నలు ఏమడిగామంటే అయినవో సదరు సొస్కైటీ యొక్క మంజూరైన లేఅవుట్‌లోనే గల ఇళ్ల కూల్చివేతకు హైదరాబాదు జిల్లా కలెక్టర్ ఒడిగట్టుటకు గల కారణమేమంటే లేదన్నారు. ఈ సత్యనారాయణ ఇంటిని హైదరాబాదు జిల్లా కలెక్టర్ డిమాలిషన్ చేస్తుంటే ఆయన కోర్టుకు వెళ్లారు. మాకు రిప్లయ్‌లో ఇలా అంటున్నారు. ప్రభుత్వం ఇచ్చిన 104 ఎకరాల పరిధిలోనే, లేఅవుట్ అప్రూవ్ అయిన దానిలోనే సత్యనారాయణ అనే అసెంబ్లీలో పనిచేసే అటెండర్‌కు ఇచ్చారు. ఆయన ఇల్లు కట్టుకుంటుంటే మీ కలెక్టర్‌గారు కూలగొట్టారు. ఈయనే కాదు పెద్ద మనుషుల పేర్లు కూడా ఉన్నాయి. స్పీకర్‌గారు అనుమతిస్తే వారి పేర్లు కూడా చెబుతాను. వీరంతా ల్యాండ్ గ్రాబర్స్ అని ఇచ్చారు. మీరు ఒకసారి 100 ఎకరాలు, మళ్లీ 4 ఎకరాలు ఇంకొకసారి ఇచ్చారు. మీరిచ్చిన భూమిలోనే కట్టుకుంటే ల్యాండ్ గ్రాబర్స్ అంటున్నారు. వారిపేర్లు చెప్పడానికి స్పీకర్‌గారు పర్మిషన్ ఇస్తే అభ్యంతరం లేదు. ఈ 104 ఎకరాల లేఅవుట్ పరిధిలో ఉన్న కట్టడాలను హైదరాబాదు కలెక్టర్ డిమాలిష్ చేయకుండా ఆదేశాలిస్తారా?

శ్రీ బి. సత్యనారాయణ మూర్తి:- అధ్యక్షా, చౌహాన్‌గారు పేర్కొన్న 104 ఎకరాల్లో ప్లాన్ అప్రూవ్ చేసిన స్థలంలో మేము ఎవరినీ డిమాలిష్ చేయము. ప్రక్కన ఉన్న రెవిన్యూ ల్యాండ్‌లో ఎవరైతే కేటాయించినదానికన్నా అదనంగా 84 మంది 26,386 చదరపు మీటర్లు సరౌండింగ్ ల్యాండ్‌ను ఆక్రమణ చేశారు. సత్యనారాయణ అనే వ్యక్తి కేటాయించినదాని కన్నా ఎక్కువ ఎన్‌క్రోచ్ చేసినదానిని రెగ్యులరైజ్ చేయమని రెవిన్యూ మినిస్టర్‌గారికి అప్లయ్ చేశారు. అది రెవెన్యూ మినిస్టర్‌గారి పర్వ్యూలో ఉంది. కలెక్టర్, యు.ఎల్.సి. వారు ఇద్దరూ కలిసి 19.2.88న ఇన్‌స్పెక్షన్ చేసి అనాథరైజ్‌గా ఆక్రమించినట్లు కనుగొన్నారు.

10.40 ఉ. దాన్ని రెవిన్యూ మినిస్టర్ పరిశీలన చేస్తున్నారు. ప్రభుత్వపరంగా, రెవిన్యూ డిపార్టుమెంట్ వారు రెగ్యులరైజ్ చేసిచ్చినట్లయితే అప్పుడు మేము ప్లాన్‌ను అప్రూవ్ చేస్తాము. అది ల్యాండ్ గ్రాబింగ్ అయి వుండి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నుంచి క్లియరెన్స్ రాకుంటే మేము ఎలా అప్రూవ్ చేస్తాము?

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:- స్పీకర్ సార్, యిది చాలా దురదృష్టకరం. రెవిన్యూ మినిస్టర్‌గారు ఆన్సర్ చేయాలి. The question is "whether it is a fact that the Government of Andhra Pradesh has allotted additional land to an extent of four acres in Survey No.102/1 of Hakeempet Village, Golkonda Mandal, Hyderabad? If so the reasons for not issuing NOC?" ఎన్.ఓ.సి. కలెక్టర్‌గారు యిస్తారు. The question pertains to revenue department. The Minister for

Municipal Administration does not have any right to answer this question. శాసనసభ్యులు తప్పు చేయవచ్చు, అయితే ఇందులో మాత్రం అధికారులు చేధిస్తున్నారు· The notices under Land Grabbing Act were served on the Hon'ble Minister Sri S.V. Subba Reddy, Sri B. Venkat Reddy, Sri Veda Vyas, former Deputy Speaker, Sri Srinivas Reddy and on the son of Sri T. Anjaiah, ex-Chief Minister. టి·ఓ·ఎం·ఎస్·నెం· 176 తేది 19·2·82 ప్రకారం వంద ఎకరాలు యిచ్చారు· అయితే మున్సిపల్ కార్పొరేషన్, హైదరాబాదు మాత్రం 103·2 ఎకరాలకు లేఅవుట్ చేసింది· నాలుగు ఎకరాలు తక్కువగా వుందని చెప్పి, నాలుగు ఎకరాలు యిస్తే రెగ్యులర్లైజ్ అవుతుందని చెపితే, 1991లో నాలుగు ఎకరాలను సొసైటీకి యిచ్చారు· జి·ఓ·ఎం·ఎస్·నెం· 1013 తేదీ 8·11·91. ప్రకారం ఈ నాలుగు ఎకరాలు యిచ్చారు· Now, the district administration is issuing notices. రెవిన్యూ మినిస్టర్‌గారు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మినిస్టర్‌గారు కూర్చొని, మీ ఇద్దరి అధికారులను సమన్వయం చేసి ఇస్యూను సెటిల్ చేస్తారా లేకపోతే మీ మంత్రులు, స్పీకర్లు ల్యాండ్ గ్రాబింగ్ కోర్టు చుట్టూ తిరగాలా? శాంక్షన్డ్ లేఅవుట్ 104 ఎకరాలకు యిచ్చారు· I am not able to understand as to why the Collector, Hyderabad is still issuing notices. రెవెన్యూ మినిస్టర్‌గారిని చెప్పమనండి·

శ్రీ ఎం·టి· చౌహాన్:- ఈ సొసైటీకి చెందిన 104 ఎకరాలను రెగ్యులర్లైజ్ చేయమని, రవీంద్రరెడ్డిగారు, నేను, కృష్ణారావుగారు, సింగన్నదొరగారు మేమందరమూ నాలుగు మాసాల క్రితం రెవెన్యూ మినిస్టర్‌కు అదేవిధంగా ముఖ్యమంత్రిగార్కి ఒక లెటర్ పంపాము సార్· మంత్రిగారు 'సి' ప్రశ్నకు సమాధానం చెబుతూ, లేదండీ అని అంటున్నారు· మేము లెటర్ యిచ్చినా లేదని అంటున్నారు ···

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:- ఈ వెంకటేశ్వర సొసైటీలో కేవలం శాసనసభ్యులకు కేటాయించిన భూమి మాత్రమే వుండాలని అంటున్నారు· ఎంతమంది శాసనసభ్యులకు ఈ భూమిని కేటాయించారు? శాసనసభ్యులు కాని వారు ఎంతమంది వున్నారు? వారికి ఏ విధంగా కేటాయించడం జరిగింది? కేటాయించిన భూమిలో ఎంతమంది శాసనసభ్యులు యిళ్ళు కట్టారు? ఎంతమంది కట్టలేదు· వారి స్థానంలో కట్టారా? దయచేసి ఈ విషయాన్ని పరిశీలించవలసిందిగా కోరుతున్నాను· నియమాలకు అనుగుణంగా కట్టిన వారు ఎంతమంది వున్నారు? రూల్స్‌కు విరుద్ధంగా కట్టిన వారు ఎంతమంది? వారిపైన ఎటువంటి చర్యలు తీసుకున్నారు? దయచేసి తెలియజేయాలి·

శ్రీ బి· సత్యనారాయణమూర్తి:- గౌరవసభ్యులు రాఘవరెడ్డిగారు మాట్లాడుతూ, కేటాయించిన భూమిలో శాసనసభ్యులే వున్నారా, లేక వేరేవారున్నారా? అని అడిగారు· మాజీ శాసనసభ్యులు 84 మంది వన్నారు· 26386 స్క్వేర్ మీటర్స్ మేరకు ఎంక్రోచ్‌మెంట్ అయినట్లు రెవెన్యూ వారి పరిశీలనలో తేలింది· దీనిమీద హౌస్ కమిటీ కూడా వుంది· అదే విధంగా ప్రిన్సిపల్ సెక్రటరీ ఎంక్వైరీ కూడా వుంది· త్వరలోనే నేను, రెవెన్యూ

మినిస్టర్‌గారు కూర్చొని మీటింగ్ పెట్టి ఎవరైతే గౌరవ సభ్యులున్నారో వారి గురించి పరిశీలన చేస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఎంతమంది శాసనసభ్యులు కానివారున్నారో చెప్పలేదు.

మిస్టర్ స్పీకర్:- ఆల్‌రెడీ ఒక హౌస్ కమిటీ వుంది. వాళ్ళు చూస్తున్నారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఆనాడు ప్రభుత్వం ఎంతమందికి భూమిని కేటాయించింది?

Mr. Speaker:- Already, it was discussed on the Floor of the House. We have appointed a House Committee and enquiry is going on it.

శ్రీ ఎస్.వి. సుబ్బారెడ్డి:- అధ్యక్షా, 1978లో శాసనసభ్యునిగా వున్నపుడు ఈ స్థలం యిచ్చారు. అటు తర్వాత ఆ స్లైట్‌లో ఏమీ కట్టలేదు. ల్యాండ్ గ్రాబింగ్ క్రింద ఎవ్వరూ నాకు నోటీసు యివ్వలేదు. నా పేరు ఎందుకు మెన్షన్ చేశారో అర్థం కావడం లేదు. 1972 నుంచి 1978 వరకు శాసనసభ్యునిగా వున్నపుడు సొస్కైటీ నాకు ఆ భూమిని రిజిస్ట్రేషన్ చేసి యిచ్చింది. మున్సిపాలిటీవారు హౌస్ కన్‌స్ట్రక్షన్‌కు అనుమతించినా నేను కట్టలేదు. నేను ల్యాండ్ గ్రాబింగ్ చేయలేదు. నా పేరు ఆ విధంగా రావడం దురదృష్టకరం ఏ డిపార్ట్‌మెంట్ ఆ విధంగా ఇష్యూ చేసిందో వారి మీద యాక్షన్ తీసుకోవలసిందిగా రెవెన్యూ మినిస్టర్‌ను కోరుతున్నాను.

Short Notice Q.No. 7847-(D)- Sarvasri Gade Venkata Reddy, P. Janardhan Reddy, J.C. Diwakara Reddy, Kanna Laxminarayana, M. Kodanda Reddy, K.R. Suresh Reddy, E. Pratap Reddy, M. Narshimulu T. Jeevan Reddy, K. Subba Reddy, P. Nageswara Rao and Ch. Vittal Reddy:- Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that the Government has sanctioned Rs. 50.00 lakhs for each and every Constituency during 1997-98 under Assembly Constituency Development Programme;

(b) whether it is also a fact that out of Rs. 50.00 lakhs, Rs. 25.00 lakhs is earmarked for construction of houses for weakers sections;

(c) if so, the number of houses sanctioned under the said programme for each Assembly Constituency;

(d) the guide-lines given for sanction of works for an amount of Rs. 25.00 lakhs under Assembly Constituency Development Programme;

(e) whether it is also a fact that the Government did not allow construction of Community Halls, Library Buildings and Building for Public Institutions including School buildings etc., under the said programme; and

(f) if so, whether the Government will consider this aspect?

Deputising the Chief Minister, Minister for Finance (Sri P. Ashok Gajapathi Raju):- (a) 'Yes', Sir.

(b) 'Yes', Sir.

(c) So far no sanction has been accorded for the construction of houses under ACDP of 1997-98. The number of houses will depend on the eligibility of subsidy at the rate of Rs. 7,000/- for Rural Permanent Housing Programme and Rs. 3,000/- under Urban Permanent Housing Programme.

(d) The following works are permitted to be taken up under ACDP of 1997-98 under Rs. 25.00 lakhs earmarked for the developmental works:

1. Inter Village Roads.
2. Burial Grounds.
3. Administrative Government Buildings.
4. Village/Municipal Sanitation Complex.
5. All Electrical Works (Transformers, Street Lightings, Poles and Meters etc.)
6. Drinking Water Borewells.
7. Restoration of Defunct PWS Schemes.
8. Junior/Degree College Buildings.
9. Improvements and construction to Welfare Hostels (Infrastructure, Drinking Water, Compound Wall, Additional Blocks etc.)

10. Dhobi Ghats.
11. Sports - Infrastructural facilities.
12. Urdu Bhavan - cum - Community Halls.

(e) 'Yes', Sir.

(f) Does not arise.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా, ఈ విషయం శాసనసభ్యులందరికీ సంబంధించినది. పూర్వాపరాలు చెప్పవలసిన అవసరం లేదు. 92-93లో రూ. 25 లక్షలు హౌసింగ్‌కు మరో రూ. 25 లక్షలు అభివృద్ధి కార్యక్రమాలకు ఏర్పాటు చేయడం జరిగింది. ఆ టైములో హౌసింగ్‌కు సంబంధించి ఏ విధంగా డిస్పెడ్ చేశారంటే, రూ. 3750 లు సబ్సిడీ వుండేది. రూ. 3750 ను రూ. 25 లక్షలతో డివైడ్ చేస్తే, ఒక్కొక్క శాసనసభ్యునికి 666 ఇళ్ళు యివ్వడం జరిగిందని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఏ పనైనా సరే, ఎం.ఎల్.ఏ. అధ్యక్షతన ఏర్పాటు చేయబడిన కమిటీ ఆధ్వర్యంలో చేయడం జరుగుతుంది. స్కూల్ బిల్డింగ్స్, కాలేజి బిల్డింగ్స్, కమ్యూనిటీ హాల్స్ గాని, లేదా బస్ షెల్టర్స్, లేదా మహిళా మండలికి చెందిన బిల్డింగుల నిర్మాణాలను ఈ పనుల క్రింద ఎలా చేయడం జరిగింది. పబ్లిక్ పర్పస్ కోసం ఏవైతే ఉద్దేశించబడ్డాయో వాటిని ఎలా చేయడం జరిగింది. 95-96లో ఎన్.టి.ఆర్.గారు ముఖ్యమంత్రి అయిన తర్వాత వారు రూ. 50 లక్షలను యివ్వడం జరిగింది. రూ. 25 లక్షలు హౌసింగ్‌కు, రూ. 20 లక్షలు అభివృద్ధి కార్యక్రమాలకు, మిగతా అయిదు లక్షలలో రెండు లక్షలు స్కూల్స్‌కు, మరో మూడు లక్షలను పి.డబ్ల్యు.డి.కు అని అన్నారు. చంద్రబాబునాయుడుగారు ముఖ్య మంత్రి అయిన తర్వాత హౌస్ కన్‌స్ట్రక్షన్ కాస్టును పెంచడం జరిగింది. రూ. 5 వేల నుంచి 10 వేలకు, 10 వేల నుంచి 12 వేలకు పెంచారు. సబ్సిడీ పోర్షన్‌కు రూ.4750 చేశారు. రూ. 12000 డివైడెడ్ బై రూ. 25 లక్షలు చేస్తే, ఎన్ని యిళ్ళు వస్తాయంటే 170 వస్తాయి. 92-93లో 666 యిళ్ళు వస్తే, ఇపుడు 170 ఇళ్ళు వచ్చాయి. 97-98లో యిచ్చిన కొత్త యిళ్ళ నిర్మాణానికి సంబంధించిన విషయంలో కూడా చాలా రెస్ట్రిక్షన్స్
10.50 ఉ. పెట్టారు. ఈ రెస్ట్రిక్షన్స్ పెట్టినందువల్ల సామాన్యమైన రూరల్ ఏరియాకు వెళ్ళినపుడు స్కూల్ బిల్డింగు కావాలని అడుగుతారు. వాటిని డిపిఇపి క్రింద ఇస్తామని చెబుతారు. జిల్లా పరిషత్ హైస్కూల్స్‌కు, మహిళా మండలికి, పంచాయితీ బోర్డుకు, కమ్యూనిటీ హాల్‌కు, లైబ్రరీకి బిల్డింగ్స్ లేవు. కమ్యూనిటీ హాల్స్ అంటే వీకర్ సెక్షన్స్‌కు బాగా ఉపయోగపడతాయి. ప్రభుత్వం అంబేద్కర్ భవనాలు అని పేరు పెట్టి చేసిన దానిని ఇప్పుడు కట్టుకోవాలంటే, కాన్స్టిట్యుయెన్సీ డెవలప్‌మెంట్‌లో కట్టుకోవడానికి అవకాశం లేకుండా పోయింది. రెస్ట్రిక్టు చేశారు. ఇది మంచి పద్ధతి కాదు. ఉర్దూ భవనాలు అలా చేస్తున్నారు. కమ్యూనిటీ హాల్స్ అలా చేస్తున్నారు. ఇవి దళితులకు మరియు వీకర్ సెక్షన్స్‌కు మాత్రమే సంబంధించినవి. మా రిక్వెస్టు ఏమిటంటే, 1995-96లో ఉన్న జి.ఓ. ప్రకారం బిల్డింగ్స్ కట్టుకోవడానికి, వర్క్స్ టేకప్ చేయడానికి ఉన్న పర్మిషన్ అమలుపరచాలని కోరుకుంటున్నాము. ఇది కొత్తగా పెట్టిందేమి కాదు.

1992-93లో, 95-96 లో ఏ వర్క్స ఇచ్చారో, వాటిని రెస్టార్ చేయమని అడుగుతున్నాము ఇది అందరి ఎమ్·ఎల్·ఏ·ల యొక్క ఇంటెన్షన్· పార్లమెంటులో మెంబర్సుకు కోటి రూపాయలు ఇస్తున్నట్లుగా ఇప్పుడు మాకు కూడా రూ· 50 లక్షలు ఇవ్వమని అడుగు తున్నాము· హౌసింగ్ దానికి, దీనికి లింకు చేయడం మంచిది కాదు· కన్స్ట్రక్షన్ ఆఫ్ బిల్డింగ్సులో ఉన్న రిస్ట్రిక్షన్స్‌ను లిఫ్ట్ చేయండి· పాత పద్ధతులు ఏవి ఉన్నాయో ఆ విధంగా చేయండి· పార్లమెంటులో మెంబర్సుకు ఏ విధంగా అవౌకర్యం లేకుండా, ఏ బిల్డింగ్నైనా కట్టుకోవచ్చని, ఏ పనికైనా ఇవ్వవచ్చని ఉన్నదో, ఆ విధంగా మాకు కూడా ఇవ్వమని అడుగుతున్నాము· I consulted all the Members and they expressed the same opinion. అయితే మీ పార్టీకి సంబంధించినంత వరకు మిమ్మల్ని అడగలేకపోవచ్చు· దీనిలో అందరి మెంబర్సు ఒపీనియన్ తీసుకుని, దీనిని సర్కులాటు చేయడానికి ప్రయత్నం చేయమని కోరుతున్నాను· అశోక గజపతి రాజుగారు నేను పెట్టనని, నడలించననే మాటా చెబుతారు· I appeal to the Chief Minister to look into this matter. I know the reply that is going to be given by Sri Ashok Gajapathi Raju. He will definitely negative it. He will not go back on his word. That is why, I request the Chief Minister to intervene in the matter.

శ్రీ పి· అశోక గజపతి రాజు:- అధ్యక్షా, గాదె వెంకట రెడ్డిగారు చేసిన సుదీర్ఘ ఉపన్యాసాన్ని చాలా శ్రద్ధగా విన్నాను· ఇప్పుడు ప్రస్తుతం స్కూలు బిల్డింగ్సు జన్మభూమి క్రింద, ఇఎఎస్, జెఆర్‌వై, డిపిఇపి మరియు వరల్డ్ బ్యాంక్ ఎ·పి· ఎకనామిక్ రీస్ట్రక్చరింగ్ ప్రాజెక్టు క్రింద కడతున్నాము కనుకనే ఇక్కడ ఆ ప్రసక్తి తీసుకురాలేదు· All the areas can be covered by it.

(అంతరాయం)

మీ రన్నింగ్ కామెంటరీ ఆపేస్తే మీకు శ్రేయస్కరం, మాకు శ్రేయస్కరం· ఇళ్ల గురించి అడిగారు· Now, we have enhanced the housing amounts. We want to give weaker sections a better house. We have also enhanced subsidies. There is a rural and urban divide. Even when I was in opposition, I represented urban cum rural constituency. What Gade Venkat Reddy garu told is not correct. It was only rural constituency that will happen. So it was not uniform. Even at that time six hundred and odd houses were given to all the Members. It was totally incorrect. Infact some constituencies were not given even a single house. I am talking very responsibly and not irresponsibly. The guidelines have been given with the sole purpose of not allowing duplications. That is the main thing. In regard to the community halls, it

was felt that the public utility is low. Therefore, it was removed. The Hon'ble Members are requesting for it. I will get that matter examined.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, నాది ఒక చిన్న రిక్వెస్టు. గాదె వెంకటరెడ్డిగారు చాలా డిటెయిల్డ్‌గా చెప్పారు. హైదరాబాదుకు సంబంధించినంత వరకు 13 నియోజక వర్గాలున్నాయని ముఖ్యమంత్రిగారితో మనవిచేస్తున్నాను. ఇక్కడ హౌసింగ్ స్కీమ్ గురించి సెంట్రల్ గవర్నమెంట్ ఇచ్చే ఫండ్సు, స్టేట్ గవర్నమెంట్ ఇచ్చే ఫండ్సు చాలా ఉన్నాయి. కాని వాటిని వాడుకోవడం లేదు. సుమారుగా రూ. 4 కోట్లు వాడుకోకపోవడం వల్ల మురిగిపోతున్నాయి. ఇక్కడ సీవేజ్ లైన్సు బాగా లేవు. డ్రింకింగ్ వాటర్ లైన్సు కొత్తగా లేవు. దీనికి గాను రూ. 50 లక్షలు కేవలం సివిక్ ఎమినిటీస్ డెవలప్‌మెంట్ చేయడానికి ఇవ్వమని అడిగాము. దానిలో మాకు ఎప్పుడూ కోత పెడుతున్నారు. ముఖ్యమంత్రిగారు ఇప్పటికే చాలాసార్లు ఆకస్మిక తనిఖీలు చేశారు. ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు సివిక్ ఎమినిటీస్‌కు, కమ్యూనిటీ హాల్స్‌కు రూ. 50 లక్షలు ఇవ్వమని 13 నియోజకవర్గాల శాసనసభ్యులము చాలా సందర్భాలలో కోరాము. దానిని ఆ విధంగా మంజూరు చేయమని అడుగుతున్నాము.

Sri P. Ashok Gajapathi Raju:- This is an accepted policy Purely urban M.L.As., are facing this problem because getting land in urban acreas is difficult. We have been doing it in the past and we will continue to do it.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, దీనిని షార్టు డిస్కషన్‌లో పెట్టమని అడిగాము. కాని ఇది రాలేదు. క్వశ్చన్ వచ్చింది. ఇది షార్టు డిస్కషన్‌లో రెండు గంటలు చర్చ జరగాలి. మన ముఖ్యమంత్రిగారు పదే పదే అభివృద్ధి గురించి వచ్చిన ప్రతి సందర్భంలో కూడా అభివృద్ధి స్పీడ్‌గా జరగాలని కోరుతున్నారు. వారి పార్టీ వారిని, అధికారులను, అందరిని అభివృద్ధి చాలా స్పీడ్‌గా జరగాలని కోరుతున్నాను. ఏ కార్యక్రమం అయినా ఇన్‌టైమ్‌లో పూర్తి చేయాలని పదే పదే చెబుతున్నారు. హైటెక్ ముఖ్యమంత్రి అని భారత దేశంలోనే ఆయనకు పేరు వచ్చింది. నాకు చాలా సంతోషం. ఇది 1997-98 కి సంబంధించిన స్కీము. 1998-99 ఆర్థిక సంవత్సరంలో ఉన్నాము. 1997-98కి సంబంధించిన రూ. 50 లక్షలలో రూ. 25 లక్షలు హౌసింగుకు క్లియర్ చేయాలని ముఖ్యమంత్రిగారికి కోరుతున్నాను. The Government Order has not been issued even after one year. మీరు ఈ మధ్య యూనిట్ కాస్టు పెంచారు. 1998కు సంబంధించి ఫైలు క్లియర్ చేయకుండా, రూ. 25 లక్షలు ఎసిడిపి ప్రోగ్రామ్ క్రింది రిలీజ్ చేయక పోవడం గమనించమని కోరుతున్నాను. దీని గురించి మీరు ఇక్కడ ఉన్నప్పుడు కూడా అడిగాము. అందరికి, మీరు శాంక్షన్ చేస్తారని ఎంతో ఆశ ఉన్నది. ప్రతి సంవత్సరం రూ.50 లక్షలు ఇస్తే బాగుంటుంది.

(అధికార పార్టీ నుండి నవ్వులు)

You have gone on record. I have to correct myself and straighten the records. మేము అయితే నిండు మనుస్సుతో అడుగుతున్నాము· ప్రతి సంవత్సరం ఎమ్·పి·లకు ఎలా ఇస్తున్నారో, మేము వచ్చినప్పుడు అలా ఇస్తామని చెప్పారు· ఇప్పుడు మీరు వెనుకకు పోతే ఎలా? You have gone on record. 1997–98 సంవత్సరానికి సంబంధించినవి త్వరగా రిలీజ్ చేయండి· దానికి ఏ విధమైన గైడ్‌లైన్సు ఫార్మ్ చేయలేదని ఆన్సర్ ఇచ్చారు· మనం 1998–99 సంవత్సరంలో ఉన్నాము ఈ సంవత్సరం ఏమైనా ఇస్తారా? సబ్సిడీ రిస్ట్రిక్షన్స్ లేకుండా త్వరగా ఇస్తారా? అశోక్‌గారు చెప్పారు· ఎందుకంటే మీ ద్వారా I have to correct myself and straighten the records. సర్, 666 ఇళ్ళు అందరికి ఇచ్చాము· తరవాత నెక్స్ట్ టైమ్ వచ్చినప్పుడు ఈ సబ్సిడీ పోర్షన్ కాకుండా, ఈ పన్నెండు వేల రూపాయల చొప్పున పెంచి, 166 ఇళ్ళు ఇచ్చారు· రూ· 25 లక్షలు సబ్సిడీ పోర్షన్ ఇచ్చిన తరువాత, త్వరగా గైడ్‌లైన్స్ ఇస్తారా, లేదా? ఇప్పుడు ఈ రూ· 25 లక్షలు డెవలప్‌మెంట్ కోసం ఇయర్ మార్క్ చేసి పెట్టారు· దానికి సంబంధించి గ్రామాలలో రూ· 50 వేలకు, రూ· లక్షలకు నామినేషన్సు లేకుండా, టెండర్సు పిలిస్తే చాలా టైమ పడుతుంది· ఈ సమయాన్ని వృథా
11·00 ఉ· చేయకుండా ఏసిడిపి నుండి ఎవరయితే ఇస్తారో వారి కార్యక్రమాలు పరిపూర్తి చేయడానికి ఆలోచన చేస్తారా? ముఖ్యమంత్రిగారు రాబోయే సంవత్సరంలో, మళ్లీ ఎన్నికలు వచ్చేలోపు దయచేసి ఇది ఏమయినా ఇస్తారా? ఇవి మనవి చేయాలని కోరుతున్నాను·

శ్రీ పి· అశోక్‌గజపతిరాజు:– ఇప్పటికి మూడు సార్లు ఎసిడిపి మన రాష్ట్రంలో ఇవ్వడం జరిగింది· 9వ శాసనసభలో ఒకసారి ···

(అంతరాయం)

ఇలా మధ్యలో వారంతా మాట్లాడడం పద్ధతా? మన ఆంధ్రప్రదేశ్‌లో ఏసిడిపి మూడు సార్లు అయ్యింది·

(అంతరాయం)

శ్రీ పి· రామస్వామి:– రెండుసార్లు మాత్రమే·

శ్రీ పి· అశోక్‌గజపతిరాజు:– కావాలంటే తేదీలతోసహా నేను ఇస్తాను·

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– తెలుగుదేశం ప్రభుత్వం వచ్చినప్పటి నుండి చెప్పమనండి·

(Interruptions)

Sri P. Ashok Gajapathi Raju:- What is this? Let me reply. Sir, I am fully capable of answering every point that was

raised by Sri Gade Venkat Reddy garu. Till now, three times the funds of A.C.D.P., were allotted in the State of Andhra Pradesh. During the tenure of IX Assembly it was allotted only once. During the tenure of X Assembly it has already been allotted twice. The scheme does not envisage right from its beginning. I have mentioned it very clearly so that all Members can understand. Depending upon the State financial position the fourth allotment will be made. It depends totally on the finances of the State.

In regard to the housing, initially, it went back because of the elections and the model code of conduct came into being. Therefore, the Government Order could not be given at that particular point of time. Subsequently, the unit rate and the subsidy were revised. Therefore, it became a problem. At present all the hurdles were cleared and now those orders can be given and houses can be grounded.

The State Government is planning to build three lakh houses in the rural sector and one lakh houses in the urban sector. With regard to the tenders there is a procedure, i.e. all the Government works are to be tendered. In case they are not being tendered, we have to give guidelines for harnessing the services of self-help groups since they are small works. I think the self-help groups ought to be encouraged and works ought to be done in certain standards.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఇళ్ల విషయంలో ఏ నిర్ణయానికి వచ్చారు? ఇప్పటికి అన్ని ప్రొసీజర్స్ పూర్తి అయినాయి. నియోజకవర్గ అభివృద్ధి క్రింద ఎన్ని ఇళ్ళు ఇస్తారు? ఇక క్రీడా వస్తువుల గురించి అన్నారు. కొన్ని యువజన సంఘాల నుండి ఈ క్రీడా వస్తువులను కొని ఇస్తారా అని అడగడం జరుగుతోంది. ఆ విషయం చెప్పమనండి. కమ్యూనిటీ హాల్స్ విషయంలో ఎస్.సి., ఎస్.టి.లకు కేటాయించవచ్చునా?

శ్రీ పి. అశోక్ గజపతిరాజు:- నియోజకవర్గానికి ఎన్ని ఇళ్ళు అని అన్నారు. క్యాలికులేట్ చేయవచ్చు. ఒక్కొక్కదానికి ఒక్కో విధంగా ఉంటుంది. పార్శ్లీ అర్బన్ పార్శ్లీ రూరల్ అంటే ఒక విధంగా ఉంటుంది. రూరల్ ఒక్కటే అంటే ఒక విధంగా వస్తుంది. It is a mathematical feet. క్యాలికులేట్ చేయవచ్చునని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. ఇది పెద్ద సమస్య కాదు. క్రీడా వస్తువుల గురించి అడిగారు. స్పోర్ట్స్

ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కి పర్మిషన్ ఉంది. The concept is to generate wealth and generate activity. I do not think that sports material will come in that line. నోఎర్బ్లీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉందని మనవిచేస్తున్నాను. కమ్యూనిటీ హాల్స్‌ని నిషేధించాము. ఎందుకంటే వాస్తవంగా వాటి యుటిలిటీ సక్రమంగా లేదు కాబట్టి నిషేధించాము. గౌరవసభ్యులు అడుగుతున్నారు కాబట్టి, ఆ యుటిలిటీని బట్టి వారి రిక్వెస్ట్‌ని బట్టి అది మళ్ళీ రీకన్సిడర్ చేస్తామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ పి. రామయ్య:- కమ్యూనిటీ హాల్స్ యుటిలిటీ లేదన్నది సత్యదూరమయిన మాట. ఇవ్వము అంటే ఇవ్వము అని చెప్పమనండి. కమ్యూనిటీ హాల్స్‌ని వినియోగించు కోవడం జరుగుతోంది ....

శ్రీ పి. అశోక్ గజపతిరాజు:- వాటి వాడకం తక్కువగా ఉంది. ఆ విధంగా మా సర్వేలో తేలింది. కాబట్టి అది మేము డిలీట్ చేసాము. యుటిలిటీ అనుకొన్న విధంగా రాలేదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

Mr. Speaker: There is a demand for the community halls. There is no doubt about that.

11.10 ఉ. శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, హైదరాబాదు సిటీకి ఒక ప్రత్యేకత ఉంది. హౌజింగ్ స్కీమ్స్‌కి 20 లక్షల రూపాయలు ఖర్చు పెట్టలేమని మేము పదే పదే డిస్ట్రిక్ట్ డెవలప్‌మెంట్ రెవ్యూ కమిటీలో చెప్పాము. రూ. 25 లక్షలకు మాత్రమే మాకు కొన్ని వర్క్స్‌కి శాంక్షన్ చేస్తారు. హౌజింగ్ స్కీమ్స్‌కి రూ. 25 లక్షలకు ఉత్తర్వు జారీ చేయమంటే జాప్యం చేస్తున్నారు. ప్రతిసారి ఆరు నెలలకు సంవత్సరానికి ఒకసారి పోరాటం చేస్తూనే ఉన్నాము. ముఖ్యమంత్రిని రిక్వెస్ట్ చేస్తున్నాము. ఇందుకుగాను ఎగ్జెంప్షన్ గత రెండుసార్లు కోరాము. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చింది. తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చింది. ఈ సంవత్సరం ఆ అనుమతి మాకు దొరకలేదు. అందుకుగాను అనుమతి ఇవ్వాలని కోరుతున్నాము. ఈ కమ్యూనిటీ హాల్ ప్రొవిజన్ గురించి అన్నారు. ఉర్దూ భవన్‌కి అనుమతి ఇస్తూ ఉంటే కమ్యూనిటీ హాల్‌కి అనుమతి ఎందుకు ఇవ్వడం లేదు. కమ్యూనిటీ హాల్స్‌కి అనుమతి ఇచ్చినట్లయితే, స్లమ్ ఏరియాల్లో, బడుగువర్గాల కాలనీలలో వీటిని మంచిగా వినియోగించుకునే అవకాశం ఉంది. అలా వినియోగించు కుంటున్నారు. దీనికి లైబ్రరీగానో, రీడింగ్ రూమ్‌గానో, కుట్టుమిషన్ సెంటర్‌గానో వాడు కుంటున్నారు. కాబట్టి ఈ కమ్యూనిటీ హాల్స్‌కి అనుమతి ఇవ్వాలి అని కోరుతున్నాను.

ప్రతి సంవత్సరం ఇచ్చే బడ్జెట్ అంటే 1994-95, 95-96, 96-97, 97-98 సంవత్సరానికి రూ. 50.00 లక్షల చొప్పున ఇవ్వవలసినది రెండుసార్లు మాత్రమే ఇచ్చారు. ఇంకా రెండుసార్లు విడుదల చేయలేదు. దయచేసి ఆ కోటి రూపాయలను త్వరగా విడుదల చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందా? ఈనాడు కేంద్ర ప్రభుత్వం

ఇచ్చే కోటి రూపాయలు యం.పి.లకు ఖర్చు పెట్టే అధికారం ఇచ్చారు. ఉత్తర్వులు జారీ చేశారు. కలెక్టర్లకు, వివిధ డిపార్ట్మెంట్స్‌కి జారీ చేయడం జరిగింది. అదేవిధంగా కోటి రూపాయలు ఇక్కడ ఎప్పుడు విడుదల చేస్తారో చెప్పమనండి.

శ్రీ పి. అశోక గజపతిరాజు:- నేను ఇప్పటికే చెబుతున్నాను. ప్యూర్‌లీ అర్బన్ ఏరియాస్‌లో రూ. 25 లక్షలు ఇతర డెవలప్‌మెంట్ వర్క్స్, అదర్‌దెన్ హౌసింగ్‌కి తీసుకునే అనుమతి ప్రభుత్వం ఇచ్చింది. అయితే ఆర్డర్ ఇవ్వలేదు. ఎందుకు ఇవ్వలేదని అంటే, అర్బన్ ఏరియాస్‌లో కూడా పేదవారు ఉన్నారు. వారికి కూడా ఇళ్ళు అవసరం. హౌసెస్ కావాలి. దానికి ఏ కోశానా వీలుకాకపోతేనే ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు తీసుకోవాలనే ఉద్దేశ్యంతో ఇవ్వలేదు. బద్దం బాల్‌రెడ్డిగారు సంవత్సరానికి ఇచ్చే బడ్జెట్ గురించి చెప్పారు. సంవత్సరానికి ఇవ్వాలన్నారు. బాగానే ఉంది. కాని వారి ఆ ప్రకటనతో నేన ఏకీభవించడం లేదు. ఎప్పుడు నిధులు ఉంటే అప్పుడు ఇంకొక ఫేస్ నుండి తీసుకోవడానికి మాకు అభ్యంతరం లేదు. కమ్యునిటీ హాల్స్ గురించి అడిగారు. ఇంతకుముందే చెప్పినాను. కమ్యునిటీ హాల్స్‌లో యుటిలిటి అనుకున్న విధంగా రాలేదు. అందుకోసం నిషేధించడం జరిగింది. ఇప్పుడు వారు రిక్వెస్ట్ చేస్తున్నారు కాబట్టి ఆ యుటిలిటి ఒక ప్రక్కన పెట్టి, గౌరవసభ్యుల రిక్వెస్ట్ ఇంకొక ప్రక్కన పెట్టుకొని ఎగ్జామిన్ చేసి కన్సిడర్ చేస్తామని తమరి ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ డి. శివరామరాజు (కందుకూరు):- మంత్రిగారు మాట్లాడుతూ కమ్యూనిటీ హాల్స్ వాడకం డౌట్‌ఫుల్‌గా ఉందని అన్నారు. కాబట్టి ఎగ్జామిన్ చేసిన తరువాత కన్సిడర్ చేస్తామని అంటున్నారు. కమ్యూనిటి హాల్స్ ఎస్.సి.లకు మాత్రం సోషల్ వెల్ఫేర్ డిపార్ట్ మెంట్ ద్వారా ప్రొవిజన్ ఉంది. బి.సి.లకు ఆ ప్రొవిజన్ లేదు. అందుకు బడ్జెట్ అలొకేషన్ లేదు. కాని కమ్యూనిటీహాల్స్ ఉపయోగపడుతున్నాయని మనవిచేస్తున్నాను. అంతేగాక మహిళా మండలులుగా కన్సిడర్ చేయాలి. ఆ ప్రొవిజన్ ఉంటే ఓ 4 బిల్డింగ్స్ కడతాము. నా ఉద్దేశ్యం ప్రకారం హౌసింగ్ సెపరేట్‌గా ఇస్తున్నారు. ఇందులో లింకప్ చేయడం మంచిది కాదు. హౌసింగ్ సెపరేట్‌గా పెట్టమనండి. కమ్యూనిటి హాల్స్, ఇతర బిల్డింగ్స్ కట్టడానికి ప్రొవిజన్స్ కల్పించవలసిందిగా తమ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి :- దీని గురించి ఫైనాన్స్ మినిస్టర్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరమూ రెగ్యులర్ స్కీమ్ క్రింద ఇవ్వము, ఇప్పుడు మా వద్ద డబ్బు లేదు. ఉంటే ఇస్తామన్నారు. కేంద్రంలో పార్లమెంట్ మెంబర్స్‌కి ప్రతి సంవత్సరం సకాలంలో ఇస్తున్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా ఏసిడిపి ఫండ్స్ ఎం.ఎల్.ఏ.లకు ఇవ్వాలి. యాన్యువల్‌గా ఇవ్వాలి. ముఖ్యంగా ఈ ప్రతిపక్ష శాసనసభ్యులు ఉన్న నియోజక వర్గాలలో అంటే మేము ఎదుర్కొంటున్న ఇబ్బందులను వారు దృష్టిలో పెట్టుకోవాలి. ఇళ్ళ డబ్బు పెంచితే, ఇళ్ళ కోటా తగ్గుతుంది. ముఖ్యమంత్రి కోటా క్రింద, మంత్రుల కోటా క్రింద ఇళ్ళ కట్టిస్తున్నారు. నియోజకవర్గ ప్రజలు మమ్మలను నిలదీసి అడుగుతున్నారు శాసనసభ్యులను బాధ్యులుగా చేస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయిస్తున్నదానికి శాసనసభ్యులకు ప్రొటోకాల్ పాటించడం లేదు. దాని మీద అడుగుతున్నాను. మాకు ఇళ్ళ కోటా పెంచవలసిందిగా కూడా కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఇంతకుముందు చెప్పారు. ఏవయితే పాతవి ఉన్నాయో, అవన్నీ కమ్ప్లీట్ చేయడానికి సిద్ధంగా ఉన్నాము. అర్బన్ ఏరియాస్‌లో హౌసింగ్ ఎక్కువగా తీసుకోలేదు కాబట్టి అర్బన్ ఏరియాస్‌లో ఎగ్జెక్ట్మెంట్ చేశాము. అర్బన్ ఏరియాస్‌లో ఒక లక్ష ఇళ్ళు తీసుకోవాలని అనుకున్నాము. డబ్బులు ఎక్కువగా పెట్టాము. సబ్సిడి ఇస్తున్నాము. కాబట్టి రాబోయే రోజులలో అర్బన్, రూరల్ అని కాకుండా అన్నీ చేస్తాము. అందరూ ఎం.ఎల్.ఏ.లకు కావాలనే ఆశ ఉంటుంది. మొత్తం మీద ఇవ్వండి, బ్రహ్మాండంగా ఉంటుందని అంటున్నారు. పిండికొద్దీ రొట్టె. డబ్బుల చూసుకోవాలి. ఇప్పటికే వరల్డ్ బ్యాంక్ నుండి వచ్చిన డబ్బులకు మ్యాచింగ్ ప్రాబ్లమ్స్ ఉన్నాయి. ఇవన్నీ ప్రయత్నం చేస్తున్నాము. ఏ మాత్రం అవకాశం ఉన్నా ఇవ్వడానికి ప్రయత్నం చేస్తాము. ఇది కమిట్‌మెంట్ మాత్రం కాదని గుర్తుపెట్టుకోవాలి.

శ్రీ కె. సుబ్బరాజు (విజయవాడ - పశ్చిమ):- ఈ ఏసిడిపికి సంబంధించినంతవరకూ ప్రధానంగా అర్బన్ ఏరియాస్‌కి సంబంధించి గౌరవసభ్యులు చెబుతున్నారు. 1995 సంవత్సరం ఏసిడిపికి సంబంధించి హైదరాబాదు నగరంలో అమలు చేసిన పద్ధతిలో మా నియోజకవర్గంలో హౌజింగ్ లేదు, కాబట్టి డబ్బులన్నీ ఇవ్వమని చెబితే, ఇస్తామని హౌస్‌లో చెప్పారు. మేము ఇంతకుముందే మా కమిటీలో రెజల్యూషన్ పాస్ చేసి ఇతర ఆల్టర్‌నేటివ్ వర్క్స్ ప్రపోజ్ చేసి పంపించాము. ప్రభుత్వం నుండి క్లియరెన్స్ రావడం లేదు. హైదరాబాదుతోబాటు మిగిలిన అర్బన్ ఏరియాల్లో వినియోగించవని 1995 సంవత్సరం డబ్బు డెవలప్‌మెంట్ యాక్టివిటీస్‌కి ఇస్తారా? తరువాత ఈ స్కూల్ బిల్డింగ్స్ కమ్యూనిటి హాల్స్, మహిళా మండలులు, బస్సు షెల్టర్స్ తీసివేశారు, ఇతర స్కీమ్స్ ఉన్నాయి కాబట్టి ఇవి తీసివేశామని మంత్రిగారు అన్నారు. వారు చెప్పిన స్కీమ్స్, ప్రాజెక్ట్స్ మా అర్బన్ ఏరియాస్‌లో ఒక్కటి కూడా లేవు. కాబట్టి ఈ తీసివేసిన బస్సు షెల్టర్స్, కమ్యూనిటి హాల్స్, స్కూల్ బిల్డింగ్స్ అన్నీ కూడా ఇవ్వడానికి కావలసిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. చివరగా గౌరవ మంత్రిగారు ఒక విషయం చెప్పారు. ఈ శాసనసభలో మూడుసార్లు ఇచ్చామని అన్నారు. టెక్నికల్‌గా చెప్పారు. అది వాస్తవం. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం 1989లో వచ్చిన తరువాత 1992లో ఇచ్చింది. అంటే చివరి టైమ్‌లో ఇచ్చింది. కాబట్టి వారు ఒక్కసారే ఇవ్వగలిగారు. వారు ఒక్కసారి ఇచ్చారు కాబట్టి మేము అలా అనే ఆలోచన సరయినది కాదు. ప్రతి ఏటా పార్లమెంట్ మెంబర్స్‌కి ఏ విధంగా ఇస్తున్నారో, రూ. 50.00 లక్షలు హౌజింగ్‌తో నిమిత్తం లేకుండా అలాగే రూ. 50.00 లక్షలు డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్ చేయడం కోసం ఇవ్వడానికి ఏమయినా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

Sri P. Ashok Gajapathi Raju:- If you are precise as to what exactly you require then it becomes easier for me to reply to it. If there is some angle, it becomes easy for me to reply.

శ్రీ డి. నాగేందర్:- ఆర్థిక శాఖామాత్యులు మాట్లాడుతూ, మొత్తం మీద మూడు సార్లు కాన్స్టిట్యుయెన్సీ డెవలప్‌మెంట్ ఫండ్ ఇచ్చామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే ఈ ఫండ్ ఇవ్వడం జరిగింది. అంటే అప్పుడే ఇది ఇంట్రొడ్యూస్ అయింది. మీరు ఒకసారి ఇచ్చారు, మేము రెండుసార్లు ఇచ్చాము అని అనడం మంచిది కాదు. నియోజకవర్గం అందారికి ఉంటుంది. అందరిది. ఇంట్రెస్ట్ ఆఫ్ ది పబ్లిక్ మేము అడుగుతున్నాము. వారు ఇచ్చిన డబ్బుని దుర్వినియోగం చేయడానికి లేదు. ఈ కాన్స్టిట్యుయన్సీ డెవలప్‌మెంట్ ఫండ్ గురించి ముఖ్యమంత్రి చెప్పారు. వారు ఇప్పుడు మాట్లాడుతున్నారు. ప్రత్యేకంగా అర్బన్ ఏరియాలో హైదరాబాదు సిటీలో ఒక లక్ష ఇళ్లు కడతామని అన్నారు. ఇది కమిట్‌మెంట్ కాదు అంటే ఎలా? డబ్బు ఇవ్వడం అనేది కమిట్‌మెంట్ కాదా లేక హౌజెస్ కట్టేవి కమిట్‌మెంట్ కాదు?

(అంతరాయం)

ఈ ఫండ్ ఒకసారి కాంగ్రెస్ వారు ఇచ్చారు, మేము రెండుసార్లు ఇచ్చామని వారు అన్నారు. ఇందులో కమిట్‌మెంట్స్ ఎన్ని ఉన్నాయి? చిన్న సమస్యను తమ దృష్టికి తీసుకు రాదలచాను. ఇక్కడ ఉన్న చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్, ఇతర డిపార్ట్‌మెంట్స్‌లో కాన్స్టిట్యుయన్సీ డెవలప్‌మెంట్ మీటింగ్ పెట్టి అమౌంట్ ఇస్తామన్నాము. వారిరువురికి సమన్వయం లేదు. వారికి కోఆర్డినేషన్ లేక మేము ఇచ్చిన డబ్బులు ఇంతవరకూ గ్రౌండ్ కాలేదు.

(Mr. Deputy Speaker in the Chair)

11.20 ఉ. ఇక్కడ సిటీలో ఉన్న ఎం.ఎల్.ఏ.లను అడగండి. నేను ఫ్యాక్ట్స్ చెబుతున్నాను. మేము డబ్బిచ్చి కూడా 6 నెలలో, సంవత్సరమో అవుతోంది. ఇంతవరకు ఆ వర్క్ గ్రౌండ్ కాలేదు. దానిని కూడా ఆలోచించాలి. మీరిచ్చిన డబ్బుతో పనులు గ్రౌండ్ కాకపోవడమే కాకుండా కేంద్ర ప్రభుత్వం వారు ఎం.పి.లకు ఇచ్చిన ఫండ్స్ కోటి రూపాయలతో కూడా పనులు ఇప్పటి వరకు గ్రౌండ్ కాలేదు. అంత డబ్బు రిటర్న్ చేయడం జరిగింది. ప్రత్యేకంగా ముఖ్యమంత్రిగారు పదే పదే చెబుతున్నారు. ఎన్నో సందర్భాలలో చెప్పారు. నాకు నమ్మకం ఉంది. నేను ముఖ్యమంత్రిగారిని కోరేది ఎక్కడైతే లక్ష ఇళ్లు కట్టిస్తామని, కంప్లీట్ చేస్తామని అన్నారో, అక్కడ మీ కమిట్‌మెంట్ ప్రకారం పూర్తి చేయడానికి ఎంత సమయం తీసుకుంటారు.

**Sri P. Ashok Gajapathi Raju:-** It would mean an element of repetition. There are schemes even in urban areas, particularly under the A.P. Economic Restructuring Programme for school buildings. Sir, housing in urban areas is essential. It is not as if urban areas are populated with wealthy people middle class and upper middle class people. There are poor people also. So, our effort is to see that housing activity

is also conducted in the urban areas. అయితే అర్బన్ ఏరియాలో డెఫిసిట్ ఆఫ్ ల్యాండ్ ఉంటుంది. అందుకోసం చాలా వీక్లీ హౌసింగ్ జరగలేకపోతున్నది. That is why, we should not put M.L.As. or urban areas in a disadvantagious position. We are giving conversions depending on the need. But this is not a blanket order. Amounts also have been released. Rs. 7,375 lakhs have been released under the ACDP for the third phase. Out of this amount, only Rs. 68.78 lakhs has been utilised leaving a balance of Rs. 7306.22 lakhs. So, this is not as if money is not being given. As and when, the works get completed, the Government will continue to pay the bills. Then Sir, Sri D. Nagender has talked about C.P.O. or something. I could not clearly understand what the Hon'ble Member had said. Then the unusual thing the Hon'ble Member is talking about is discipline. You are aware of the fact that as to who is disciplined and who is indisciplined.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఎస్.ఎన్.క్యూ నెం. 7847-ఎస్. మినిస్టర్ ఫర్ స్కూల్ ఎడ్యుకేషన్.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ (డోర్నకల్):- సర్ నాకు ఒక అవకాశం ఇవ్వండి.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- చాలామందికి ఛాన్స్ ఇచ్చాను. ఇంక ఇదేనా? ఎస్.ఎన్.క్యూ తీసుకోవాలి. కూర్చోండి. ఇక ఎవరికీ ఇచ్చేది లేదు.

(శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ తమకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వనందుకు నిరసనగా స్పీకర్ పోడియం వద్దకు వెళ్ళారు)

మీరు మినిస్టర్‌గారి వద్దకు వెళ్ళి అడగండి. మళ్ళీ జీరో అవర్ ఉంది. మీరు సీనియర్ సభ్యులు. మీరు కూడా ఇలా చేస్తే ఎలా? వెళ్ళి కూర్చోండి. చాలా మందికి అవకాశం ఇచ్చాను. ప్లీజ్ టేక్ యువర్ సీట్. మినిస్టర్‌గారికి రిప్రజెంటేషన్ ఇవ్వండి. మీకిస్తే మళ్ళీ అందరూ అడుగుతారు. కూర్చోండి.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- ఎవరూ చెప్పని విషయం చెబుతాను సర్. ఎవరూ అడగని ప్రశ్న నేను వేస్తాను. ప్లీజ్ నాకు అవకాశం ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– నో. ఇక ఇవ్వను. అందరూ అడుగుతారు. మీర ఒక్కరే కాదు. ఎంతోమందికి అవకాశం ఇచ్చాను. టైం వేస్ట్ చేయకండి. ఇవ్వాళ లాస్ట్ డే. ఏదయినా ఉంటే రిప్రజెంటేషన్ ఉంటే ఇవ్వండి. ఎంతసేపు మాట్లాడతారు. పోడియం వద్ద ఎందుకు? వెళ్ళండి. ప్లీజ్ వెళ్ళి కూర్చోండి. మీరు అర్థం చేసుకోవాలి. ఇంకా మిగతా బిజినెస్ చేయాలి. అవసరం లేదు వెళ్ళి కూర్చోండి.

శ్రీ గాదె వెంకటరెడ్డి:– వన్ సబ్మిషన్ సర్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ప్లీజ్ అవసరం లేదు. ప్రభాకర్‌గారు మాట్లాడండి. ప్లీజ్ వెంకటరెడ్డిగారు నేను రిక్వెస్ట్ చేస్తున్నాను. కూర్చోండి. రెడ్యానాయక్‌గారు వెళ్ళి కూర్చోండి. ఇక ఎవరికీ అవకాశం ఇవ్వను.

(శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ తమ స్థానం వద్దకు వెళ్ళి కూర్చున్నారు)

7847–ఎస్–శ్రీ కె. సుబ్బరాజు:– గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) రాష్ట్రంలో ఉపాధ్యాయుల పదవుల భర్తీకోసం జిల్లా ఎంపిక సంఘాలు ఆరంభించిన ఎంపిక విధానంలో అవరోధాలు తల ఎత్తిన విషయం వాస్తవమేనా;

(ఆ) జిల్లా ఎంపిక సంఘాల ద్వారా ఉపాధ్యాయులను ఎంపిక చేసే విధానాన్ని మునిసిపాలిటీలు, మునిసిపల్ కార్పొరేషనులు వ్యతిరేకిస్తున్న మాట కూడా నిజమేనా;

(ఇ) అయితే, ఈ విషయమై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

సెకండరీ విద్యాశాఖ మంత్రి (శ్రీ కె.ఇ. ప్రభాకర్‌రావు):– (అ) లేదండి. కడప, వరంగల్లు, నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాలలో ఫలితాల ప్రకటనను నిలిపివేస్తూ ఆంధ్ర ప్రదేశ్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునలు నుండి స్టే ఉత్తర్వులను పొందడమయింది. ఆ తరువాత, నల్గొండ, వరంగల్లు, మహబూబ్‌నగర్ జిల్లాలకు సంబంధించి స్టే ఉత్తర్వులను ఎత్తివేయడమయింది. కడప జిల్లాకు సంబంధించి, గౌరవ ఎ.పి.ఎ.టి. పునః విచారణ కోసం ఉత్తర్వు చేసింది. ఆ విషయం పరిశీలనలో వుంది. అవకతవకలు, అక్రమాలు జరిగాయన్న కొన్ని ఆరోపణలపై అనంతపురం జిల్లాలో, 19/20–4–98 తేదీన నిర్వహించిన పరీక్షలను రద్దు చేసి, 11–7–98, 12–7–1998 తేదీలలో తిరిగి పరీక్షలను నిర్వహించడమయింది. పేపర్లను దిద్దే పని కొనసాగుతున్నది.

(ఆ) లేదండి.

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ కె. సుబ్బరాజు:- అధ్యక్షా, ప్రధానమైన సమస్య. రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగ ఉపాధ్యాయులు ఉపాధ్యాయ పోస్టుల కోసం ఎదురు చూస్తున్న వారు గత 4 నెలల నుంచి ఆందోళన చెందుతున్నారు. ఈ డి ఎస్.సి. ఉపాధ్యాయుల ఎంపిక సంబంధించి నంత వరకు గౌరవ మంత్రివర్యుల ఇచ్చిన సమాధానం సంతృప్తికరంగా లేదు.

(ఇంటరప్షన్ బై శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్)

ఈనాడు రాష్ట్రవ్యాప్తంగా అనేక జిల్లాలలో జరుగుతున్న అవకతవకల కారణంగా పరీక్షా పత్రాలు వెల్లడయ్యే పరిస్థితిలో ఇవన్నీ రద్దు చేయబడి ఉపాధ్యాయ పోస్టులు వేల సంఖ్యలో కంప్లీట్ కాకుండా చాలా ఆందోళనకర పరిస్థితి ఉంది.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- సర్, నేను ప్రొటెస్టు తెలియజేస్తాను.

శ్రీ గాదె వెంకట రెడ్డి:- వారు తమ ప్రొటెస్టును తెలియజేస్తామంటున్నారు. అవకాశం ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- వాకౌట్ చేస్తే చేయండి. మళ్లీ ప్రొటెస్ట్ ఎందుకు? అవసరం లేదు.

శ్రీ కె. సుబ్బరాజు:- ఈ రాష్ట్రంలో ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయని కారణంగా గత సంవత్సరం వచ్చిన 10వ తరగతి పరీక్షా ఫలితాలు చూస్తే దాదాపు 129 స్కూల్స్‌లో జీరో రిజల్ట్స్ వచ్చాయి.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- సర్ నాకు అవకాశం ఇవ్వండి.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- ఆయన ప్రొటెస్ట్ తెలియజేస్తానంటున్నారు. చేయనివ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఆయన మీ పార్టీ మెంబర్. నిన్న ఒకరు చేశారు. ఇవ్వాళ ఇంకొకరు. రోజుకు ఒకరు చేస్తారా? ప్రొటెస్ట్.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- నేను పర్సనల్‌గా ప్రొటెస్ట్ తెలియజేస్తాను.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, what is this protest? They can never protest individually. If the whole Party protests, it is a different matter, otherwise, everybody will start protesting and no work will be done. Sir, it is a new convention that Sri Gade Venkata Reddy garu is trying to protest.

11.30 ఉ. శ్రీ కె. సుబ్బరాజు:- అధ్యక్షా, పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ, ఎం.బి.బి.ఎస్. మొదలగు పరీక్షలకు సంబంధించిన ప్రశ్నాపత్రాల వెల్లడి తదితర కుంభకోణాలు జరిగిన విషయం అందరికి తెలుసు. అలాగే ఈ టీచర్ పోస్టుల భర్తీకి సంబంధించిన వ్రాతపరీక్షల్లో కూడా అనేక రకాలైన కుంభకోణాలు, అవకతవకలు జరగడం వలన ఇవాళ వేలాదిమంది ఉపాధ్యాయులుగా నియమించబడే వాళ్ళు ఆందోళన చెందవలసిన దురదృష్టకర పరిస్థితి ఉన్నవి. కర్నూలు జిల్లా మొత్తం ఉపాధ్యాయులు కావలసిన వాళ్ళందరు గత నెల రోజుల నుంచి ఆందోళనలు చేస్తున్నారు. అలాగే కరీంనగర్ జిల్లాలో కలెక్టరేట్‌ను దిగ్బంధం చేశారు. నిజాంబాద్ జిల్లా, ఆదిలాబాద్ జిల్లా అలాగే కోస్తా జిల్లాలోని అన్ని ప్రాంతాలలో కూడా డి.ఎస్.సి. పోస్టింగ్స్‌కు సంబంధించినంతవరకు చాలా ఆందోళనకరమైన పరిస్థితి ఉంది. దీనిమీద ఏ రకమైన నిర్ణయం తీసుకుంటారు? అలాగే వాళ్ళను రిక్రూట్ చేసుకోడానికి ఏ రకమైన చర్యలు తీసుకుంటారు? రెండవ విషయం ఈ మునిసిపాలిటీలకు సంబంధించిన ఉపాధ్యాయుల నియామకంలో ఎవ్వరయినా ఆక్షేపణ తెలియచేశారా అంటే లేదు, ఉత్పన్నం కాదని అన్నారు. నా దగ్గర వున్న సమాచారం ప్రకారం నెల్లూరు మునిసిపాలిటీ కమిటీ ఛైర్మన్ స్టే తీసుకువచ్చిన కారణంగా మొత్తం ఇబ్బందికరమైన పరిస్థితి వచ్చిందనేది వాస్తవమా, అవాస్తవమా అనేది ఒకటి. అలాగే స్థానిక సంస్థలకు వున్న హక్కును తీసివేసి ఇవాళ మునిసిపాలిటీలు, కార్పొరేషనులు ఏర్పాటు డి.ఎస్.సి. పేరుతో జరపడంవల్ల స్థానిక సంస్థల ప్రతిపత్తి దెబ్బతినే పరిస్థితి ఉన్నది. దీనిని ఏ రకంగా చేస్తున్నారు? విజయవాడ నగరపాలక సంస్థలకు సంబంధించి గత నాలుగు లేదా అయిదు సంవత్సరాలుగా దాదాపు 200 మంది ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ కాని కారణంగా గౌరవ ముఖ్యమంత్రిగారి దగ్గరకు అనేక పర్యాయాలు వెళ్ళిన సందర్భంలో వారు కూడా దయతో ఏర్పాటు చేస్తామనే పద్ధతుల్లో మాకు హామీ ఇచ్చారు. పోస్టులు మాకు కావలసిన అవసరం వున్నది చెబితే డి.ఎస్.సి. తరఫుననే ఏర్పాటు చేస్తామని చెప్పారు. కానీ దురదృష్టం ఏమిటంటే ఈ రోజు వరకు మా జిల్లా కలెక్టర్‌గారికి విజయవాడ నగర పాలక సంస్థ పోస్టుల భర్తీకి సంబంధించిన సమాచారం రాని కారణంగా మా జిల్లాలో జరిగిన సెలెక్షన్ కేవలం జిల్లా పరిషత్‌కు, ఇతర ప్రాంతాలకు సంబంధించినవి తప్ప అర్బన్ ఏరియా స్కూల్స్‌కు సంబంధించి ఏ రకమైన చర్యలు తీసుకోవడం లేదు. అర్బన్ ఏరియాలో మునిసిపల్ టీచర్ పోస్టులు ప్రధానంగా ఉర్దూలాంటి పోస్టులు గత 7 లేదా 8 సంవత్సరాలుగా భర్తీ కాని పరిస్థితి వున్నది. అందువలన దీనిమీద ఒక ఖచ్చితమైన నిర్ణయం తీసుకుని రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనపథంలో వున్న నిరుద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు తీర్చ డానికి ఈ వేలాది పోస్టులు భర్తీ చేయడానికి ఏ రకమైన చర్యలు తీసుకుంటున్నారు?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మేము తీసుకున్న నిర్ణయం విషయంలో గౌరవ సభ్యులంతా అప్రిషియేట్ చేస్తారని ఇంకా నేను అనుకుంటున్నాను డి.ఎస్.సి.కి సంబంధించి మొన్న కూడా ఓరల్ మార్కులు తగ్గించి రిటెన్‌కు వంద శాతం మార్కులు పెడదామనుకుంటే మరల లిటిగేషన్ వచ్చి ఎకడమిక్ ఇయర్ పోతుంది కాబట్టి ఆ 20 శాతం దానిలో కూడా చాలావరకు స్ట్రిక్ట్‌గా చేయమని ఆదేశాలు ఇచ్చాము. అనంతపురం ఇలా ఒకటి, రెండు జిల్లాల్లో కంప్లయింట్స్ వస్తే మరల రీ ఎగ్జామ్ పెట్టించి చేయించాము. ఈ రోజు

పోస్టింగ్స్ విషయంలో కూడా కౌన్సిలింగ్ పెట్టించి చాలావరకు గైడ్‌లైన్స్ అన్నీ ఫిక్స్ చేసి ఎక్కడా కూడా ఏ మాత్రం మిస్‌యూజ్ గాకుండా మెరిట్ ప్రకారం ఇవ్వమన్నాము. ఈ రోజు అధికారాలు మా దగ్గర వున్నవి తీసివేసి ట్రాన్స్‌పరెంట్‌గా వంద శాతం పెట్టాలని మేము ప్రయత్నం చేస్తూ వుంటే, ఇంకా అధికారాలు కావాలనో లేకపోతే ఎవరో అధికారాలు తీసు కుంటున్నారనేది వాస్తవం కాదు. ఈ రోజు ట్రాన్స్‌ఫర్స్ విషయంలో ఎవ్వరికి అధికారాలు లేవు. గైడ్‌లైన్స్ పెట్టి మార్కులు, వేకెన్సీలు ఇవన్నీ చూసుకుని వంద శాతం మెరిట్ మీద ఇస్తున్నాము. రెండు, మూడు జిల్లాల్లో చూసాను. అక్కడ కూడా టోటల్‌గా కౌన్సిలింగ్ చేయమని అంటే మరి కౌన్సిలింగ్ ఎందుకు ఫెయిల్ అయినదో నాకు అర్థం కావడం లేదు. అంటే మనం అంతా కూడా ఆ మాదిరిగా మ్యానిపులేట్ చేయడానికి సిద్ధపడుతున్నాము. అవి కూడా వాస్తవాలు అంటే విచారణ చేయిస్తాను. ఎవ్వరిని వదిలిపెట్టే పరిస్థితి లేదు. పోస్టింగ్స్ విషయంలో ఎక్కడయినా అవకతవకలు జరిగి వుంటే వాటిని సరిచేస్తున్నారని తెలియచేసు కుంటున్నాను. రిక్రూట్‌మెంట్ కూడా చాలావరకు అయిపోయింది. ఇప్పుడు వచ్చే అవకాశాలు కూడా లేవు. రాబోయే రోజులలో అన్ని స్కూల్స్‌లో కూడా విలేజ్ ఎడ్యుకేషన్ కమిటీలను వేస్తాము. పోయిన సంవత్సరం కానీ, ఈ సంవత్సరం కానీ సుమారు 70 వేలు, లేదా 80 వేల టీచర్ పోస్టులు భర్తీ చేయడం జరిగింది. ఈ రోజు ఎన్ని పోస్టులు వున్నాయో అన్నీ ఫిలప్ చేశాము. అదే మాదిరిగా ఇంకా ఏవన్నా వేకెన్సీలు వుంటే అవి మాత్రం ఫిలప్ చేస్తున్నాము. అడిషనల్‌గా టీచర్స్‌ను రిక్రూట్ చేసుకోవాలంటే విలేజ్ ఎడ్యు కేషన్ కమిటీకి కాంట్రాక్టు మీద తీసుకునే అధికారం ఇచ్చాము. ఆ డబ్బులు కూడా ప్రభుత్వం రీఎంబర్స్ చేస్తున్నది. ఆ విధంగా సిస్టం అంతా కూడా సెట్ చేస్తున్నాం. ఈ రోజు లిటరసీ విషయంలో చూస్తే కొన్ని వందల, వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నా మహిళలలో 32 శాతం లిటరసీ మాత్రమే వున్నది. అదే మాదిరిగా ఓవరాల్ జనరల్ చూస్తే ఆల్ ఇండియా యావరేజ్ 54 శాతం అయితే మన రాష్ట్రంలో 44 శాతం వున్నది కాబట్టి ఈ విషయంలో ఏ విధంగా ముందుకు తీసుకుపోవాలన్నది ఆలోచన చేయాలి తప్ప ఇంక టీచర్స్ రిక్రూట్‌మెంట్ లేదు. ఎంతమందిని కావాలంటే అంత మందిని టీచర్స్ మరియు స్టూడెంట్స్ రేషియో తీసుకుని కాంట్రాక్టు మీద తీసుకుంటామని తెలియచేసుకుంటున్నాను.

డా॥ డి.ఎల్. రవీంద్రారెడ్డి:— కడప డి.ఎస్.సి.లో చాలా అవకతవకలు జరిగాయి.

శ్రీ గాదె వెంకటరెడ్డి:— క్వశ్చన్ ఒకటి అయితే జవాబు ఒకటి చెబితే ఎలా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— సి.ఎం.గారు చాలా క్లియర్‌గా చెప్పారు. దీనికన్నా క్లియర్‌గా ఎవరు చెబుతారు?

శ్రీ టి. జీవన్‌రెడ్డి (జగిత్యాల):— అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు జిల్లా సెలక్షన్ కమిటీలో అవతవకలు జరగకుండా వుండడానికి ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని మనవిచేశారు. కడప, కర్నూల్, మహబూబ్‌నగర్, కరీంనగర్, విజయనగరం, ఇలా రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో అవకతవకలు జరిగినట్లు వారి దృష్టికి

వచ్చినట్లు స్వయంగా మంత్రిగారు తెల్లియచేశారు. ముఖ్యమంత్రిగారు జిల్లా సెలక్షన్ కమిటీలలో అవకతవకలు జరగకుండా వుండడం కొరకు స్వయంగా జిల్లా కలెక్టర్‌గారిని డిస్ట్రిక్టు సెలెక్షన్ కమిటీకి ఛైర్మన్‌గా నియామకం చేయడం జరిగింది. కానీ కరీంనగర్‌లో జరిగిన విషయం ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. కలెక్టర్‌గారే స్వయంగా నిర్వహించవలసిన మౌఖిక పరీక్షలకు సంబంధించి దాదాపు 15 రోజులు జరిగిన ఇంటర్వ్యూలలో కలెక్టర్‌గారు 8 దినాలు పాల్గొనలేదు. కేవలం డి.ఇ.ఓ. మరియు సి.ఇ.ఓ.కు మాత్రమే వదిలి వేయడంతో గత వారం దినాలుగా ఈ క్వాలిఫైయిడ్ టీచర్స్ కరీంనగర్ జిల్లా కలెక్టరేటును దిగ్బంధం చేయడమే గాకుండా వాల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ ఉత్తర్వుల ద్వారా ఎవ్వరయితే ఇంటర్వ్యూలకు హాజరు కావడం జరిగిందో వాళ్ళయొక్క ఫలితాలను ప్రకటించకూడదని కోర్టు ఉత్తర్వులు ఇచ్చినా దానికి భిన్నంగా ప్రకటించడం జరిగింది. అంతేకాదు లోకల్, నాన్ లోకల్ ఈ తెలంగాణా ప్రాంతంలో పెద్ద సమస్య. తెలంగాణా ప్రాంతం వెనుకబడి వున్న విషయం వారికి తెలియనిది కాదు. తెలంగాణా ప్రాంతం వారికి, బయట ప్రాంతాలకు వెళ్ళి ఉద్యోగాల విషయంలో దరఖాస్తులు పెట్టుకోవాలన్న ఆలోచన కానీ, ధైర్యం కానీ లేదు. ఉద్యోగాల విషయంలో 70 శాతం నుంచి 85 శాతం వరకు లోకల్ వాళ్ళకు రిజర్వ్ చేయబడ్డాయి. మిగతా పర్సంటేజీ ఓపన్ అని ఉత్తర్వులు వున్నాయి. కానీ ప్రభుత్వ ఉత్తర్వులకు భిన్నంగా జిల్లా సెలెక్షన్ కమిటీలో నాన్ లోకల్‌కు చెందవలసిన పోస్టులకంటే అధికంగా పోస్టులు కల్పించాలనే భావనతో కరీంనగర్ జిల్లాలో గత 8 రోజులనుంచి ఆందోళన చేస్తున్నారు. నేను తమద్వారా ముఖ్యమంత్రిగారిని కోరేది ఏమిటంటే ఇక్కడినుంచి ఒక ప్రిన్సిపల్ సెక్రటరీ, స్కూల్ ఎడ్యుకేషన్‌లో లేకపోతే కమీషనర్, స్కూల్ ఎడ్యుకేషన్‌లో కరీంనగర్ జిల్లాకు పంపించండి. ఈ క్వాలిఫైడ్ టీచర్స్‌లో వున్న ఆందోళనను ఉపసంహరింప చేయడంకొరకు వాళ్ళకు ఒక విశ్వాసాన్ని కల్పించండని ఎందుకు చెప్పవలసి వచ్చిందంటే స్వయంగా జిల్లా కలెక్టర్ ఇంటర్వ్యూలో పాల్గొనకుండా కేవలం డి.ఇ.ఓ.కు, సి.ఇ.ఓ.కు మాత్రమే వదిలి పెట్టడం జరిగినందున చెప్పవలసి వచ్చింది. సబ్జెక్టు ఎక్స్‌పర్ట్సును కూడా ఇంటర్వ్యూలో పాల్గొనే ఉత్తర్వులు అందులో వున్నాయి. కానీ సబ్జెక్టు కమిటీ ఎక్స్‌పర్ట్సు అందులో పాల్గొనే అవకాశాన్ని వారికి ఇవ్వలేదు. ఈ ఆందోళనను ఉపసంహరింపచేయాలి. క్వాలిఫైడ్ టీచర్స్‌లో విశ్వాసం కలుగజేయాలి. ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం స్టూడెంట్స్‌కు నిర్వహించే పరీక్షా పేపర్లు లీకేజీ అవుతున్నాయనేది వారికి తెలియనిది కాదు. ఇంటర్‌మీడియేట్ ఫస్టు యియర్ పరీక్షా

11.40 ఉ. ఫలితాలు ఇంతవరకు ప్రకటించలేదు. విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. మరొకవైపు క్వాలిఫైడ్ టీచర్స్ ఆందోళన చేస్తున్నారు. నిరుద్యోగ క్వాలిఫైడ్ టీచర్స్‌లో విశ్వాసం కలిగించడం కోసం స్కూల్ ఎడ్యుకేషన్‌లోని ఐ.ఎ.ఎస్. ఉన్నతాధికారులతో విచారణ జరిపించి న్యాయం చేయవలసిందిగా కోరుతున్నాను. అట్లా అవుతే వారు తమ ఉద్యమాన్ని ఉపసంహరించుకుంటారు. పొరబాట్లను సరిదిద్దడానికి తగు చర్యలు తీసుకోవలసిందిగా గౌరవ ముఖ్యమంత్రిని కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారిని జవాబు యివ్వవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మిగత్లా వారిని కూడా మాట్లాడనీయండి.

శ్రీ ఎన్ చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ఎగ్జామ్స్‌లో కూర్చున్న తరువాత ఎవరయితే పాస్ అయి సెలెక్ట్ అవుతున్నారో వారికి ఉద్యోగాలు వస్తున్నాయి· ఉద్యోగాలు రానివారందరూ గొడవ చేయడం నేర్చుకున్నారు· పరీక్షలు వ్రాయడం, క్వాలిఫైడ్ కాబట్టి ఉద్యోగాలు ఇవ్వడం ప్రభుత్వం యొక్క రెస్పాన్సిబిలిటీ అని చెప్పడం జరుగుతుంది· అవకతవకలు జరుగుతే సరిచేస్తాము· అంతే తప్ప పరీక్షలు వ్రాసి క్వాలిఫై అయినారు, వారికి ఉద్యోగాలు యివ్వండి అంటే అది జరగదు· ఆ రకంగా యిచ్చే సమస్యే లేదని చెబుతున్నాను· ఇంకా ఒకటి కూడా చెబుతున్నాను· ఎవరయితే క్వాలిఫైడ్ పేరు పెట్టు కున్నారో, అంతమాత్రాన ఉద్యోగాలు యివ్వడం ఈ ప్రభుత్వంలో జరగదు· మెరిట్‌కు కన్సిడరేషన్ యిస్తాము· కావాలంటే మళ్ళీ టెస్ట్ పెట్టి, యింటర్వ్యూస్ పెట్టి యిస్తాము· పరీక్ష వ్రాసి, అదే ర్కైట్ అంటే మాత్రం కుదరదు· మీరు చెబితే, దౌర్జన్యాలు చేస్తే దాన్ని స్టే చేయడానికి సిద్ధంగా వున్నాము·

శ్రీ టి· జీవన్‌రెడ్డి:- వెరిఫై చేయించండి·

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నో, ప్లీజ్ కూర్చోండి· ముఖ్యమంత్రిగారు చెప్పారు కదా· రాజేశ్వరరావుగారూ, మాట్లాడండి·

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- ఇది ఇంపార్టెంట్ యిస్యూ· అందరికీ అవకాశం యివ్వండి·

శ్రీ సిహెచ్· రాజేశ్వరరావు (సిరిసిల్ల):- గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పింది శ్రద్ధగా విన్నాము· క్వాలిటీ వుంటే తప్ప, మరొక విధంగా ఎవరి వత్తిడికి లొంగి సెలెక్షన్ చేసే అవసరం లేదు· వారి అభిప్రాయంతో ఏకీభవిస్తున్నాను· ఇదివరలో కొంతమందిని జిల్లా పరిషత్తులలో యింటర్వ్యూస్ చేసి, సెలెక్టు చేసి ఉద్యోగాల్లో పెట్టడం జరిగింది· వారికి కన్సాలిడేటెడ్ శాలరీస్ యివ్వడం జరుగుతోంది· పే స్కేల్స్ యివ్వడం లేదు· ఫిక్స్‌డ్ జీతం యిస్తున్నారు· అదనంగా తరువాత తీసుకున్న ఉపాధ్యాయులకు స్కేల్స్ యిస్తున్నారు· ఫిక్స్‌డ్ జీతం యిస్తున్న వారికి కూడా పే స్కేల్స్ యిస్తే సమస్య పరిష్కారం అవుతుంది· ఇది నేచురల్ జస్టిస్·

శ్రీ ఎన్ రాఘవరెడ్డి:- అధ్యక్షా····

శ్రీ టి· జీవన్‌రెడ్డి:- అధ్యక్షా, విచారణ జరపమని అంటున్నాము· దానికి ఒప్పుకోక పోతే ఎలా అధ్యక్షా·

(శ్రీ టి జీవన్‌రెడ్డి తన స్థానం వదలి ముందుకు వచ్చారు)

హైకోర్టు తీర్పుకు భిన్నంగా నియామకాలు జరిగాయి. విచారణ జరపడానికి ఎందుకు అభ్యంతరం?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— కూర్చోండి.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:— అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు సభను తప్పుదోవ పటిస్తున్నారు. అర్హులైన వారికి మాత్రమే ఉద్యోగాలు యివ్వాలని కోరుతున్నాము. పొరబాటు ఎక్కడ జరిగిందనేది తెలుసుకోవడం కోసం విచారణ కావాలని కోరుతున్నాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— ప్లీజ్, టేక్ యువర్ సీట్.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:— హైకోర్టు తీర్పుకు విరుద్ధంగా ఫలితాలు ప్రకటించారు. నాన్ లోకల్, లోకల్ యిస్యూలో కరీంనగర్ జిల్లాలోని నిరుద్యోగులకు అన్యాయం జరుగుతోంది. ముఖ్యమంత్రి ఏమి చెప్పారు? మేము సి.బి.ఐ. ఎంక్వయిరీ అడగడం లేదు. డిపార్ట్‌మెంట్ ఎంక్వయిరీ కోరుతున్నాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్.— కూర్చోండి. రాఘవరెడ్డిగారూ, మాట్లాడండి.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:— కూర్చోవడం ఏమి సర్. ముఖ్యమంత్రిగారు క్వాలిఫైడ్ టీచర్స్‌ను అవమానించే విధంగా మట్లాడారు. ఆ అన్యాయాన్ని ప్రతిఘటిస్తున్నాను. వారు చేసిన తప్పును కప్పిపుచ్చుకోవడం కోసం అలా చేస్తున్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— దయచేసి కూర్చోండి.

(శ్రీ టి. జీవన్‌రెడ్డి తన స్థానంలో కూర్చున్నారు)

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఒక విషయం సెలవిచ్చారు. డిస్ట్రిక్ట్ సెలెక్షన్ కమిటీ వారు బాగా తిన్నారనే పేరు వచ్చింది. అందువల్ల కొందరు కోర్టుకు పోవడం జరిగింది. ఓరల్ మార్క్స్ తీసివేసి పూర్తిగా రిటెన్ టెస్ట్ మీద ఆధారపడ వలసిందిగా కోరుతున్నాను. స్కూలు పరీక్షలకు రాష్ట్ర స్థాయిలో ప్రశ్న పత్రాలు ఎలా పంపుతారో, అదే విధంగా రాష్ట్ర స్థాయిలో పరీక్షా పత్రాలు ఏర్పాటు చేసి పంపి, కంప్యూటర్ ద్వారా ఫలితాలు తెలుస్తే ఈ విధంగా మ్యానిపులేషన్ జరగదు. ట్రాన్స్‌పరెంట్‌గా వుంటుంది. ఆ రకంగా రాష్ట్రంలోని అందరికీ న్యాయం జరపడానికి అవకాశం వుంటుంది. ఆ పని చేస్తారా? ఓరల్ టెస్ట్ తీసివేసి నూటికి నూరు శాతం రిటెన్ టెస్ట్ మీదనే ఆధారపడి పని చేస్తే ఈ బదనాం పోతుంది. ఆ పని చేస్తారా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:— రాఘవరెడ్డిగారూ, మీరు చెప్పిన ప్రకారమే పోయిన ఎగ్జామ్స్‌లో రిటెన్ ఎగ్జామ్ పెట్టుకొని, ఓరల్ మార్క్స్ లేకుండా చేద్దామని అనుకున్నాము. ప్రొసీజర్ మార్చితే ఎవరో ఒకరు కోర్టుకు వెళ్లి స్టే తీసుకురావచ్చు. రాబోయే టీచర్ ఉద్యోగాలకు టోటల్‌గా రిటెన్ టెస్ట్ పెడతాము. మెరిట్ ప్రకారం తీసు కుంటాము

## ప్రకటనలు

### (1) నక్షత్రపు గుర్తుగల నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వాటి సమాధానములు (జాబితాలో, చేర్చబడినవి) సభాసమక్షములో, ఉంచుట గురించి.

Mr. Deputy Speaker:- I am to announce to the House that as per the proviso to Rule 41 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly answers to 40 Starred Questions and 16 Unstarred Questions not included in the lists till 28.7.1998 are placed on the Table of the House. They shall form part of the Proceedings of the House.(Printed as Volume No. VII, Book No. 3-A).

### (2) స్వల్పవ్యవధి ప్రశ్నలు, 74 మరియు 304 నిబంధనల క్రింద ప్రస్తావించబడిన అంశములకు (అజెండాలో చేర్చబడినవి) సమాధానములు సభ్యులకు నేరుగా పంపించుట గురించి.

Mr. Deputy Speaker:- I am also to announce to the House that such of the admitted Short Notice Questions which have not been taken up for answer will be treated as Ordinary Starred Questions. The Ministers concerned will be requested to furnsh replies direct to the Members in respect of notices under Rule 74 and 304 which were admitted and sent to them earlier and not included in the Agenda.

### (3) రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీలలో గౌరవసభ్యుల నియామకము గురించి.

Mr. Deputy Speaker:- I am to announce to the House that the following Members are duly elected to serve on the various Railway Users' Consultative Committees of South-Central Railway and South-Eastern Railway:

S/Sri

| | | |
|---|---|---|
| 1. | C. Baganna | : Zonal Railway Users' Consultative Committee, Secunderabad. |
| 2. | C. Sreeram Murthy | : Divisional Railway Users' Consultative Committee, Secunderabad. |
| 3. | R. Prakash Reddy | : Divisional Railway Users' Consultative Committee, Hyderabad. |
| 4. | S.M. Ziauddin | : Divisional Railway Users' Consultative Committee, Vijayawada. |
| 5. | R. Gandhi | : Divisional Railway Users' Consultative Committee, Guntakal. |

6. B.V. Mohan Reddy : Divisional Railway Users' Consultative Committee, Hubli.

7. Ch. Vengaiah : Divisional Railway Users' Consultative Committee, Khurda Road Division of South-Eastern Railway.

## (4) శ్రీమతి కె. జ్యోతిదేవి ప్రభుత్వ లెక్కల సమితి సభ్యురాలిగా ఎన్నికగుట గురించి.

Mr. Deputy Speaker:- I am to announce to the House that only one nomination of Smt. K. Jyothi Devi has been received for the casual vacancy of Public Accounts Committee. I, therefore, declare that Smt. K. Jyothi Devi has been duly elected to the Committee on Public Accounts.

Now, Zero Hour. నాయకర్గారూ మాట్లాడండి.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- ముఖ్యమంత్రిగారికి అప్పీలు చేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ముఖ్యమంత్రిగారు క్లియర్గా చెప్పారు ఏవయినా అవకతవకలు జరుగుతే యాక్షన్ తీసుకుంటానన్నారు. ఇంకా ఏమి చెప్పాలి.

11-50 ఉ. శ్రీమతి ఎన్ లక్ష్మీపార్వతి:- అవకతవకలుంటే ఇవ్వమన్నారు కదా. ఈ పేపర్స్ తీసుకొని ఒకసారి చూడమనండి. నన్ను చెప్పనీయండి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- సార్, అవకతవకలుంటే ముఖ్యమంత్రిగారు చెప్పున్నారు కదా....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- శివన్రెడ్డిగారికి అవకాశం ఇచ్చాను. వారిని మాట్లాడ నివ్వాను. ఇంకా ఏమి కావాలి. రెడ్యానాయక్గారు జీరోఅవర్ స్టార్ట్ చేయండి.

శ్రీ జి. శివన్రెడ్డి:- యాక్షన్ తీసుకొంటాను అన్నారు కదా. ఈ పేపర్స్ను తీసుకోమనండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రెడ్యానాయక్గారు మాట్లాడండి....

Sri P. Ashok Gajapathi Raju:- Sir, if the Hon'ble Member does not make Zero-Hour mention we can go to the next business.

డా. అబ్దుల్ రహమాన్ ఎస్ :- సార్, మేము 220 మంది ఉన్నాం. మాకు జీరో అవర్ రావడం లేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇవ్వాళ ఇస్తానండి.

## జీరో అవర్.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:– అధ్యక్షా, నేను చెప్పబోయేది విద్యుత్‌శాఖ మంత్రిగారికి సంబంధించినది. కాబట్టి హౌజ్ కొంచెం అటెన్షన్‌తో వినవలసిన అవసరం ఉంది.

అధ్యక్షా, గత ప్రభుత్వ హయాంలో ఆంధ్రరాష్ట్ర విద్యుత్‌బోర్డు ఎన్.టి.పి.సి. నుండి ఒక యూనిట్‌కు రూ.1.50 చొప్పున తీసుకొని మేజర్ ఇండస్ట్రీస్‌కు రు.3.75లకు ఇచ్చే అలవాటు ఉండేది. అందులో భాగంగా మనరాష్ట్రంలో ఉన్న ఫెర్రో అల్లాయిస్ కంపెనీలకు అంటే గరివిడి దగ్గర ఉన్న ఫెర్రో అల్లాయిస్ కంపెనీకి, నవభారత్ ఫెర్రో అల్లాయిస్ కంపెనీ, పాల్వంచ, వాసవి ఇండస్ట్రీస్, విజయనగరం, జిండా ఫెర్రో అల్లాయిస్, విశాఖపట్టణం వారికి గత ప్రభుత్వం ఎన్.టి.పి.సి. నుండి యూనిట్‌కు రూ.150ల చొప్పున కొనుగోలు చేసి, రూ.3.75లకు ఇచ్చేది. కాని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే వాళ్ళు గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు రికమెండ్ చేశారు. ఫెర్రో అల్లాయిస్ కంపెనీలకు డైరెక్టుగా ఎన్.టి.పి.సి. నుండి యూనిట్‌కు రూ.1.50ల చొప్పున విద్యుత్‌సరఫరా చేయమని ఈ ప్రభుత్వం రికమెండ్ చేసింది. 1.5.1995 తారీఖు నుండి అది అమల్లోకి వచ్చేవిధంగా చేయమని కూడ రాష్ట్రప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. ఈ విధమైన ప్రభుత్వ నిర్ణయంవల్ల రాష్ట్ర ఎలక్ట్రిసిటీ బోర్డుకు యూనిట్‌కు రూ.2.25ల చొప్పున నష్టం రావడం జరుగుతున్నది. ఈ ఫెర్రో అల్లాయిస్ కంపెనీలకు దగ్గర దగ్గరగా 70 మెగావాట్ల విద్యుత్ అవసరం అవుతుంది. అంటే దాదాపు 70 లక్షల యూనిట్ల విద్యుత్ అవసరం అవుతుంది. అంటే ఈ ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయం వల్ల సంవత్సరానికి 150 కోట్ల రూ.ల చొప్పున, ఈ నాలుగేళ్లలో 600 కోట్ల రూ.లు బోర్డుకు నష్టం వచ్చింది. పైగా నవభారత్ ఫెర్రో అల్లాయిస్ కంపెనీవాళ్ళు ప్రయివేటుగా విద్యుత్ జనరేట్ చేసుకోవడానికి ప్రభుత్వం పర్మిషన్ ఇచ్చింది. వాళ్ల దగ్గర నుండి రాష్ట్ర ప్రభుత్వం యూనిట్‌కు రూ.2.50ల చొప్పున కొనుగోలు చేస్తున్నది. ఏదయితే ఎన్.టి.పి.సి. నుండి రూ.1.50 లకు విద్యుత్‌సరఫరా చేస్తున్నారో, అదే కంపెనీ ఉత్పత్తి చేసిన విద్యుత్‌కు మాత్రం యూనిట్ రూ.2.50ల చొప్పున ఎ.పి.ఎస్.ఇ.బి. పర్చేజ్ చేస్తున్నది. ఆ విధమైన ఒప్పందం ఈ గవర్నమెంట్ సదరు కంపెనీతో కుదుర్చుకోవడం వల్ల ఈ నాలుగు సంవత్సరాల్లో బోర్డుకి దగ్గర దగ్గరగా 800 కోట్ల రూ.లు నష్టం వచ్చింది. 18.6.1998వ తేదీన కేంద్ర విద్యుత్‌శాఖ మంత్రి పి.ఆర్.కుమార మంగళం విశాఖపట్నానికి వచ్చినప్పుడు అక్కడ ఉండేటువంటి రాజ్యసభ సభ్యులు శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ ఈ విషయాన్ని వారి దగ్గర రెయిజ్ చేయడం జరిగింది. అప్పుడు అక్కడ ఉన్న ముఖ్యమంత్రి చెప్పారు. దానిని విత్‌డ్రా చేయమని చెపుతూ కేంద్రమంత్రికి లెటర్ వ్రాశామని. కాని మొన్న లోక్‌సభలో ఎన్. జనార్ధనరెడ్డిగారు అడిగినపుడు ఇంతవరకు ఏ లెటరు కూడ రాష్ట్రప్రభుత్వం నుండి రాలేదని చెప్పారు. సార్, కొన్ని వందల కోట్ల రూపాయల ముడుపులు తీసుకొని రాష్ట్ర ఎలక్ట్రిసిటీ బోర్డును దివాళాకు తీసుకొని వచ్చారు. ఇంకొక ప్రక్క మీరు ప్రచారం చేసుకొంటున్నారు. రైతులకు సబ్సిడీమీద విద్యుత్ ఇవ్వడం వల్లనే బోర్డుకు నష్టాలు వస్తున్నాయని, హార్స్‌పవర్ 50 రూ.లకు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన ఈ ప్రభుత్వం 300 రూ.లు వసూలు చేస్తూ తిరిగి రైతుల్ని

దొంగలుగా చిత్రీకరించింది. ఈ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇండస్ట్రియలిస్ట్స్ దగ్గరనుండి కొన్ని వందల కోట్లాది రూపాయలను ముడుపులుగా తీసుకొని వారికి బెనిఫిట్ చేస్తూ, ఈ.రాష్ట్రంలో ఉన్న పేద రైతు పొట్టకొట్టే పరిస్థితిని ఈ ప్రభుత్వం కల్పిస్తున్నది. ఈ రాష్ట్రంలోని రైతుల్ని దొంగల్ని చేశారు....

(అధ్యక్ష స్థానంలో శ్రీ పి. చంద్రశేఖర్ ఉన్నారు.)

రైతులు దొంగతనంగా కరెంట్ వాడుకొంటున్నారని చెప్పి రైతుల్ని దొంగలుగా చిత్రీకరించింది ఈ ప్రభుత్వం....

(మైక్ ఆపుచేయబడింది )

మైక్ ఇవ్వండి సార్.... It is disconnected.

Chairman:- Zero-Hour is only mention. There cannot be any speech. You have to mention. Please mention.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- ఈ రాష్ట్రప్రభుత్వం ఈ రకంగా ఇండస్ట్రియలిస్ట్ దగ్గర నుండి కోట్ల రూపాయల్ని ముడుపులుగా తీసుకొని, వాళ్లకు అనుకూలంగా కరెంట్ అమ్ముకొంటున్నది. రూ.3.75ల చొప్పున కరెంట్ ఇవ్వవలసిన ఇండస్ట్రీస్‌కు రూ.1.50 పైసల చొప్పున ఇవ్వడానికి కారణం ఏమిటో చెప్పమనండి. ఎందుకు ఇవ్వవలసి వస్తున్నది ముడుపులు తీసుకోకపోతే, కాబట్టి దానిని విత్‌డ్రా చేసుకొంటామని వారిని చెప్పమనండి..

ఛైర్మన్:- ప్లీజ్...కన్‌క్లూడ్ చేయండి...

Sri Kanna Lakshminarayana:- I am demanding to withdraw this G.O. మొత్తం ఏరియర్స్ కూడ కలెక్టు చేస్తారేమో అడగండి.

శ్రీ పి. అశోకగజపతిరాజు:- అధ్యక్షా, ఎన్.టి.పి.సి. నుండి మన స్టేట్ గవర్నమెంట్ తరువాత ఎ.పి.ఎస్.ఇ.బి. పవర్ కొంటున్నాం. మనదేశంలో పి.వి. నరసింహా రావుగారు అనే ఒక ప్రధానమంత్రి హయాంలో కేంద్రప్రభుత్వం ఎక్స్‌పోర్టు ఓరియంటెడ్ ఇండస్ట్రీస్‌కు డైరెక్టుగా పవర్ ఇవ్వడం ప్రారంభించింది. ముడుపులు సంగతి నాకు తెలియదు. ఆయన తీసుకొన్నారో లేదో నాకు తెలియదు...

(కాంగ్రెస్‌పార్టీ సభ్యులనుండి అభ్యంతరం, అంతరాయం)

Sri Kanna Lakshminarayana:- This Government is corrupt. ఎంక్వయిరీ పెట్టించండి. సి.బి.ఐ. ఎంక్వయిరీ పెట్టమనండి. ఎవరు తీసుకొన్నారో తెలు తెలుస్తుంది...

శ్రీ పి. అశోకగజపతిరాజు:- మన తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న రోజుల్లో దానిని మనం ప్రొటెస్టు చేశాం....

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- ఎంక్వయిరీ పెట్టించండి· ఎవరు తీసుకొన్నారో తెలుస్తుంది···

శ్రీ పి· అశోక్‌గజపతిరాజు:- అధ్యక్షా, వినే ఓపిక లేకపోతే ఎట్లా? ముడుపులు ఎవరు తీసుకొన్నారు అని ఆయన అంటే ఆ విషయం గురించి చెపుతున్నాను· అక్కడ కూడ చాల అవకతవకలు జరిగాయి· వారి ప్రభుత్వమే ఎక్స్‌పోర్టు ఓరియంటెడ్ ఇండస్ట్రీస్‌కు డైరెక్టుగా ఇవ్వాలని నిర్ణయం తీసుకొన్నారు·

(కాంగ్రెస్ పార్టీ గౌ·సభ్యుల నుండి అంతరాయం)

12·00 మ· Sir, this is unfair. కంటిన్యుటీ పోతుంది· Not only the A.P.S.E.B. but all the State Electricity Board collect what they called the transmission losses and selling charges for the N.T.P.C. power supplied to the industries. For certain industries we disconnected also. The Government of India told us clearly that powser is not for you and it is out of our allocation from the Central pool to give to promote industries which are export oriented industries. In the Government of India the Excise Department brought a revised policy. They were also disconnected.

అధ్యక్షా, ఈ అంశాన్నిగురించి జీరో అవర్‌లో ప్రస్తావించకుండా గౌరవసభ్యుడు క్వశ్చన్ వేసివుంటే నేను ఇండస్ట్రీ-వైజ్‌గా కూడా సమాచారం తెప్పించి సమాధానం చెప్పి వుండేవాణ్ణి **

(అంతరాయం, కాంగ్రెస్ సభ్యులు శ్రీ కన్నా లక్ష్మీనారాయణ వెల్‌లోకి వచ్చారు)·

The Telugu Desam Government protested with the Government of India. We have been consistently bringing this to the notice of the Government of India that the State Government that the State Electricity Board are put to loss -- అనేకసార్లు కాంగ్రెస్ గవర్నమెంట్‌కు, యునైటెడ్ ఫ్రంట్ గవర్నమెంట్‌కు కూడా ఇచ్చామనే విషయం మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను··

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- సి·బి·ఐ· ఎంక్వయిరీ జరిపించండి· ఎవరు ఎంత తిన్నారో తెలుస్తుంది· వి ఆర్ డిమాండింగ్ సి·బి·ఐ· ఎంక్వయిరీ·

(ఈ సందర్భంలో కాంగ్రెస్‌పార్టీకి చెందిన గౌరవసభ్యులు
శ్రీ డి· నాగేందర్, శ్రీ డి·ఎస్· రెడ్యానాయక్, శ్రీ టి· జీవన్‌రెడ్డి
శ్రీమతి కె· జ్యోతిదేవి, శ్రీ ఎన్· వరదరాజులురెడ్డి మరియు
శ్రీ ఎం· నర్సింహులు, శ్రీ ఆర్· దామోదర్‌రెడ్డి మొదలైనవారు పోడియంవద్దకు
వచ్చారు·)

** Expunged as ordered by the Chair.

Chairman:- I will verify the record. They will be removed from the record. I am expunging it from the record.

(Continued interruptions)

Jeevan Reddy Garu, you cannot expect answer in the Zero Hour. I am ordering removal from the record.

Sri Kanna Lakshminarayana:- We are demanding C.B.I. enquiry.

Chairman:- Please go to your respective seats.

(Congress Members resumed their seats).

శ్రీ పి. అశోక్‌గజపతి రాజు:- నేను ఎవరికి ఏమీ ఆపాదించలేదు. I will set the matter right. Not only Sri P.V. Narasimha Rao was the Prime Minister of India at that time, but it started when the Congress was in power in the State.

Sri Kanna Lakshminarayana:- That is why we are demanding C.B.I. enquiry.

ఛైర్మన్:-(శ్రీ పి. అశోక్‌గజపతి రాజును ఉద్దేశించి): మీరు ఆ వర్డ్సును విత్‌డ్రా చేసుకోమ్మని వారు అంటున్నారు.

Sri P. Ashok Gajapathi Raju:- He was the Prime Minister at that time.

Sri K. Vidyadhara Rao:- Order was issued by them.

Sri P. Ashok Gajapathi Raju:- First order was issued when the Congress Prime Minister was there on the Centre and Congress Chief Minister was there in the State. That is the problem. మన రాష్ట్రం నష్టపోతున్నదని మనం గొడవ పెడుతుంటే..

(Interruptions)

Sri Gade Venkat Reddy:- Speaker Sir, I am not going into the merits and demerits of the present case. But the point I would like to raise is this. Whether it would be reasonable and desirable to take the name of a person like Sri P.V. Narasimha Rao, who was the Former Prime Minister of India and who is not a member of this House.

(Interruptions)

పి.వి. నరసింహారావులాంటి వ్యక్తి పేరు తీసుకువచ్చి ** అనడం చాలా అభ్యంతరకరమైన విషయం. ఇది చాలా బాధ కలిగించే మాట. అందువల్ల వారు సభకు క్షమాపణ చెప్పాలి లేదా ఆ వర్డ్సును విత్‌డ్రా చేసుకోవాలి. ఇది ప్రధానమైన విషయం. ఇంకో విషయం మీ దృష్టికి తెస్తున్నాను. నేను లోతుకు పోదలచుకోలేదు పి.వి. నరసింహారావు గురించి అన్న మాటలు ఉపసంహరించుకోండి. ఇది మంచిది కాదు. పద్ధతి కాదు సభా సాంప్రదాయం కాదు, సభా సాంప్రదాయాలకు విరుద్ధమైన పద్ధతి ఇది. అందులోనూ లెజిస్లేటివ్ ఎఫైయిర్స్ మినిస్టరుగా ఉండి వారు ఈ విధంగా బాధ్యతారహితంగా మాట్లాడడం మంచిది కాదు. ఆ మాటలను విత్‌డ్రా చేసుకొన్నట్లయితే సభాగౌరవాన్ని, మా గౌరవాన్ని పెంచిన వారౌతారని వారికి మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పి. అశోక్‌గజపతిరాజు:- నాపైన ఒక అభాండం వేశారు. నేను ఎవరి పేరు ఎత్తలేదు. much less I have never said that **

(అంతరాయం)

శ్రీ డి. నాగేందర్:- రికార్డ్స్ చూడండి...

శ్రీ పి. అశోక్‌గజపతిరాజు:- నేను ఏమన్నానంటే కన్నా లక్ష్మీనారాయణగారు జీరో అవర్ మెన్షన్ చేస్తూ there has been a loss to the State Electricity Board on account of this policy --అని పాయింటౌట్ చేశారు. అది కూడా ఒక ఆరోపణ, అయితే ఆయన ఎవరి పేరూ చెప్పలేదు. ఇందులో ఎవరో వందల కోట్ల రూపాయల ముడుపులు తీసివేశారనేది ఆయన ఆరోపణ. దానికి నేను ఏమీ చెప్పానంటే this policy was started when Sri P.V. Narasimha Rao was the Prime Minister of this country. నేను ఇంకో విషయం ఏమీ చెప్పానంటే పి.వి. నరసింహారావుగారు ** నాకు తెలియదు అని చెప్పాను. This State Government is not aware, but the policy was formulated and implemented by Sri P.V. Narasimha Rao, when he was the Prime Minister of India and when the Congress Chief Minister was ruling the State of Andhra Pradesh. This is the issue, Sir. The State Government losses and the State Electricity Board losses. There is no doubt about it.

12.10 మ. They said that this power is the discretion of the Central Government and, therefore, the Central Government is going to give it to industries, which is purely 100% export oriented. ఇప్పుడు కూడా తప్పు జరిగింది. ఇది నూరు శాతం ఎక్స్‌పోర్ట్ ఓరియంటెడ్ కాదు. కొన్ని ఇతర యూనిట్లు కూడా ఉన్నాయని భారతప్రభుత్వం చెప్పింది. వారు ఇది జీరోఅవర్లో మెన్షన్ చేశారు. మోషన్ క్రింద అడిగివుంటే మొత్తం డీటెయిల్స్‌గా వెళ్ళడానికి అవకాశం ఉండేది. లంచాలు తినివుంటే అది తెలుగుదేశం ప్రభుత్వం కానే కాదు. అది కాంగ్రెస్ ప్రభుత్వమే అని తెలియజేస్తున్నాను.

---

**Expunged as ordered by the Chair.

We, the Telugu desam Government, protested it when the Congress was in power. We protested in writing again when the United Front Government was there. We have been protesting both orally and in writing.

Sri Kanna Lakshminarayana:- Sir, I will prove what I said. సి.బి.ఐ. ఎంక్వయిర్ధీ వేయమనండి. ఒప్పుకోమనండి. ఎవరు తప్పుచేశారో ఎవరు ముడుపులు తిన్నారో తేలాలి.

ఛైర్మన్:- గవర్నమెంట్‌ను మీరు అడిగారు. వారు ఒప్పుకోవడం లేదు. కూర్చోండి. You cannot demand for action.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- తినే ఎలక్ట్రిసిటీ బోర్డును అమ్మారు.

Chairman:- Let us close this issue.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, గాదె వెంకటరెడ్డిగారు ఏమన్నారంటే పి.వి నరసింహారావుగారి పేరు తీసుకొని రావడం.....

Sri P. Ashok Gajapathi Raju:- Sri Kanna Lakshminarayana Garu made a Zero Hour mention. Now Sri Kodanda Reddy Garu is adding to it. It is not a Zero Hour mention.

Chairman:- He is not adding anything. His objection is regarding taking the name of Sri P.V. Narasimha Rao.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I am fundamentally raising a point. My point is this In Zero Hour, a mention is made by an Hon'ble Member and then another Member gets up and quantifies it. This Hour cannot become a debate, Sir.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- మన రాష్ట్రంలో ఉన్న రైతులను మొత్తం దొంగలను చేశారు. దొంగలు మీరే అయి వుండి వాళ్ళను దొంగలను చేశారు.

(ఇంటరప్షన్స్)

Sri P. Ashok Gajapathi Raju:- Sir, my submission to the Chair is that a member cannot quantify what another member raised as a Zero Hour mention.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, తమరిద్వారా అశోక్‌గజపతిరాజుగారికి మనవి చేస్తున్నాను. సావధానంగా విని ఈ రెండు మాటలకు జవాబు చెప్పండి.

శ్రీ ఎన్. స్వామిదాస్(తిరువూరు):- ఇది జీరో అవర్ సార్. ఇంత సమయం వారు తీసుకొంటే ఎట్లా?

శ్రీ ఎం. కోదండరెడ్డి:- రెండు మాటలు చెబుతాను. ఆ సబ్జక్టుకు పోను. రెండు సింపుల్ క్లారిఫికేషన్లు చెప్పండి.

(ఇంటరప్షన్స్)

ఎట్లా సార్. వాళ్ళు మాట్లాడుతుంటే ఎట్లా చెప్పండి.

ఛైర్మన్:- రెండు నిమిషాలు ఓపిక పట్టండి. అయిపోతుంది.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, మొదటి మాట ఏమిటంటే ఈ ప్రభుత్వం చాలా సంపదను ఈ పాలసీద్వారా నష్టపరుస్తున్నది. మీరు తక్కువ ధరకు ఇచ్చేది ఉపసంహరించు కొంటారా? దీనివలన ప్రభుత్వ ఖజానాకు నష్టం వస్తుంది. రెండవది శ్రీ పి.వి. నరసింహా రావుగారిపైన ఆరోపణ చేశారు. అది ఉపసంహరించుకొంటారా? ఈ రెండు ఉపసంహరించు కోవాలని కోరుతున్నాను.

శ్రీ పి. అశోక్‌గజపతిరాజు:- అధ్యక్షా, ఏది ఉపసంహరించుకోమంటారు. ఏది ఉపసంహరించాలో మాకు అర్థం కావడం లేదు. మేము ఎవరిపైన ఆపాదించలేదు. ఎవరు లంచాలు తిన్నారు అనే విషయం నాకు తెలియదు.

Chairman:- Please don't take names of the persons who are not in the House.

శ్రీ పి. అశోక్‌గజపతిరాజు:- సభలో లేనివారిని అనలేదు.

ఛైర్మన్:- సభలో లేనివారి పేర్లు తీసుకొని రావడం మంచిది కాదు.

శ్రీ పి. అశోక్‌గజపతిరాజు:- ఎపి.ఎస్.ఇ.బి.కి నష్టం వస్తున్న మాట నూటికి నూరుశాతం వాస్తవం. అది ఎవరి హయాంలో జరిగిందో అప్పుడు ఎవరు ప్రధానమంత్రిగా వున్నారో, ఎవరు ముఖ్యమంత్రిగా వున్నారో మనకు తెలుసు. నోటీసు ఇచ్చి రెయిజ్ చేసి వుంటే డేట్సుతోసహా తమముందు పెట్టేవాళ్ళం. వారు నోటీసు ఇవ్వకుండా జీరో అవర్లో మెన్షన్ చేశారు.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- అధ్యక్షా, ప్రస్తుతీయాంశం చాలా ముఖ్యమయినదే. మన రాష్ట్రానికి కేంద్రానికి కూడా కావలసినదే. అసలు విషయం పొకగా పరిశ్రమలు విద్యుత్తు సరఫరా చేసే నిర్ణయం వారు చేశారు. దీనిపై కేంద్రం ఎంత బాధ్యత వహించాలో రాష్ట్రం కూడా అంతే బాధ్యత వహించాలి. ఏది ఏమయినా నష్టం వస్తున్నది. ఇది సవరించి పాతరేట్ల ప్రకారం చేస్తారా అని కాంగ్రెస్ సభ్యులు ప్రశ్న వేశాము. జీరో అవర్లో చెప్పినా ప్రభుత్వం సవివరంగా ఆన్సర్‌చేస్తే మాకు కూడా ఉపయోగకరంగా ఉంటేది. జీరో అవర్

అయినా సామాన్య విషయం కాదు కాబట్టి అందరూ తెలుసుకొనే విధంగా చెప్పవలసిన సందర్భంలో ముడుపుల విషయం తెచ్చి రాజకీయాలు తెచ్చి గంభీరమయిన విషయం చేయడంవలన అవతలి పక్షానికి సమయం దొరికింది. 5 నిముషాలలో అర్థం కావలసిన సబ్జెక్టు ఇప్పటికి 35 నిముషాలు అయింది. ఇంకా అర్థం కావడంలేదు. ప్రశ్నలు సమాధానాలు వెళ్ళి ఇద్దరి మధ్య వాగ్యుద్ధం జరుగుతోంది. మేము గుడ్లప్పగించి చూడవలసి వస్తోంది. ఇటువంటి విషయాలు వచ్చినప్పుడు అధ్యక్షస్థానం మిమ్మల్ని విమర్శించడం కాదు. సవినయంగా మనవిచేస్తున్నాను. రాజకీయాలు కోపతాపాలు చూపించకుండా, ఇక్కడలేని మనుషుల పేరెత్తకుండా సత్యాన్ని అన్వేషణ చేయడానికి ఈ గౌరవసభ ఉంది కాబట్టి చక్కని విధానంలో విషయాలు తెస్తే, వారు సమాధానం చెబితే వారికి, వీరికి సభ్యులకు మాకు కూడా ఉపయోగపడుతుంది. దీనిని రాజకీయం చేసి ముడుపులు తిన్నారని వేరే వ్యక్తులను తెచ్చి రాజకీయమయం, ముడుపులమయం చేయడంతోపాటు ఈ ఉపన్యాసం లేకుండా ఉంటే ఇవతలివైపు అవకాశం రాకుండా సమయం సద్వినియోగం అయ్యేదని సవినయంగా మనవిచేస్తున్నాను.

12.20 శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- సి.బి.ఐ. ఎంక్వయిరీ పెట్టండి అనేది మా డిమాండ్. పం. | పువ్వల రాజేశ్వరరావుగారు ఇట్లా మాట్లాడకుండా వుండవలసింది. ముడుపులు ఎవరు తిన్నారో సి.బి.ఐ. ఎంక్వయిరీ వేయమనండి. రాష్ట్రాన్ని దోచుకుతింటున్నారు.

ఛైర్మన్:- నారాయణరావుగారూ, మాట్లాడండి...

శ్రీ పి. నారాయణరావు( మునుగోడు):- అధ్యక్షా, నల్లగొండ జిల్లాలోని నా నియోజకవర్గమైన మునుగోడు నియోజకవర్గంలోని చండూరు మండలంలో డాన్‌బాస్కో జూనియర్ కళాశాల ఉంది. ఇది గ్రాంట్-ఇన్-ఎయిడ్‌కు సంబంధించిన అంశం కాబట్టి విద్యాశాఖ మంత్రిగారు నోట్ చేసుకోవాలని కోరుతున్నాను. నా నియోజకవర్గంలో రెండు కళాశాలలు నడుస్తున్నాయి. ఒకటి చండూరులో ఉంది. రెండవది మునుగోడులో వున్న రాజీవ్ స్మృతి జూనియర్ కాలేజ్. ఈ రెండు కాలేజీలు - ఒకటి 1985లోనూ, మరొకటి 1987 లోనూ స్థాపించబడి ప్రైవేటు సంస్థలుగా పనిచేస్తున్నాయి. ఈ కళాశాలల్లో ఉత్తీర్ణతా శాతం చూసినట్లయితే మా నల్లగొండ జిల్లాలోనే అవి ప్రథమస్థానంలో ఉన్నాయి. విద్యార్థులు అనేక గ్రామాలనుంచి అక్కడికి చదువుకొనేందుకు వస్తున్నారు.

(అంతరాయం)

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- అధ్యక్షా, మేము వాకౌట్ చేస్తాం...

శ్రీ పి. నారాయణరావు:- మా ప్రాంతం డి.పి.ఎ.పి. ఏరియా, కరువు ప్రాంతంలోని అనేక గ్రామాలనుంచి విద్యార్థులు ఈ రెండు కళాశాలలకు వచ్చి చదువు కొంటున్నారు. అయితే ఈ రెండు జూనియర్ కళాశాలలకు గ్రాంట్-ఇన్-ఎయిడ్ లేకపోవడంతో విద్యార్థులకు ఇబ్బంది కలుగుతోంది. పేద విద్యార్థులు ఫీజులు చెల్లించలేక అర్థాంతరంగా చదువు మానుకొంటున్నారు. ఈ ప్రభుత్వం గ్రాంట్-ఇన్-ఎయిడ్‌ను యాక్టు 22 ద్వారా రద్దుచేయడం జరిగింది. వాటికి గ్రాంట్-ఇన్-ఎయిడ్ లేకపోవడంతో విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురౌతున్నారు. కాబట్టి ఈ యాక్టును ఎత్తివేసి ఈ కళాశాలలకు గ్రాంట్-ఇన్-ఎయిడ్ మంజూరు చేయాలి. అంతేకాక, అసలు రాష్ట్రంలో పది సంవత్సరాలు దాటిన కళాశాలలకు గ్రాంట్-ఇన్-ఎయిడ్ మంజూరు చేయడంలేదు. కాబట్టి

విద్యార్థులు ఇబ్బందులకు గురి అవుతున్నారు. అందువల్ల ఈ చట్టాన్ని ఎత్తివేసి రాష్ట్రంలోని అన్ని కళాశాలలకు గ్రాంట్-ఇన్-ఎయిడ్ ఇవ్వాలి. ఈ విషయంలో ముఖ్యమంత్రిగారికి ఒక లేఖ కూడా ఇవ్వడం జరిగింది. దీనిపై ప్రభుత్వం తరఫున చర్య తీసుకొంటారని ఆశిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ కడియం శ్రీహరి:- అధ్యక్షా, నల్లగొండ జిల్లాలోని రెండు కళాశాలలకు గ్రాంట్-ఇన్-ఎయిడ్ మంజూరీ గురించి వారు అడిగారు. ఏ ఏ కళాశాలల్ని గ్రాంట్-ఇన్-ఎయిడ్‌కు అడ్మిట్ చేసుకోవాలనే విషయంలో క్లియర్ గైడ్‌లైన్స్ వున్నాయి. సభ్యులు చెప్పిన విషయాన్ని పరిశీలిస్తామని తమద్వారా మనవిచేస్తున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- నేను ఏదైతే జీరో అవర్‌లో ప్రస్తావించానో...

(డాక్టర్ డి. శివరాం మొదలైనవారి నుంచి అభ్యంతరం)

ఛైర్మన్:- ప్రొటెస్ట్ చేస్తున్నారు...

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- నేను జీరో అవర్‌లో ప్రస్తావించింది ఏమిటంటే ఈ రాష్ట్రంలో 5 ఫెర్రో ఎలాయిస్ ఇండస్ట్రీస్‌కు కరెంటు సప్లయి రేటును యూనిట్‌కు 3.75 పైసలనుంచి రూ.1.50 పైసలకు తగ్గించి వారికి బెనిఫిట్ చేస్తారు. దీనివల్ల రాష్ట్రంలో వున్న రైతులందరూ ఆ భారాన్ని మోయవలసివస్తోంది కాబట్టి దానిని విత్‌డ్రా చేసుకొమ్మని మేము అడిగితే దానిగురించి చెప్పక ముడుపులు తీసుకొన్నారు అన్నారు. ప్రజలకు వాస్తవాలు తెలియాలి. అందుకు మా పార్టీ తరఫున సి.బి.ఐ. ఎంక్వయిరీ జరపమని మేము డిమాండ్ చేసినా ప్రభుత్వం ఒప్పుకోనందుకు మా పార్టీ తరఫున నిరసన తెలియజేస్తూ కూర్చుంటున్నాను...

Sri P. Ashok Gajapathi Raju:- Sir, he protested on a wrong thing. It is my duty to set the record straight. Sir, actually what has happened is at one point of time, the Government of India decided and that was Congress Government headed by Sri P.V. Narasimha Rao...

Sri Kanna Lakshminarayana:- Sir, what is this nonsense?

ఛైర్మన్:- అశోక్‌గారూ, తమ డిమాండ్‌ను ప్రభుత్వం కన్సిడర్ చేయనందుకు ప్రొటెస్ట్ చేసి కూర్చున్నారు ఆయన.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, he has gone on record. I am also entitled to go on record.

Chairman:- Do not go back into the subject again.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, please allow me to set the record straight. Sir, a Policy was enunciated by the

then Congress Government, headed by Sri P.V. Narasimha Rao. There was also a Congress Chief Minister in Andhra Pradesh at that time, and this was an All India Policy affecting various State Electricity Boards through out the country.

(Interruptions)

Sir, please allow me to explain the thing.

Chiarman:- How many times do you want to tell?

Sri P. Ashok Gajapathi Raju:- Sir, in Andhra Pradesh we have protested this Bill.

(Interruptions)

Sir, I am making it as brief as possible. If the Congress Members will keep calm then it will become easy for me to complete it.

شری اسدالدین اویسی :- وزیر موصوف جن کا نام لے رہے ہیں وہ اس ایوان میں نہیں ہیں - غیر ضروری نام نہیں لینا چاہیئے -

Sri P. Ashok Gajapathi Raju:- Sir, the then Congress Chief Minister in the State wrote a letter to the Government of India on 9.4.94 and I will read a sentence from that letter for the informaton of the House.

"I suggest that the Government of India should make available the required quantum of power to these units at concessional rates," This is on 9.4.1994.

An other Chief Minister of Andhra Pradesh on 23.11.1995 wrote letter to the Government of India which state "The State is facing a major power crisis and every measure necessary to ensure that all available capacity including the industrial allocated share of Central Generating Stations, is made available to the Electricity Board to meet the existing demand-supply gap. In the circumstances I would request you kindly issue instructions to ensure that the present ear-marked 77 M.W. capacity for Private Export oriented units is

discontinued and the resulting additional capacity is allocated for supply to the Andhra Pradesh Electricity Board."

Sir, like this we have been consistently protesting to the Government of India. Now, what is the protest of the Hon'ble Member. He is talking of CBI enquiry. Sir, individually, I feel sorry and sad about the cases which are already on the former Prime Minister and allegations against the former Chief Minister and our former Minister. So, I personally, do not agree to give this to the CBI.

Chairman:- Please, let us close the issue.

12.30 మ. శ్రీ కె. రాములు:- అధ్యక్షా, నేను ప్రస్తావించబోయే అంశం చేనేత జౌళి పరిశ్రమ శాఖామాత్యులకు సంబంధించినది. చేనేతరంగం సంక్షోభంలో కూరుకుపోయే పరిస్థితి ఏర్పడింది. చేనేత కార్మికుని బయట పడవేయడానికి గాను ప్రభుత్వం తీసుకుబోయే చర్యల గురించి ప్రస్తావించదలచాను. ఆప్కో, ప్రాథమిక సంఘాలకు దాదాపు రు.18 కోట్లు బకాయి పడింది. ప్రభుత్వం ఆ డబ్బును ఎప్పుడు విడుదల చేసి ఇస్తుందో చెప్పవలసిందిగా కోరుతున్నాను. ఆప్కోలోను, ప్రైవేట్ రంగాల్లోనూ ఈ వస్త్రాల నిలువలు పేరుకుపోతున్నాయి. మార్కెట్ మాంద్యంలో ఉంది. మార్కెట్‌కోసం ఎటువంటి చర్యలు చేపట్టి చేనేత కార్మికుని ఆదుకుంటారో మంత్రిగారు చెప్పవలసిందిగా కోరుతున్నాను.

చేనేతకి కేటాయించిన 11 రకాల రిజర్వేషన్స్‌ని ఏ విధంగా అమలుచేయిస్తున్నారో చెప్పమనండి. అసలు చేనేత పనివారికి చేతి మగ్గాల సంఖ్య పెంచడానికి వారి జీవన ప్రమాణాలు పెంచడానికి ప్రభుత్వంచేసే నిర్దిష్టమయిన చర్యలు ఏమిటో మనవిచేయవలసిందిగా కోరుతున్నాను. ఉత్తరాంధ్ర, శ్రీకాకుళం, విజయనగరం తదితర జిల్లాలలో ఉన్న చేనేత కార్మికులంతా వలసపోతూ, మట్టిపనులు చేస్తున్నారు. వారిని ఏ విధంగా ఆదుకుంటారో ప్రభుత్వమే తెలియజేయాలి. కనీస వేతనం చట్టానికి సంబంధించి ప్రభుత్వం ఉత్తర్వు మంజూరుచేసి ఎప్పుడు అమలుచేస్తుందో చెప్పవలసిందిగా కోరుతున్నాను. రంగులు రసాయనాలు మొదలగువాటి ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. వారికి చక్రవడ్డీ రేట్లకు ఏ విధంగా వాటిని సరఫరా చేస్తారో తెలపవలసిందిగా కోరుతున్నాను.

మొత్తంమీద చేనేత కార్మికులకు ప్రభుత్వం 25,000 ఇళ్ళు ప్రకటించింది. జిల్లాలవారీగా చేనేత కార్మికులు ఎక్కడ అధికంగా ఉన్నారో అక్కడ వారికి ముఖ్యమంత్రి కోటా క్రిందనో, మంత్రుల కోటా క్రిందనో, ఎం.ఎల్.ఏ కోటా క్రిందనో ఏ విధంగా ఇళ్ళు మంజూరు చేస్తారో చెప్పవలసిందిగా కోరుతున్నాను. భవిష్యత్తులో చేనేత కార్మికులు దుర్భర జీవితాల నుండి బయటపడడానికి ప్రభుత్వం ఏ విధంగా సహాయక చర్యలు తీసుకుంటుందో హామీ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- గౌరవ శాసనసభ్యులు చేనేత కార్మికులు అనేక సమస్యలు తెలిపారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత చేనేత కార్మికులకోసం ప్రత్యేకంగా చాలా పథకాలు తీసుకోవడం జరిగింది. ఇది జీరో అవర్. కాబట్టి పర్టిక్యులర్స్ అన్నీ చెప్పడానికి వీలులేదు. హౌజింగ్ గురించి వారు చెప్పారు. 25,000 ఇళ్ళు ఈ సంవత్సరం చేనేత పనివారి కోసం ప్రత్యేకంగా ఇవ్వడం జరిగింది. గౌరవసభ్యులు తెలియజేసిన సమాచారాన్ని మంత్రిగారికి తెలిపి సభ్యులకు సమాచారం చేరే ఏర్పాటు చేస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- నెలలకొద్దీ ఆప్కోవారు చేనేత కార్మికులవద్ద నేయించు కున్నారు. డబ్బులు ఇవ్వలేదు. ఇప్పుడేమో పనిలేకుండా పోయి వారంతా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. వారు ఆత్మహత్యలు చేసుకునేవరకూ చూస్తారా? లేదా వారికి డబ్బు ఇచ్చి వెంటనే వారిని ఆదుకుంటారా? చెప్పమనండి.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- తమద్వారా రెవెన్యూశాఖామంత్రిని రెండు విషయాలు అడగదలచాను. కోట్లాది రూపాయల కుంభకోణం. ఆంధ్రప్రదేశ్ స్టేట్ వక్ఫ్‌బోర్డ్ 29.6.98న లేఖ వ్రాసింది. "Sir, it is for the information of the general public. The Wakf property known as Makbara Faqrul Mulk, covering an area of 18,921 square yards, Vengal Rao Nagar, Erragadda, Hyderabad, which is a notified Wakf Property, and published in Gazette No. 11-A, dt. 16 .3.1983, page No.4, Serial No. 10. Sir, there are some cases pending in the court of law with regard to this Wakf Property. It has been brought to the notice of the A.P. Wakf Bord that some land grabbers and anti-social elements are trying to enter into transactions for the sale of the above land. The general public are herey informed and warned as to not to enter into any transaction for sale or purchased of the above said Wakf Property. They will be held responsible for the cost of construction." దాదాపు 4 ఎకరాల 27 గుంటల భూమి, రు.10 కోట్ల ప్రాపర్టీ కన్‌స్ట్రక్షన్ ఇల్లీగల్‌గా జరుగుతున్నప్పటికీ అక్కడి ఉద్యోగస్తులు పోలీసులు రెవెన్యూవారికి చెప్పినా ఎవరూ దానిని కాపాడడం లేదు. సబ్‌రిజిస్ట్రార్‌కి నోటీసు ఇవ్వడం జరిగింది. అక్కడ నోటీసు ఇచ్చినా, రిజిస్ట్రేషన్ దొంగ నంబర్‌తో చేస్తున్నారు. ఇల్లీగల్ లే అవుట్ చేశారు. పెద్ద పెద్ద వ్యక్తులే ఇందులో ఉన్నారు. అధికార బలం ఉన్నట్లు తెలుస్తోంది. ఈనాడు కలెక్టర్‌గారు ప్రతీచోట్లా ప్రభుత్వ భూమిని కాపాడుతున్నామని అంటున్నారు. రెవెన్యూ మంత్రిగారు కూడా నా దృష్టికి వస్తే కాపాడతామని అంటున్నారు. శాసనసభలో గతంలో వారి దృష్టికి తీసుకురావడం జరిగింది. రెవెన్యూవారు ఏ మాత్రం చర్య తీసుకోలేదు. ఇప్పటికయినా వక్ఫ్‌బోర్డ్ నోటీస్ ఇచ్చారా? వార్నింగ్ ఇస్తున్నా పట్టించుకోవడం లేదు. అంటే రెవెన్యూ వారు ఏ విధంగా నిద్ర పోతున్నారో తెలుస్తోంది. కాబట్టి ఈ కోట్లాది రూపాయల వక్ఫ్ ప్రాపర్టీని కాపాడవలసిందని తమద్వారా వారిని కోరుతున్నాను.

12.40 మ. | అదేవిధంగా కోట్లాది రూపాయల విలువగల ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురౌతోంది. Protect the available Government land and the interest of the Government. It is requested to issue suitable instructions to the S.H.O., Begumpet to take immediate action for stopping unauthorised illegal constructions on the above said land, also to register criminal trespass cases as requested by the M.R.O., Balanagar, Hyderabad. సర్వే నెం. 194/12. దీంట్లో దాదాపుగా 34 ఎకరాల భూమి ఉంది. ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది. ఈ ప్రభుత్వ భూమిని బుద్ధపూర్ణిమ ప్రాజెక్టు నిమిత్తం అక్వయిర్ చేయడం జరిగింది. అయినప్పటికీ ఈ Grant of occupation rights in the Survey No. 194/A2/1 admeasuring 26.36 acres is rejected. అని కోర్టు ఆర్డర్స్ ఇచ్చినా ఇల్లీగల్‌గా అక్కడ నిర్మాణాలు జరుగుతున్నాయి. ఈ విషయమై రంగారెడ్డి కలెక్టర్‌కి చెపితే ఆమె ఎం.ఆర్.ఓ.కి చెప్పారు. సిటీకి సంబంధించిన పోలీసులకు డి.ఎస్.పి.కి చెప్పడం జరిగింది. ఇంతవరకు ఎవరూ చర్యలు తీసుకోలేదు. నేను ఈ ఇష్యూని గత శాసనసభ సమావేశాల్లో కూడా చెప్పడం జరిగింది. ఈ భూమిని సంరక్షించుకొంటే కోట్లాది రూపాయలు ప్రభుత్వంకి మిగులుతుంది. రెవిన్యూ మంత్రిగారు ఎక్కడైనా ఇల్లీగల్‌గా ల్యాండ్స్ గ్రాబ్‌చేస్తే తన దృష్టికి తెచ్చిన వెంటనే చర్యలు చేపట్టడం జరుగుతుందని అంటారు. ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్స్ కో-ఆపరేటివ్ సొసైటీవారు ఈ భూమిని కబ్జా చేశారు. వీరు ప్రభుత్వం మాకు అండగా ఉందనీ, మేము ఏమి చేసినా ప్రభుత్వం మాకే సహాయం చేస్తుందన్న ధీమాతో మాట్లాడుతున్నారు. ఆ విధంగా వారు ప్రభుత్వంపై నింద మోపుతున్నారు. మీయొక్క మంచితనాన్ని ఆసరాగా తీసుకొని వారి ఇష్టారాజ్యంగా చేస్తున్నారు. పోలీసులు, రిజిస్ట్రార్ మరియు రెవిన్యూ సిబ్బంది పట్టించుకోవడం లేదు. ఈ భూమిని కాపాడాలని కోరుతున్నాను. ఈ సంబంధిత వివరాలు తెలిపే నివేదికను మీకు అందజేస్తాను. దయచేసి రెవిన్యూ మంత్రికి, ముఖ్యమంత్రికి పంపించండి.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, గౌరవసభ్యులు రెండు ప్రాపర్టీలకు సంబంధించిన అంశాలు చెప్పారు. గత శాసనసభలో కూడా ఈ అంశాలు చెప్పారని తెలిపారు. మ నోటీస్‌లో ఉన్నప్పుడు ఖచ్చితంగా మా సంబంధిత అధికారులకు వెంటనే పంపించడం జరుగుతుంది. ఇప్పుడు చెప్పిన అంశాన్ని ఆధారంగా చేసుకొని రెండు రోజుల్లో పూర్తిస్థాయి సమాచారం తెప్పించుకొంటాను. ఇల్లీగల్ యాక్టివిటీస్ ఏమి ఉన్నా సరే కలెక్టర్‌ని అక్కడికి పర్సనల్‌గా ఈ రోజే పంపించి ఇన్స్‌పెక్టు చేయమని చెపుతాను. ఇన్స్‌పెక్షన్ రిపోర్టు నేనే తెప్పించుకొని లేజిస్తుగా ఏమి జరుగుతోందో తెలుసుకొని తప్పకుండా పరిశీలిస్తాను. తప్పకుండా ఆ సమాచారాన్నంతా గౌరవసభ్యులకు పంపిస్తాను.

శ్రీ పి. రామస్వామి:- ఎం.ఎల్.ఎ.లం వెళ్ళి కంప్లయింట్ చేసినా ఎస్.హెచ్.ఓ. రెవిన్యూ తదితర అధికారులు యాక్షన్ తీసుకోకపోవడానికి కారణం ఏమిటి? వారు వీరితో కుమ్మక్కయినారా?

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- ఆల్‌రెడీ ఎం.ఎల్.ఎ.లు ఆ విషయం అధికార్ల దృష్టికి తీసుకువచ్చినా ఎందుకు చర్యలు తీసుకోలేదని వార్ని అడుగుతాను. దీనికి బాధ్యులైన వారిని తప్పకుండా కనుక్కుంటాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అక్కడ వార్ ఫూటింగ్‌లో కన్‌స్ట్రక్షన్స్ జరుగుతున్నాయి. నేను గత సమావేశాల్లో కూడా చెప్పడం జరిగింది.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- వెంటనే నేను కలెక్టర్ని పంపిస్తాను. పూర్తిస్థాయిలో సమాచారం తెప్పించుకొంటాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- హైదరాబాద్ మరియు రంగారెడ్డి జిల్లాల కలెక్టర్లను పంపించి సమాచారం తెప్పించుకోండి.

ఛైర్మన్:- వీలుంటే ఇద్దరూ వెళతారు లెండి.

شری محمد امان اللہ خان:۔ آج اس سیشن کا آخری دن ہے۔ بی اے سی کے اندر ہم نے اقلیتوں کے مسائل پر بحث کرنے کیلئے اور لا اینڈ آرڈر پر بحث کرنے کیلئے تاریخ مقرر کی گئی تھی۔ یہ آئیٹم روزآنہ ایجنڈہ میں شامل ہو رہے تھے لیکن بحث نہیں ہو سکی۔ وقت کون خراب کر رہے ہیں۔ اصل مسائل پر بحث ہو نہیں رہی ہے۔ اس سب کی ذمہ داری تلگو دیشم پارٹی پر عائد ہوتی ہے۔ دیویندر گوڑ صاحب اقلیتوں کو اپنے اعتماد میں لینے کی کوشش کر رہے ہیں۔ لیکن اقلیتوں کے مسائل حل نہیں ہو رہے ہیں۔ آندھرا پردیش اقلیتی مالیاتی کارپوریشن ۱۹۸۵ء میں قائم ہوا۔ اسکو صرف پہلے سال ایک لاکھ ۲۵ ہزار روپیئے دیئے گئے اسکے بعد دوسرے سال ہی سے اس ادارہ کو کوئی فنڈ جاری نہیں کیا گیا۔ این ٹی راما راؤ صاحب جب آندھرا پردیش کے چیف منسٹر بنے انھوں نے اس ادارہ کو دو کروڑ روپیئے فنڈ جاری کئے۔ چندرا بابو نائیڈو صاحب اس ادارہ کو تین کروڑ روپیئے بجٹ دیئے لیکن اتنی رقم اس ادارہ کو جاری نہیں کی گئی۔ میں حکومت سے مطالبہ کرتا ہوں کہ جس طریقہ سے ایس سی، بی سی اور ایس ٹی کارپوریشن کو ۳۰ کروڑ روپیئے بجٹ دیا جاتا ہے اسی طریقہ سے اقلیتی مالیاتی کارپوریشن کو بھی کم سے کم ۲۰ کروڑ روپیئے بجٹ الاٹ کیا جائے۔ جب یہ ادارہ مارجینل منی دیکر اس کارروائی کو بینک کے حوالہ کیا جاتا ہے تو بینک والے لوگوں کو صرف پھراتے ہیں انھیں کوئی لون منظور نہیں کر رہے ہیں۔ بینک والے یہ کہکر واپس کر رہے ہیں کہ حکومت کی جانب سے کوئی گیارنٹی نہیں دی جا رہی ہے۔ گورنمنٹ ایس ٹی اور بی سی کارپوریشن کیلئے بینک کو گیارنٹی لیٹر دیتی ہے اسی طریقہ سے حکومت کو چاہیئے کہ اقلیتی مالیاتی کارپوریشن سے لون لینے والوں کیلئے بینک کو گیارنٹی لیٹر جاری کریں سنٹرل حکومت ۷ کروڑ روپیئے ایس ٹی اور بی سی کارپوریشن کو دیتی ہے۔ اس سے ہمیں کوئی اعتراض نہیں ہے یہ بہت ہی اچھی بات ہے۔ میں مبارکباد دیتا ہوں۔ حکومت کو چاہیئے کہ اقلیتی مالیاتی کارپوریشن کو ۴۰ کروڑ روپیئے کا گیارنٹی لیٹر بینک کو دیں۔ اقلیتی مالیاتی کارپوریشن کیلئے سنٹرل اسکیم بھی ہے۔ اسی طریقہ سے یہاں پر بھی یہ رائج کریں تاکہ اقلیتی لوگوں کو لون مل سکے تاکہ وہ اپنی زندگی کاروبار کرتے ہوئے گذاریں۔ مائناریٹیز کارپوریشن کوئی کام نہیں کر رہا ہے۔ نوجوان بچوں کی زندگیاں خراب ہو رہی ہیں۔ انکے افراد خاندان بیروزگاری کی وجہ سے بہت پریشان ہیں۔ ۴۰ کروڑ روپیئے اقلیتی مالیاتی کارپوریشن کو فنڈ جاری کیا جائے یہ حکومت کیلئے کوئی بڑی بات نہیں ہے اور بینکوں کو گیارنٹی لیٹر بھی جاری کیا جائے۔ آپ کی حکومت کی اقلیتی لوگوں کے ساتھ کیا پالیسی ہے اسکو کھل کر پیش کریں تو بہتر ہوگا۔

شری ٹی ۔ دیویندر گوڑ :۔ امان اللہ خاں صاحب آپ اچھی طریقہ سے جانتے ہیں کہ گورنمنٹ مائناریٹیز کیلئے زیادہ سے زیادہ رقم دیتی ہے اور آپ نے فرمایا کہ اقلیتی فائینانس کارپوریشن کے ذریعہ لون لینے والوں کو بینکرس گرونڈ نہیں کر رہے ہیں۔ اسکے بہت سارے مسائل ہیں۔ اسکو حل کرنیکی کوشش کرینگے۔ گورنمنٹ آف انڈیا کے اقلیتی فینانس کارپوریشن کے جو گیارنٹی اسکیم ہیں اسکو حکومت منگوا کر دیکھے گی۔ اور اسپر غور کریگی۔

شری محمد امان اللہ خان :۔ ایس ٹی بی سی اور ایس سی کارپوریشن کیلئے بجٹ دے رہے ہیں سینٹرل گورنمنٹ گیارنٹی اسکیم کے تحت کم سے کم ۱۰ کروڑ روپیئے اقلیتی مالیاتی کارپوریشن کو دیئے جائیں۔

شری ٹی۔ دیویندر گوڑ :۔ بی سی اور ایس ٹی لوگوں کیلئے خاص اسکیمیں ہیں اگر اسی طریقہ سے مائناریٹیز فینانس کارپوریشن کیلئے بھی کوئی گیارنٹی اسکیم ہے تو معلومات حاصل کرونگا اور اسپر غور کرنیکی کوشش کرونگا۔

12.50 | Sri Asaduddin Owaisi:- Sir, Urdu has been made second language in eight districts. After enacting this Bill, on numerous occasions I have represented on the Floor of the House that it is only on paper and the Government has not created any posts of translators. The Government has not appointed any person to receive 'Urdu Applications' at the collectorates. The irony of the situation is that when I go to the D.D.R.C., meetings of Hyderabad and Ranga Reddy districts since my constituency falls in both the districts the agenda is supplied only in Telugu and English languages. I have represented this on numerous occasions in D.D.R.C., and requested that atleast the agenda should be supplied in Urdu language. So far that is not done.

Further, there is no one to receive 'Urdu applications' in the peshis of Ministers and Chief Minister. I have submitted so many representations in Urdu language to the Chief Minister but so far I had not received any acknowledgement for them and the present Government is claiming that they are implementing Urdu as second language. When the Official Language Commission was constituted it was assured to appoint Urdu knowing person as its Vice-Chairman. But this was not fulfilled so far. You are just giving assurance. Are you not going to implement them? In the Legislative Assembly itself there is a vacancy of 'Urdu Translator' for the past one and

half year. Kindly appoint a person there. At present additional charge was given to some person. How can the Government do justice by giving a person additional charge? When the Government has made Urdu as second official language, they must make sure that it is also implemented.

Sri T. Devender Goud:- The Hon'ble Member is aware that we have made Urdu as second official language is eight districts. The follow up action has to be taken and we will definitely do that.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- అధ్యక్షా, ఇది హోమ్ మినిస్టరుగారికి సంబంధించిన సమస్య. ఇటీవల కర్నూలు జిల్లా ఆత్మకూరుకు 10 కి.మీ. దూరంలో వేంపెంట అనే గ్రామంలో దారుణాతి దారుణంగా అసలు ప్రభుత్వం వుందా లేదానింపించేంత రీతిలో సజీవ సంహార సంఘటన జరిగినప్పటికీ ప్రభుత్వం దానిని పూర్తిగా ప్రక్కదారి పట్టిస్తున్నదన్న మాట వాస్తవం. రెండు విప్లవ సంఘాల మధ్యన జరిగిన పోరాట ఫలితమని అని చిత్రీకరిస్తున్నది. కేవలం ఒక వర్గానికి సపోర్టు చేస్తున్నది కనుకనే ప్రభుత్వానికి అక్కడికి వెళ్ళడంగానీ ప్రజా ప్రతినిధులు వెళ్ళడం గానీ, జిల్లా మంత్రులు వెళ్ళడంగాని జరుగలేదు. కనీసం అక్కడి పరిస్థితులను అవగాహన చేసుకునేందుకు కూడా, అక్కడికి సందర్శించేందుకు ఎవరూ వెళ్ళలేకపోయారు. దీనిని బట్టి అక్కడ ఒక వ్యక్తి ఏలుబడి ఏవిధంగా సాగుతున్నదో తెలుస్తోంది. ఆ వ్యక్తి అక్కడ మకుటంలేని మహారాజుగా చెలామణీ అవుతున్నాడని, తమకు తెలియజేస్తున్నాను. జూలై 10వ తేదీన టి.డి.పి. పార్టీకి చెందిన అతను ఎక్స్-ఎం.ఎల్.ఏ. అతని అనుచరుడు శివయ్య అనే అతనిని పీపుల్స్‌వార్ సపోర్టర్స్ చంపడం జరిగింది. దానిని ఆసరాగా తీసుకుని 16వ తేదీన తెల్లవారుఝామున వేంపెంట గ్రామంలో ఆ గ్రామంలోని దళితులను తరిమి తరిమి కొట్టడం జరిగింది. ఈ తరమడంలో పరుగులు తీస్తున్నవారు స్త్రీలు, గర్భిణీ స్త్రీ కూడా ఉంది. ఆమె ఆ పరుగులు పెట్టడంలో అక్కడికక్కడే ప్రసవించడం కూడా జరిగింది. అలా పరుగులు పెడుతున్న వాళ్ళను వేట కొడవళ్ళతో నరికి వేయడం జరిగింది. అలాగే ఇళ్ళను తగులబెట్టడం జరిగింది. అంత జరిగినప్పటికీ ఈ సంఘటనలకు కారకులైన వాళ్ళను ప్రభుత్వం అరెస్టుచేయలేదు. అలాగే బాధితుల కుటుంబాల వారినుండి రిపోర్టుకూడా తీసుకోలేదు. ఇంతవరకు పోలీసులు ఎటువంటి యాక్షను తీసుకోలేదు. ఉదయం 5 గంటలకు మొదలై సాయంత్రం 4 గంటలవరకు ఈ దారుణం జరిగినప్పటికీ, ఆస్తుల విధ్వంసం జరుగుతున్నప్పటికీ ఆ గ్రామానికి 10 కి.మీ. దూరంలో ఉన్న పోలీసుస్టేషను నుంచి పోలీసులు రాత్రి 10 గంటలవరకూ అక్కడికి చేరుకోలేదు. తరువాత తాపీగా అక్కడికి చేరినవాళ్ళు, చేతులలో వేటకొడవళ్ళతో నిలిచిన దోషులను కూడా పట్టుకోలేదు, వారిపై కేసులు బుక్ చేయలేదు. అరెస్టు చేయలేదు. నేనడుగుతున్నాను ఇంతవరకూ వాళ్ళమీద ఎందుకు కేసులు బుక్ చేయలేదు. అంతేకాకుండా ఇది విప్లవ సంఘాలకు మధ్య జరుగుతున్న ఘర్షణగా ట్రీట్ చేయడం అన్నది దురదృష్టకరమైన

విషయం. ప్రభుత్వం ఈ విషయాన్ని భూస్వాములకు, దళితులకు మధ్య జరుగుతున్నటు వంటి విషయంగా పరిగణనలోకి తీసుకోకపోవడం కూడా దురదృష్టకరం. ఈ సంఘటనను విప్లవ సంఘాలకు మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరించిన వ్యక్తి ఎవరైతే ఉన్నారో అతను చాలా సంవత్సరాలుగా దేవాలయాలకు సంబంధించిన 250 ఎకరాల భూమిని తన స్వాధీనంలో వుంచుకుని అనుభవించడం జరుగుతోంది. ఆ ఆస్తులను రెండు సంవత్సరాల క్రితం దళితులు ఆక్రమించుకోవడం మూలంగా నేడు ఈ సంఘటనకు దారితీయడం జరిగింది. అయితే ఆ గ్రామంలో పెద్దగా చెలామణి అవుతున్న వ్యక్తి, అతని అనుచరులు దీనిని విప్లవ సంఘాల ముసుగులో కొనసాగిస్తున్నారు. చిత్రీకరిస్తున్నారు తప్ప నిజానికది విప్లవకారుల ఘర్షణ కాదని నేను స్పష్టం చేస్తున్నాను. ఈ సంఘటనలో పాల్గొన్నవారు నక్సలైట్స్ కాదు. ఎందుకంటే రేగడి గూడూరులో కూడా దళితుల మధ్య జరిగిన మారణ హోమాన్ని ఉచకోతను కూడా రైతు పోరాట సమస్యగా ఇతని అనుచరులు చిత్రీకరించడం జరిగింది. ఇది దురదృష్టకరం. ఈ జరిగిన సంఘటనలపై ఆయా గ్రామవాసులు ఏమి చేస్తారన్నది ఈ ప్రభుత్వం ఎంక్వయిరీ చేస్తే తెలుస్తుంది.

ఈ సంఘటనలో మరణించిన వారిలో పెద రామస్వామి, బోనాల బాలఏసు, సుబ్బమ్మ, గ్రామ పాలనాధికారి స్వామిరెడ్డి, ఆయన భార్య వెంగమ్మను కూడా చంపారు. రామకృష్ణ, బోయిన సుబ్బారాయుడు ఈ చనిపోయిన 8 మందిలో వున్నారు. లెక్కకు ఈ ఎనిమిది మంది వచ్చారు. ఇంకా ఎంతమంది చనిపోయారో తెలియదు. దాదాపు 91 ఇళ్ళు తగుల పెట్టబడ్డాయి. ఈ వేంపెంట గ్రామంలో లక్షలాది రూపాయల నష్టం జరిగింది. 100 దళిత కుటుంబాలు ఊరుబయటకు రావలసి వచ్చింది. ఆ దళిత కుటుంబాలవారు అక్కడ జరిగిన సంఘటనల గూర్చి తాము సాక్ష్యం చెప్పడానికి ముందుకు వచ్చారు. వాళ్ళు ఈ వ్యక్తి ఆ గ్రామంలో ఏకచ్ఛత్రాధిపత్యాన్ని వహిస్తున్నాడనీ, గుత్తాధిపత్యం చేస్తున్నాడనీ, దళితులపై బిసిలపై పెత్తనం చెలాయిస్తూ, వేలాది ఎకరాల దేవాలయభూములను స్వంత భూములుగా అనుభవిస్తున్నాడని అక్కడ తిరుగుబాటు చెలరేగింది తప్ప, ఈ జరిగిన సంఘటన నక్సల్స్‌కు సంబంధించింది కాదు. ఇంతవరకూ ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరిస్తున్నది తప్ప రెండవ పక్షం వారిని ఎందుకు అరెస్టు చేయలేదో తెలుపండి? ఈ సంఘటనలకు బాధ్యులైన వారిని ఇప్పటివరకూ ఈ ప్రభుత్వం ఎంతమందిని అరెస్టు చేసిందో, ఎంతమందిమీద ఎంక్వయిరీ నిర్వహించిందో తెలుపమనండి? ఈ సంఘటనపై ఈ ప్రభుత్వం ఎంక్వయిరీ కమిటీ ఎందుకు వేయలేదో చెప్పమనండి. అలాగే ఈ సంఘటనలలో నష్టపోయిన కుటుంబాల వారికి నష్టపరిహారం ఈ ప్రభుత్వం ప్రకటించలేదు. కనీసం సంఘటన స్థలానికి వెళ్ళి ముఖ్యమంత్రిగారు బాధితులను విచారించలేదు. వాళ్ళపై సానుభూతిని చూపించలేదు. బహుశా ప్రతిపక్షాలవాళ్ళు వెళ్ళి పుండవచ్చు. అలాగే ప్రజా సంఘాలవాళ్ళు అక్కడికి వెళ్ళి విచారించాలనుకుంటే, ఆ ప్రాంతానికి వెళ్ళేందుకు పోలీసులను పర్మిషను అడిగితే, ఆ ప్రజా సంఘాలవాళ్ళు పోలీసులచే గెంటివేయబడ్డారు. బలవంతంగా త్రోసివేయించబడ్డారు. ఆ గ్రామంలోకి వెళ్ళకుండా తరిమికొట్టబడ్డారు. మరి ఇక్కడ ఇంతటి అరాచకం. దారుణ మారణకాండకు ఎస్.సి., ఎస్.టి.లు గురవుతూ ఉంటే అత్యాచార నిరోధక చట్టం క్రింద సంబంధిత నిందితులను మీరు వెంటనే అరెస్టు చేయాలి. అలాగే చనిపోయిన 8 మంది వ్యక్తుల కుటుంబాలకు నష్టపరిహారం యివ్వాలి. ఈ వ్యక్తి వెంగళరెడ్డి వర్గానికి

చెందిన వ్యక్తిగా గుర్తించారు. మరి మీరు ఎందుకు కేసులు పెట్టడంలేదు? దళితులు అయిన వ్యక్తులు నష్టపోయారు. చనిపోయారు. వారికి ఎందుకు నష్టపరిహారం యివ్వడంలేదు? నిజానికి చనిపోయిన వ్యక్తుల కుటుంబాలవారికి ఊరట కల్పించే విధంగా మీరు చర్యలు తీసుకోవలసి వుంది. అలాకాకుండా పీపుల్స్‌వార్ గ్రూప్ పేరుతో, ఆ ముసుగులో మీరు ఏకపక్షంగా ప్రవర్తించడం అన్యాయమని నేను తమద్వారా తెలియ జేస్తున్నాను. కనుక నేను మిమ్మల్ని వేంపెంట గ్రామంలో జరిగిన ఈ సంఘటనలో పాల్గొన్న వ్యక్తులపై జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేయవలసిందిగా డిమాండు చేస్తున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, నేను ఈ విషయమై తెలుసుకున్నాను. ఈ సంఘటన 16వ తేదీన జరిగింది. దానిమీద వెంటనే నేనే స్టేట్‌మెంట్ కూడా ఇక్కడ యిచ్చాను. ఇందులో ఒక గ్రూపుకు ప్రజలు, మరొక గ్రూపుకు పీపుల్స్‌వార్‌వాళ్ళు సపోర్టు చేస్తున్నట్లుగా తెలుసుకున్నాము. ఇక్కడ రెండు సంఘటనలు జరిగాయి. వాటిపై కేసులు రిజిష్టర్ చేశాము. యాక్షను తీసుకున్నాము. అయితే ఎవరైతే చనిపోయిన వారున్నారో వారికి ఎస్‌సిఎస్‌టి కింద ఎక్స్‌గ్రేషియా యివ్వడం జరుగుతుంది. ఇళ్ళు డ్యామేజ్ అయివుంటే వాటిని కూడా ఐఎవై ప్రోగ్రాము క్రింద ఇవ్వడం జరుగుతుంది. ప్రభుత్వపరంగా మేము చర్యలు తీసుకోవడం జరిగింది. మరి ఆమె మళ్ళీ దీనిని ఎందుకు రైజ్ చేశారో తెలియటం లేదు. ఈ విషయమై ఆ రోజే నేను సభలో స్టేట్‌మెంట్ కూడా యివ్వడం జరిగింది. సీనియర్ పోలీసు అధికారులను కూడా అక్కడకు పంపడం జరిగింది. తగు చర్యలు తీసుకోవడం జరిగిందని గౌరవ సభ్యురాలికి తెలియజేస్తున్నాను.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- ఈ విషయమై పూర్తిగా ప్రకటనలు అవీ, పత్రికలలోగానీ, ఎలక్ట్రానిక్ మీడియాలోగానీ కేవలం రెండు నక్సల్స్‌గ్రూప్స్‌కు చెందిన సంఘటనలుగా చిత్రీకరించబడుతున్నాయి. వాస్తవానికి అలాంటి సంఘటనలు కావివి. అమాయకులైన దళితులు అన్యాయం అయిపోతున్నారు. కనుక ఈ సంఘటనపై ఎంక్వయిరీ వేయిస్తామని చెప్పమనండి. ఇంతవరకూ ఈ కేసులో నిందితులను ఎందరిని అరెస్టు చేశారో చెప్పమనండి? దాదాపు 8 మంది చనిపోయారు. నిజానికి ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధిలేదు. ఈ రోజు కూడా అదే వ్యక్తి చేతిలో ఆ గ్రామం వుంది. కనుక దళితుల న్యాయం అయిపోవడానికి కారణమైన వ్యక్తులపై ఎంక్వయిరీ వేయాలని తమద్వారా కోరు తున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, వేంపెంట గ్రామంలో 15, 16వ తేదీలలో ఈ సంఘటనలు జరిగాయి. నేను వెంటనే ఈ విషయమై సభలో స్టేట్‌మెంట్ యిచ్చాను. అక్కడికి సీనియర్ అధికారులను పంపించడం జరిగింది. చనిపోయిన వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ఎస్‌సిఎస్‌టిని బట్టి యివ్వడం జరుగుతుంది. అలాగే ఇళ్ళు కోల్పోయిన వారికి ఐ.ఏ.వై. క్రింద ప్రభుత్వపరంగా గృహాలను ఇవ్వాలని కూడా అధికారులకు చెప్పడం జరిగింది. ప్రభుత్వపరంగా అవసరమైన చర్యలను తీసుకుంటున్నాము.

1-00 మ. | ఈ కేసులు రెండు రిజిస్టర్ అయినాయి. అక్కడ రెండు గ్రూపులు ఉన్నాయని మనవిచేశాను. ఇక్కడ ఒకరు చనిపోయారు. మిగతా వర్గంలో కూడ

చనిపోయారు. అందుకని వాళ్ళ అందరిమీద చర్యలు తీసుకొంటామని తెలియచేస్తున్నాను. మీరు జీరో అవర్లో రైజ్ చేయకముందే స్టేట్మెంటు ఇచ్చాను.

(అంతరాయం)

శ్రీమతి వై. అన్నపూర్ణమ్మ(పార్వతీపురం):– అధ్యక్షా, పార్వతీపురం నియోజక వర్గంలో వరహాలగడ్డ ప్రాజెక్టుకు టెండరు పిలచి సుమారు 9 నెలలు అయినది. ఇప్పటి వరకు ఆ పని ప్రారంభించలేదు. రైతులు అందరు కూడా చాలా బాధపడుతున్నారు. వీలైనంత తొందరలో పని ప్రారంభించి న్యాయం చేయమని కోరుతున్నాను.

(అంతరాయం)

(మిస్టర్ డెప్యూటీ స్పీకర్ అధ్యక్ష స్థానం వహించారు)

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:– అధ్యక్షా, నేను వాకౌట్ చేస్తాను. పర్మిషన్ ఇవ్వండి సార్.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– వేంపెంట గురించి నాకు అన్ని విషయాలు తెలుసు. నా నియోజకవర్గం ప్రక్కనే ఉన్నది. మీరు నన్ను అడగండి నేను చెబుతాను. హోంమంత్రిగారి కంటే నాకే బాగాతెలుసు.

శ్రీ ఎం. కోదండరెడ్డి:– అధ్యక్షా, రెండు క్లారిఫికేషన్సు నేను అడుగుతున్నాను. వేంపెంటకు స్థానిక శాసనసభ్యుడు శ్రీ ప్రతాపరెడ్డిగారు, శిఖామణిగారు, ప్రకాష్రెడ్డిగారు రామరాజుగారు మేము అందరం వెళ్ళి వచ్చాము. తరువాత ఆత్మకూరులో ఉన్న క్యాంపును కూడా మేము విజిట్ చేశాము. సంఘటన జరిగిన 4 రోజుల తరువాత రీహాబిలిటేషన్ క్యాంపుకు మేము వెళ్ళితే ప్రభుత్వ పక్షాన బియ్యం కాని ఆర్థికసహాయం కాని అందలేదు. ఎవరో దయార్థ్రహృదయులు భోజనం తీసుకొచ్చి అందచేస్తున్నారు. ఆ రోజు కలక్టర్సు కాన్ఫరెన్సులో ఆ జిల్లా కలెక్టర్ హైదరాబాదులో ఉంటే జాయింటు కలెక్టర్ సింగ్గారిని కలసి ఆయ్యా రిహాబిలిటేషన్ క్యాంప్ నిర్వహిస్తున్నారు; వారికి నిత్యావసర సరకులు అందచేయమని మీరు వెంటనే ఆదేశాలు ఇవ్వమని చెప్పాము. మేము చెప్పిన మీదట ఆదేశాలు ఇచ్చినట్లు మాకు తెలిసింది. అక్కడ విషయాలు మీకు వివరంగా తెలుసు. ఇక్కడ భూమి తగాదా చాలా కాలం ఉన్నది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఏ భూమి అది? ప్రయివేటు భూమా? లేకపోతే ఎండోమెంటు భూమా?

శ్రీ ఎం. కోదండరెడ్డి:– అధ్యక్షా, ఎంతోకాలంనుంచి ఎండోమెంటు భూమి మాకు కావాలని, పేదలకు పంచాలని వాళ్ళు డిమాండు చేస్తున్నారు. ఈ విషయంమీద చాలా సందర్భాలలో కలక్టరుగారికి కూడా రిప్రజంటేషన్ చేశారు. ఎండోమెంటు భూమి ఎస్.సి.కార్పొరేషన్ ద్వారా కొని వాళ్ళకి ఇవ్వమని వ్రాతమూలకంగా రిప్రజంటేషన్ చేశారు.

ఈ భూమి విషయంలో అక్కడ ఉన్న దళితులకు, పేదవర్గాలకు న్యాయం జరగాలని ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. అక్కడ పెద్ద ఎత్తున దహనకాండ జరిగింది. 10 మందిని కాల్చిచంపేశారు. దాదాపు కొన్ని కుటుంబాలు ఇప్పటివరకు ఆ గ్రామ దరిదాపులో ఎక్కడ ఉన్నారో తెలియని పరిస్థితి. చాలా భయంగా ఉన్నారు. ఇప్పటివరకు ఆత్మకూరులో ఉన్నవారు తప్పిస్తే మిగతావాళ్ళు ఎక్కడెక్కడ ఉన్నారో వాళ్ల బంధువులకే తెలియదు. ఎవరైతే బాధితులు ఉన్నారో వాళ్లకి రక్షణ ఇవ్వాలి. భద్రత ఇవ్వాలి, బరోసా కూడా ఇవ్వాలని కోరుతున్నాను. ఆ భూములు అన్నీ చట్టపరంగా న్యాయపరంగా పంపకం జరగాలి. ఒకవేళ ఎండోమెంటు భూములు ఎట్లా పంచాలో అని ప్రశ్నవస్తే, ఎస్.సి. కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వం కొని పంచాలని మీద్వారా కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కోదండరెడ్డిగారు మిమ్మల్ని ఒక క్లారిఫికేషన్ అడుగుతున్నాను. ఎండోమెంటు భూములు పంచివేస్తున్నారా? లేకపోతే ఎక్సెస్‌ల్యాండ్స్ ఇస్తున్నారా? ఎండోమెంటు భూములు ఎక్కడ కూడా ఎవరికి పంచినట్లు నాకు తెలియదు. ల్యాండ్ సీలింగ్‌లో మిగిలిన భూమి ఏది అన్నా ఉన్నా ఎస్.సి., బి.సి., మైనారిటీస్‌కు ఇస్తున్నారు కాని ఎండోమెంట్సు ల్యాండ్ ఎక్కడ ప్రభుత్వం ఇవ్వలేదు. ఆ ప్రొసీజర్ ఉంటే నేను మినిస్టర్‌గారికి సలహాయిస్తాను.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, స్థానిక శాసనసభ్యుడు ఎస్.సి., కార్పొరేషన్ ద్వారా కొని ఇవ్వమని చెప్పి మూడుసార్లు రిప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ రోజు మేము కూడా డిమాండు చేస్తున్నాము. ఆ భూములు అన్నీ ప్రభుత్వం కొని పేదలకు పంచమని ఒకటి అంటున్నాము. రెండవది పై సంఘటనపైన న్యాయ విచారణ జరిపించమని కోరుతున్నాము. ఎవరైతే బాధితులు ఉన్నారో వాళ్లకి రక్షణ కల్పించమని కోరుతున్నాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఆ దేవాలయంలో అర్చన చేయడానికి సంబంధించి ఎవరు పట్టించుకొన్నవారు లేరు. ఆ ఎండోమెంటు భూమిని అక్షన్ వేయించి ఎవరన్నా కౌలుదారు తీసుకొంటే కనీసం అర్చన అన్న జరుగుతుందని ఎండోమెంట్సు వాళ్లకు నేను చెప్పడం జరిగింది. అక్కడ చుట్టుప్రక్కల గ్రామాలలో ఎండోమెంట్సు భూములను అక్షన్ వేయండి. ఎవరన్నా తీసుకొంటారని చెప్పాము. నా నియోజకవర్గంలో అక్షన్ వేసిన వెంకట సుబ్బారెడ్డిని ఆ రోజు రాత్రి చంపడానికి నక్సలైట్లువపోతే ఆ ఊరి జనం అంతా తిరగబడ్డారు. ఈ సంఘటన నంద్యాలలో జరుగుతుందని నేను వూహిస్తే ప్రక్క గ్రామంలో జరిగింది.

1.10 మ.

(అంతరాయం)

ఛైర్‌లో ఉన్నాను కాబట్టి వాస్తవం చెబుతున్నాను. సమస్య ఎట్లా వచ్చింది? ప్రభుత్వ భూమి ఎక్సెస్‌గా ఉంటే పంచుకోమనండి. ఎండోమెంట్ ల్యాండ్ టెంపుల్‌కు సంబంధించినది. ఆ భూములన్నీ ఇస్తే టెంపుల్‌లో అర్చన మొదలైనవి ఎట్లా జరుగుతాయి?

శ్రీ ఎం. నర్సింహులు:- పదిమందిని నరికితే ప్రభుత్వం ఏమి చేస్తోంది? ప్రభుత్వం యొక్క నిర్లక్ష్యం వల్లనే ఇదంతా జరుగుతున్నది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దాని గురించి నేను మాట్లాడడం లేదు.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- ఈ విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు స్థానిక శాసనసభ్యులు కారు. ఆయన ఉండి ఉంటే ఆయనకు ఇబ్బందులు తెలుసు కాబట్టి చెప్పగలరు. అంతకంటే నేను ఎక్కువ చెప్పలేను.

శ్రీ ఎం. నర్సింహులు:- ఆ శాసనసభ్యుడు లేకపోతే ఇక్కడ మేము లేమా సార్?

శ్రీ ఎం. కోదండరెడ్డి:- శిఖామణిగారు కూడా అక్కడకు పోయి వచ్చారు కదా సర్.

శ్రీ ఎం. నర్సింహులు:- అక్కడ చాలామంది చనిపోయారు. న్యాయంచేయాలి.

(అంతరాయం)

శ్రీ ఎం. కోదండరెడ్డి:- తమరిద్వారా ప్రభుత్వాన్ని ఒకటి కోరుతున్నాను. ఈ విషయంపై న్యాయవిచారణ జరగాలి. దళితులకు న్యాయం జరగాలి. భూముల పంపిణీ జరగాలి, వారికి న్యాయంచేయమని, ఆ పేదలను ఆదుకోమని కోరుతున్నాను. ప్రభుత్వం ఇందులో నిర్లక్ష్యం చేసింది. మూడున్నర సంవత్సరాలనుండి అనేక సందర్భములలో శాసనసభ్యుడు భూములను పంచమని ప్రభుత్వానికి రిప్రజెంట్ చేసినా ప్రభుత్వం పట్టించుకోని కారణంగా ఈ పెద్ద సంఘటన ఇప్పుడు జరిగింది. అధ్యక్షా, ఎంత దారుణమంటే కనీసం రెహాబిలిటేషన్ క్యాంప్‌లు పెట్టి దళితులకు ఒక పూట అన్నం పెట్టడం కూడా చేతకాకపోతే ఈ ప్రభుత్వం ఎందుకు? ఒక్క మంత్రిగానీ, మరొకరు కానీ ఆ ప్రదేశాన్ని విజిట్ చేయలేదు.

(అంతరాయం)

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- వేంపెంట గ్రామంలో దళితులమీద బి.సి.లమీద జరిగిన అన్యాయం అంతా ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చాను. ప్రభుత్వం ఇప్పటికి కూడా, ఏకపక్షంగా వ్యవహరిస్తూ దళితులను అణచడానికి ప్రయత్నిస్తోంది. సుమారు 100 మాదిగ కుటుంబాలు ఈ రోజు ఘోరమైన పరిస్థితిలో ఉన్నాయి. అక్కడ ఉన్న దేవాదాయ భూములను ఇప్పటివరకు ఎవరు అనుభవిస్తున్నారు? దళితుల నోటో ఎవరు మట్టికొడుతున్నారు? దీనిమీద ఎంక్వయిరీకి ప్రభుత్వం అంగీకరించటంలేదు కాబట్టి ఇందుకు నిరసనగా నేను వాకౌట్ చేస్తున్నాను.

(శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి వాకౌట్ చేశారు).

శ్రీ ఆర్. కృష్ణసాగర్(మదనపల్లి):- అధ్యక్షా, నా నియోజకవర్గమైన మదనపల్లిలో ఒక చెరువు జూన్ 14, 1996నాడు తెగిపోయింది. వెంటనే దానికి ఎస్టిమేట్స్ వేసి పంపించినను ఇంతవరకు దానికి శాంక్షన్స్ రాలేదు. ఆ చెరువు క్రింద ఉన్న రైతులందరూ ఇప్పుడు దయనీయ స్థితిలో, కూలికిపోయే పరిస్థితిని అనుభవిస్తున్నారు. మైనర్ ఇరిగేషన్ శాఖనుండి శాంక్షన్స్ రాకపోతే...

(అంతరాయం)

శ్రీ ఎం. కోదండరెడ్డి:- మేము అడిగినదానికి జవాబు రాలేదు సర్.

శ్రీ ఎం. నరసింహులు:- న్యాయవిచారణ జరిపించండి సర్. ఇంత నిర్లక్ష్యం అయితే ఎట్లా సర్?

(న్యాయ విచారణకు డిమాండ్ చేస్తూ శ్రీ ఎం. నర్సింహులు,
శ్రీ టి. జీవన్‌రెడ్డి, శ్రీ ఎమ్. శిఖామణి, శ్రీ వై.ఎస్. వివేకానందరెడ్డి,
శ్రీ ఎస్. వరదరాజులురెడ్డి స్పీకర్ పోడియం వద్దకు వెళ్ళారు.)

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- దళితులకు అన్యాయం జరుగుతోంది.

శ్రీ ఎం. నర్సింహులు:- మాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి అధ్యక్షా.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు వెళ్ళి కూర్చోండి. లేదంటే నేను హౌస్‌ను ఎడ్జర్న్ చేస్తాను.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- దళితుల సమస్యలమీద మాట్లాడుతుంటే హౌస్‌ను ఎడ్జర్న్ చేస్తామంటే ఎట్లా?

శ్రీ ఎం. నర్సింహులు:- దయచేసి న్యాయవిచారణకు ఆదేశించండి. న్యాయాన్యాయాలు ప్రజలకు తెలియనీయండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీకు తరువాత అవకాశం ఇస్తాను. ముందు కృష్ణసాగర్‌ను కంప్లీట్ చేయనీయండి.

శ్రీ ఎం. నర్సింహులు:- సబ్జెక్టు నుండి డీవియేట్ అవ్వొద్దు సర్.

డా. అబ్దుల్ రహమాన్ ఎస్(విశాఖపట్నం):- మేము శాసనసభకు ఎందుకు వచ్చాము సర్? మాకు సమస్యలు లేవా? మీరు మా రెస్క్యూకు రావాలి.

(ఈ సందర్భంలో శ్రీ ఎం. నర్సింహులు, శ్రీ ఎమ్. శిఖామణి వచ్చి స్పీకర్ పోడియం వద్ద బైఠాయించారు).

1.20 మ. శ్రీ జి. బుచ్చయ్య చౌదరి(రాజమండ్రి):- ఏమిటి సార్ ఇది. జీరో అవర్‌లో మాకు అవకాశం ఇవ్వరా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నేను కాదనడం లేదు. వారు వచ్చి కూర్చోమని చెప్పినా కూర్చోకపోతే ఏమి చేయాలి చెప్పండి?

(పోడియం వద్ద కూర్చున్న గౌరవసభ్యులు తిరిగి వారి స్థానాలకు చేరుకున్నారు.)

శ్రీ ఆర్. కృష్ణసాగర్:- అధ్యక్షా, అధ్యక్షా, మమ్మల్ని మాట్లాడనివ్వరా?

శ్రీ ఎం. శిఖామణి (కొడుమూరు) అధ్యక్షా,....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఒక్క నిమిషంలో పూర్తిచేయండి శిఖామణిగారూ, సాగర్‌గారూ, ఒక నిమిషం. శిఖామణిగారు ఓన్లీ వన్ మినిట్.

(అంతరాయం)

శ్రీ ఎం. శిఖామణి:- స్పీకర్ సర్, దానిమీద న్యాయవిచారణ చేసి న్యాయం జరిపించండి. గవర్నమెంట్ ఫెయిల్యూర్ అయింది. అక్కడ మేము ఐదురోజులు వారికి అన్నంపెట్టే ఏర్పాటు చేశాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు వెళ్లి వచ్చారు కదా, వాస్తవాలు చెప్పండి.

శ్రీ ఎం. శిఖామణి:- దీనిమీద న్యాయవిచారణకు ఆదేశించండి. గవర్నమెంట్ ఫెయిల్ అయింది. ఎంతోమంది వచ్చారు. 10 మందే కాదు. 90 ఇళ్లు కాలిపోయాయి. హోంమినిస్టర్‌గారిని చెప్పమనండి సార్. న్యాయవిచారణ వేయమనండి. ఎంతోమంది జిల్లా అంతటా చెల్లాచెదురు అయ్యారు. వారికి రక్షణ కల్పించండి. వారికి పునరావాసం కల్పించండి. వారికి ఆర్థిక సహాయం చేయండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- హోంమినిస్టర్‌గారూ, వారు న్యాయవిచారణ అడుగుతున్నారు. ఏమంటారు?

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, నేను ముందే చెప్పాను. ఆరోజే సభలో స్టేట్‌మెంట్ కూడా ఇవ్వడం జరిగింది. ఆ గ్రామంలో రెండు వర్గాలున్నాయి. ఒక వర్గాన్ని ప్రజా ప్రతిఘటన సపోర్టు చేస్తున్నది. ఇంకొక మార్గాన్ని పి.డబ్ల్యు.జి. సపోర్టు చేస్తున్నది. ఆ రోజు మిగిలిన సంఘటనలో ఎవరు ప్రాణాలు కోల్పోయారో ఎలిజిబుల్ పర్సన్స్ అందరికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వమని ఆదేశాలిచ్చాము. ఇళ్లు డామేజ్ అయితే వారికి ఐ.ఎ.వై. క్రింద హౌసెస్ శాంక్షన్ చేయమని ఆదేశాలిచ్చాము. కలెక్టర్‌గారు అవన్నీ కూడా చేస్తున్నారు. బాధితులకు ఆత్మకూర్‌లో క్యాంప్స్ ఏర్పాటుచేయడం జరిగింది. తీసుకోవలసిన చర్యలన్నీ తీసుకున్నాము. రెండు వర్గాల్లో కూడా ఎస్.సి.లు, బి.సి.లు ఉన్నారు. జరిగిన సంఘటనపై చట్టపరంగా తప్పకుండా చర్య తీసుకుంటాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- సాగర్‌గారూ, మీరు మాట్లాడండి.

శ్రీ పి. రామయ్య:- అధ్యక్షా, అధ్యక్షా.

శ్రీ జి. కృష్ణసాగర్:- సార్ మీరు నన్ను మాట్లాడమన్నారు. నాకు అవకాశం ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్లీజ్ రామయ్యగారూ కూర్చోండి. జీరో అవర్‌లో సభ్యులను వారి అవకాశాన్ని వినియోగించుకోనివ్వండి. లెట్ దెమ్ యుటిలైజ్ ఐ. సే.

శ్రీ ఎం. నరసింహులు (ఆలేర్):- సార్, ఒక సబ్‌మిషన్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నో సబ్‌మిషన్ ప్లీజ్, సాగర్‌గారూ మీరు మాట్లాడండి.

శ్రీ ఆర్. కృష్ణసాగర్:- అధ్యక్షా, ఇది మైనర్ ఇరిగేషన్ శాఖకు సంబంధించినది. 96 జూన్ 14న మదనపల్లిలో ఆకస్మికంగా వరదలు వచ్చాయి. ఆ రోజు వెంకటమ్మ చెరువు బ్రీచ్ అయింది.

(కాంగ్రెస్ సభ్యులనుండి అంతరాయం).

ఇంతవరకు దానికి శాంక్షన్ ఇవ్వలేదు. దాని ఎస్టిమేట్స్ అన్నీ కూడా ప్రిపేర్‌చేసి పంపించాము. ఇంతవరకు శాంక్షన్ ఇవ్వలేదు. ఆ చెరువు క్రింద దాదాపు 150 ఎకరాలు సాగవుతుంది. ఆ చెరువు తెగిపోవడం వల్ల ఈ రోజు రైతులందరూ కూలీకి వెళ్లే పరిస్థితి ఏర్పడింది.

శ్రీ ఎం. నరసింహులు:- పదిమంది చనిపోయారు అధ్యక్షా, ఎవరికి నష్టం జరిగినా అందరికీ న్యాయంచేయండి. పేదవారికి న్యాయం చేయండి. ప్రభుత్వానికి ఈ నిర్లక్ష్యం వైఖరి మంచిది కాదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- ప్లీజ్, టేక్ యువర్ సీట్స్. 294 మంది ఉన్నారు. అందరికీ అవకాశం ఇవ్వాలి. ముగ్గురితోనే కాలయాపన అయిపోతుంది.

శ్రీ ఆర్. కృష్ణసాగర్:- సార్, మా సమస్యలు కూడా సభకు చెప్పుకోనివ్వండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- ఇద్దరు, ముగ్గురితోనే సమయం సరిపోతున్నది.

శ్రీ ఎం. నర్సింహులు:- ఏం సహాయం చేశారో వారినే అడగమనండి సార్.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- ఎంక్వయిరీ చేశామన్నారు కదా. వారికి అన్ని సహాయాలు చేస్తామంటున్నారు.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- ఏమి సహాయాలు చేశారో చెప్పనివ్వండి సార్.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- కోదండరెడ్డిగారూ, మీకు అన్ని విషయాలూ తెలుసు. మీరు అక్కడికి వెళ్లి వచ్చారు కదా. ప్లీజ్ కూర్చోండి. సాగర్‌గారూ, మీరు చెప్పండి.

శ్రీ ఆర్. కృష్ణసాగర్:- అధ్యక్షా, ఇది మైనర్ ఇరిగేషన్‌కు సంబంధించిన విషయం. 96 జూన్, 14న మాకు వరదలు వచ్చి ఒక చెరువు తెగిపోయింది. ఇది ఇరిగేషన్ శాఖకు చెందిన చెరువు. దీనిక్రింద 150 ఎకరాలు సాగులో ఉంది. ఈ 150 ఎకరాల్లో దాదాపు నాలుగు పంటలు కూడా నష్టపడడం జరిగింది. ఒక్క సెంటు కూడా సాగయ్యే పరిస్థితి లేదు. రైతులందరూ ఈ రోజు కూలీకి పోయే పరిస్థితి ఏర్పడింది. కాబట్టి దయచేసి ప్రభుత్వం వెంటనే స్పందించి దీనిపైన చర్య తీసుకొని ఇమ్మీడియట్‌గా శాంక్షన్ చేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- అధ్యక్షా ఇంతకుముందు పార్వతీపురం ఎమ్మెల్యేగారు కూడా ఒక చెరువు గురించి అడిగారు. ఇప్పుడు సాగర్‌గారు కూడా చెరువు గురించి అడిగారు. పార్వతీపురం చెరువుకు సంబంధించి టెండర్స్ కోర్టులో ఉన్నాయి. అవి ఫైనలైజ్ కాగానే ఇమ్మీడియట్‌గా వర్క్‌స్టార్ట్ చేస్తాము. ఇక సాగర్‌గారు చెప్పిన చెరువుకు సంబంధించి డ్రైనేజ్ మొన్ననే ప్లానింగ్ బోర్డులో చర్చకు వచ్చింది. గౌరవ శాసనసభ్యులు కూడా

పదేపదే ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నారు. అది చాల అవసరమైన పనే. అయితే టెక్నికల్‌గా కొన్ని ఇబ్బందులున్నాయి. వాటిని వెంటనే సార్టవుట్ చేస్తాము. ఆ జిల్లా మంత్రిగారు మైనర్ ఇరిగేషన్ మంత్రిగారే. కాబట్టి వెంటనే పనులు ప్రారంభించే ప్రయత్నం చేస్తామని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

డా. అబ్దుల్ రహమాన్ ఎస్:- అధ్యక్షా, ఇప్పటికయినా అవకాశమిచ్చినందుకు చాల సంతోషం. మేము వివిధ నియోజకవర్గాల నుండి వచ్చాము. అన్ని నియోజక వర్గాల లోనూ ప్రజలకు సమస్యలుంటాయి. రాబోయే కాలంలోనయినా అందరికీ అవకాశాలు ఇప్పించడానికి తమరు ప్రయత్నం చేయాలి.

(అంతరాయం)

అధ్యక్షా, విశాఖ నగరానికి మంచినీటి సమస్యమీద నేను మాట్లాడదలచుకున్నాను. విశాఖ నగరానికి రాబోవు కాలంలో హైదరాబాదు తరువాత ఒక ఇండస్ట్రియల్ సిటీగా ముందుకు తీసుకువస్తామని ముఖ్యమంత్రిగారు ఆలోచిస్తున్న ఈ తరుణంలో మంచినీటి సమస్య కానివ్వండి, పరిశ్రమలకు కావలసిన నీటి సమస్య కానివ్వండి మనం దూరదృష్టితో పరిష్కరించకపోతే ఎన్నో సమస్యలు వచ్చే అవకాశముంది. ఈ రోజు విశాఖ నగరానికి దాదాపు 40 ఎం.జి.డి.ల మంచినీరు మాత్రమే ఈరోజ సరఫరా అవుతున్నది విశాఖ ఉక్కు ఫ్యాక్టరీకి ఏలేరుద్వారా 75 ఎం.జి.డి.ల నీటిసరఫరా అవుతున్నది. మాకు ఈ రోజు అంచనాల ప్రకారం 175 ఎం.జి.డి.ల నీరు కావలసివుంది. దీనిమీద ప్రభుత్వం వెంటనే ఆలోచించి ఒక ప్రాజెక్టును తీసుకోకపోతే పరిశ్రమలకు గాని, మంచినీటికి గాని ఎంతో ఎద్దడి వచ్చే అవకాశముంది. కాబట్టి దీనికోసం గోదావరి జలాలను తరలించడ మొక్కటే ఈ సమస్యకు పరిష్కారంగా మేము సూచిస్తున్నాము. అధ్యక్షా, ఇందులో భాగంగా ఈ రోజ విశాఖ నగరపాలక సంస్థకు మంచినీటి ట్యాంకర్స్‌ద్వారా దాదాపు 30 కోట్ల రూపాయల ఆదాయం వస్తున్నది. కాని మాకు సివరేజి బోర్డుగాని అండర్‌గ్రౌండ్ డ్రెయినేజి సిస్టం కాని తీసుకొనడానికి మునిసిపల్ కార్పొరేషన్‌వారు సరిగా స్పందించడం లేదు కాబట్టి మీద్వారా ప్రభుత్వాన్ని నేను అర్థిస్తున్నాను. హైదరాబాదులో ఉన్నట్లు సివరేజ్‌కు ఒక బోర్డు, వాటర్ వర్క్సుకు ఒక బోర్డును మా విశాఖపట్టణంకు కూడా స్పెషల్‌గా వెంటనే నియమించవలసిందిగా మీద్వారా కోరుకుంటున్నాను.

శ్రీ టి. సత్యనారాయణమూర్తి:- అధ్యక్షా, గౌరవసభ్యులు రెహమాన్‌గారు రెండు విషయాలు అడిగారు. ఒకటి విశాఖ నగరానికి, మరియు అక్కడ రాబోవు పరిశ్రమలకు మంచినీరు ఇవ్వాలని అడిగారు. ముఖ్యమంత్రిగారు ఎ.పి.ఐ.ఐ.సి. ద్వారా విశాఖపట్టణంకు గోదావరి నీటిని పరిశ్రమలకు, త్రాగునీటికి ఇవ్వాలనే పథకాన్ని తయారు చేశారు. ఎ.పి.ఐ.ఐ.సి. వారు గతంలో కీ.శే. నందమూరి తారకరామారావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు శంఖుస్థాపన కూడా చేశారు. అది వర్కవుట్ కూడా అవుతోంది. ఎ.పి.ఐ.ఐ.సి. కంట్రోల్‌లో దానిని ప్రయివేట్యిజ్ చేసి చేయాలనే ఆలోచన మీద ముందుకు వెళుతున్నాము. రెండవది విశాఖపట్టణానికి మెట్రోవాటర్ బోర్డు పెడితే బాగుంటుందని అన్నారు. అది మంచి ఆలోచన. విశాఖపట్టణంలో నగరానికి కాని, రాబోవు పరిశ్రమలకు కాని అదనంగా నీరు ఇవ్వవలసిన అవసరముంది. దానిని కూడా పరిశీలన చేసి విశాఖపట్నానికి మెట్రో బోర్డును పెట్టే ఆలోచన చేస్తామని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను మూడవది

అండర్‌గ్రౌండ్ డ్రైయినేజ్ ఫేజ్-1లో సిటీలో కొంతభాగం కవర్ అయింది. ఓల్డ్‌సిటీ కూడా కవర్ కావలసివుంది. విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్ వారికి ఈ విషయంలో హడ్కోకు ప్రపోజల్స్ పంపించమని చెప్పాను. ఆ ప్రపోజల్స్ రాగానే హడ్కోద్వారా ఋణాలు సేకరించి తద్వారా ఓల్డ్‌సిటీలో అండర్‌గ్రౌండ్ డ్రైయినేజ్ టేకప్ చేస్తామని మీద్వారా గౌరవసభ్యులు రెహమాన్‌గారికి తెలియజేస్తున్నాను.

1.30 మ. శ్రీ పి. బ్రహ్మయ్య (రాజంపేట్) :- అధ్యక్షా, ఇది చాలా జటిలమైన సమస్య. ఇది హోంశాఖామాత్యులకు సంబంధించినది. కడప జిల్లా, రాజంపేట నియోజకవర్గంలోని అంతర్భాగమైన మన్ననూరు గ్రామంలో దాదాపు 12.3.98నాడు లాకప్‌డెత్‌లో మరణించిన శ్రీ వై. సుబ్రహ్మణ్యం గురించి అక్కడి ప్రజలు ప్రశాంతంగా ధర్నాలు జరిపారు. పోలీసుస్టేషన్ ఎదుట కూడా ధర్నాలు చేశారు. 11.3.98 నాటి రాత్రి మన్ననూరు పోలీసుస్టేషన్ సబ్-ఇన్‌స్పెక్టర్. రవీంద్రనాథ్‌రెడ్డి, మరో నలుగురు కానిస్టేబుల్స్ బలహీనవర్గాలకు చెందిన యిళ్ళపై దాడిచేసి, చిన్నపిల్లలు, ముసలివారు, ఆడ, మగ అని చూడకుండా విచక్షణారహితంగా ప్రవర్తించి దాదాపు 38 యిళ్ళను ధ్వంసం చేసి, ఈ యిండ్లలో గల సామాన్లను బయటకు పారవేసి భీభత్సం సృష్టించారు. జె.సి.గారు, కలెక్టర్‌గారు తర్వాత హోంమంత్రిగారు ఈ విషయానికి సంబంధించి విచారణకు వచ్చి దారుణానికి పాల్పడిన ఎస్.ఐ. మరియు నలుగురు కానిస్టేబుల్స్ పైనా 302, 304 మరియు 320 క్రింద క్రైమ్ నెం. 19/98 తేది 12.3.98న బుక్‌చేయడం జరిగింది. దాడి జరిగిన నాలుగురోజుల తర్వాత మన గౌరవ ముఖ్యమంత్రిగారు స్పందించి రోడ్డున పడిన ఆ పేద ప్రజానీకానికి కావలసిన వసతులను కల్పించే నిమిత్తం తన నిధినుంచి నాలుగులక్షల రూపాయలను పంచారు. కాని హోంశాఖకు యింతవరకు చీమకుట్టినట్లయినా లేదు. నిందితులపై యింతవరకు చర్యలు తీసుకోలేదు. మూడున్నర నెలల నుంచి ఆ పోలీసులను అరెస్టు చేయలేదు. ఆ గ్రామప్రజలు చెప్పినా ఇంతవరకు డిపార్ట్‌మెంటువారు పోలీసు పక్షపాతంతో వారిని అరెస్టుచేయలేదు. "ప్రజలకు ఒక న్యాయం, పోలీసులకు మరొక న్యాయమా" అని నిలదీసి అడుగుతున్నాను. నిందితులపైన చర్యలు తీసుకుంటారని ఎదురు చూసి చివరికి 17వ తేదీన ప్రజలు పోలీసులను పట్టుకెళ్ళి కోర్టులో అప్పజెప్పారు. "ప్రజలే పోలీసులైనవేళ, జనం చేతిలో లాఠీ, కోర్టులో ఖాకీ" అని పేపర్లో కూడా వచ్చింది. ప్రజలే ముద్దాయిలను తీసుకెళ్ళి డైరెక్టుగా కోర్టుకు అప్పజెప్పాచు. ప్రజలే ముద్దాయిలను పట్టుకుంటుంటే, పోలీసు డిపార్ట్‌మెంట్ యింతవరకు వారిమీద చర్యలు తీసుకోలేదు. పోలీసులపై ప్రజలకు నమ్మకం పోకుండా వుండాలంటే మీరు వెంటనే చర్యలు తీసుకోవాలి. నిందితుడు రాజంపేటలో డిఎస్‌పి. ఆఫీసుకు నూరుమీటర్ల దూరంలో మాత్రమే నివసిస్తున్నాడు. ఈ విషయాన్ని డి.ఎస్.పి. పట్టించుకోవడం శోచనీయం. వారు దారుణాలకు పాల్పడుతున్నప్పటికీ ఏవిధమైన చర్యలు తీసుకోవడం లేదు. రాజంపేట నా నియోజకవర్గం హెడ్‌క్వార్టర్. మొన్న జరిగిన రెవిన్యూ సదస్సులో కూడా గౌరవ మంత్రివర్యులు శ్రీ దేవేందర్‌గౌడ్‌గార్కి కూడా ఆ గ్రామ ప్రజలు విజ్ఞాపన పత్రాన్ని యివ్వడం జరిగింది. మన్ననూరు గ్రామంలో మారణకాండను సృష్టించిన ఎస్.ఐ. మరియు కానిస్టేబుల్స్‌ను వెంటనే అరెస్టుచేసి ప్రజలకు న్యాయం చేయాలని కోరుతున్నాను. కడప జిల్లాలో ముఠాతగాదాలున్నప్పటికీ, నా నియోజకవర్గం రాజంపేట

మాత్రం ఎపుడూ కూడా ప్రశాంతంగా వుంటుంది. ప్రశాంత వాతావరణానికి పేరెన్నికగన్నది. ఫ్యాక్షనిజం లేదు. అటువంటిప్రాంతంలో పోలీసులు రౌడీలుగా ప్రవర్తించి ఆ గ్రామాన్ని ధ్వంసం చేశారు. కాబట్టి వారిని వెంటనే అరెస్టుచేయాలి. ఎప్పటిలోగా అరెస్టుచేసి, ఆ గ్రామప్రజలకు న్యాయం చేకూరుస్తారని అడుగుతున్నాను.

హోంశాఖామంత్రి (శ్రీ ఎ. మాధవరెడ్డి):– అధ్యక్షా, 25 సంవత్సరాల వయస్సు గల బలిజ కులస్థుడు, సుబ్బరాయుడు కుమారుడైన శ్రీ వై. సుబ్రహ్మణ్యం కడపజిల్లా, రాజంపేట మండలం, మన్నూరు గ్రామంలోని శ్రీ జె. ఈశ్వరయ్యకు చెందిన సుదర్శన్ టాకీసులో సినీప్రొజెక్టర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నారు. 6.3.98 తేదీ రాత్రి థియేటర్ నుండి రూ.2.25 లక్షల విలువగల రెండు సినిమా ప్రొజెక్టర్లలోని 4 లెన్సులు దొంగిలించబడ్డాయి. ప్రొజెక్షన్ రూము తాళాలు వేసినవి వేసినట్లే ఉన్నందున, ఈ నేరానికి ప్రొజెక్టరు ఆపరేటరు శ్రీ వై. సుబ్రహ్మణ్యమే బాధ్యుడని థియేటరు యజమాని అనుమానించారు. 7.3.98 తేదీన థియేటర్ యజమాని శ్రీ జె. ఈశ్వరయ్య నుండి ఒక ఫిర్యాదు అందినమీదట, మన్నూరు పోలీసుస్టేషనులో ఐ.పి.సి. 408 సెక్షన్ క్రింద నేరం నెంబరు 16/98గా ఒక కేసును రిజిస్టరు చేసుకొని, దర్యాప్తును చేపట్టడమైనది.

దర్యాప్తు సందర్భంగా, మన్నూరు పోలీస్ సబ్–ఇన్‌స్పెక్టరు, శ్రీ రవీందర్‌నాథ్‌రెడ్డి మన్నూరు పోలీస్‌స్టేషనుకు చెందిన పి.సి. 908 శ్రీధర్‌బాబు, పి.సి. 1698 పెంచలయ్య, పుల్లంపేట పోలీసుస్టేషన్‌కు చెందిన పి.సి. 665, డి.ఎల్. కాంతయ్యతోపాటు క్రైమ్ డిటెక్టివ్ పార్టీ, 7.3.98 తేదీన అనుమానితుడైన శ్రీ వై. సుబ్రహ్మణ్యం, ఆయన స్నేహితులు మరో ముగ్గురిని ప్రశ్నించడానికి పోలీసుస్టేషన్‌కు తీసుకువచ్చారు. 11.3.98 తేదీన శ్రీ వై. సుబ్రహ్మణ్యం అస్వస్థతకు గురై వాంతులు చేసుకున్నాడు. అందుచేత, ఆయనను 12.3.98 తేది ఉదయం తిరుపతిలోని ఎస్.వి.ఆర్.ఆర్. ఆసుపత్రికి తరలించడమైనది. తిరుపతిలోని ఆసుపత్రికి చేరుకోగానే ఆయన మరణించినట్లు వైద్యులు ప్రకటించారు.

తిరుపతిలోని ఎస్.వి.ఆర్.ఆర్. ఆసుపత్రిలో పోస్టుమార్టమ్ జరిపిన పిదప 15.3.98 తేదీ ఉదయం ఆయన బంధువులు మృతుని శవానికి అంత్యక్రియలు జరిపారు. ఇందుకు బాధ్యులైన వారిపై చర్యను తీసుకొని సబ్–ఇన్‌స్పెక్టరు శ్రీ రవీందర్‌నాథ్‌రెడ్డి, మన్నూరుపోలీసుస్టేషనుకు చెందిన ఇద్దరు పోలీసు కానిస్టేబుళ్లను, పుల్లంపేట పోలీసు స్టేషనుకు చెందిన ఒక కానిస్టేబుల్‌ను 12.3.98వ తేదీన సస్పెండు చేయడమైనది.

ఈ సంఘటనపై కడపజిల్లా కలెక్టరు మెజిస్ట్రీరియల్ విచారణకు ఉత్తర్వు చేశారు. మృతుని తల్లికి రూ.1.00 లక్ష ఎక్స్‌గ్రేషియాను చెల్లించడమైనది.

శ్రీ జి. సాయన్న(సికింద్రాబాద్):– అధ్యక్షా, ఇది రక్షణశాఖ అధీనంలోని కంటోన్మెంట్ బోర్డుక్రింద వున్న అధిక జనాభావున్న సివిల్ ఏరియాను మున్సిపాలిటీలో విలీనం చేయాలని కోరడమైనది. దేశంలో ఉన్న 62 కంటోన్మెంట్లలో సికింద్రాబాదు కంటోన్మెంటు బోర్డు పెద్దది. దాదాపు నాలుగు లక్షల సాధారణ పౌరులు, 30వేల మంది మిలటరీ పర్సనెల్ అక్కడ ఉన్నారు. 10వేల కంటే ఎక్కువ జనాభా వున్నప్పుడు, తమ

డ్యూటీలలో సతమతమయ్యే మిలటరీ అధికారులకు సాధారణ పౌరుల కనీస అవసరాలను తీర్చడంలో చాలా యిబ్బందులు ఎదురవుతున్నాయి. రాష్ట్రప్రభుత్వ అధీనంలోని ప్రాంతాలలో నివశించే పేదప్రజలకు 50 లేక 60 గజాలలో యిళ్లను కట్టుకోవడానికి అవకాశం ఉంది. అయితే కంటోన్మెంటులో 120 గజాలు కనీసం ఉండాలి. ఇది పేదవాళ్లకు చాలా యిబ్బందిగా ఉంది. ఏదయినా శాంక్షన్ కావాలన్నా, పనులు జరగాలన్నా, వాటికి పూనా నుంచి క్లియరెన్స్ రావాలి. అది రావడానికి సంవత్సరం పడుతుంది. దానివల్ల పేద ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారు. ఉత్తర భారతదేశంలోని అంబాలా కంటోన్మెంటును, అహ్మదనగర్ కంటోన్మెంట్ ఏరియాను, అదేవిధంగా ఆగ్రా కంటోన్మెంట్‌ను సంబంధిత మునిసిపాలిటీలలో విలీనం చేయడం జరిగింది. మన గౌరవ ముఖ్యమంత్రిగారు చేపట్టిన శ్రమదానం, జన్మభూమి కార్యక్రమాలను యితర రాష్ట్రాలు కూడా అనుసరిస్తున్నాయి. అయితే మన రాజధాని నగరంలోని కంటోన్మెంట్‌బోర్డులో అధికారులు చూసిచూడనట్లు, వాటిని ఫాలో కావడం లేదు. దాదాపు నాలుగు లక్షల జనాభాయొక్క కనీస అవసరాలను తీర్చవలసిన అవసరం ఉంది. వారంతా కంటోన్మెంట్ బోర్డు అధీనంలో, డిఫెన్స్‌శాఖ అధీనంలో వున్నారు కాబట్టి మన రాష్ట్రప్రభుత్వం వారికి ఏమీచేయలేకపోతోంది. ఈ విషయం గురించి 1996లో మన గౌరవ ముఖ్యమంత్రిగారు, మేము రక్షణశాఖ మంత్రి శ్రీ ములాయంసింగ్‌యాదవ్‌కు కూడా అప్లికేషన్ యివ్వడం జరిగింది. మేజర్ జనరల్ స్థాయిలో ఒక అధికారి వచ్చి ఎంక్వైరీ కూడా చేయడం జరిగింది. కంటోన్మెంట్ మిలటరీ అధికారులు కూడా సివిల్ ఏరియాను మనకు యివ్వడానికి ముందుకు వస్తున్నారు కాబట్టి నేను గౌరవ ముఖ్యమంత్రిగారిని, మునిసిపల్ శాఖామాత్యులను కోరేదేమంటే మీరు రక్షణశాఖకు చెందిన అధికారిని గాని, రక్షణ శాఖామంత్రినిగాని కలసి, వారితో ఈ విషయాన్ని చర్చించి, కంటోన్మెంట్ బోర్డు ఏరియాను మునిసిపాలిటీలో విలీనం చేయాలని కోరుతున్నాను.

శ్రీ టి. సత్యనారాయణమూర్తి:- గౌరవసభ్యులు కంటోన్మెంట్ బోర్డుఏరియాను మునిసిపాలిటీలో విలీనం చేయాలని అడిగారు. అది భారత రక్షణశాఖ అధీనంలో ఉంది. ప్లానింగ్ విషయంలో కొన్ని సమస్యలున్నాయి. దీనికి సంబంధించి ఎం.సి.హెచ్. రూల్స్‌లో కొన్ని సమస్యలు వస్తున్నాయి. గతంలో రామగుండంలాంటి ప్రాంతాలలో విలీనం చేయడం జరిగింది. ఏది ఏమయినప్పటికీ, కేంద్రప్రభుత్వంతో మేము ఉత్తరప్రత్యుత్తరాలు జరిపి ఎం.సి.హెచ్.లో కంటోన్మెంట్ ఏరియాను విలీనం చేయడానికి ప్రయత్నం చేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్:- ఎంతోసేపు పోరాడిన తర్వాత మీరు నాకు అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఈ విషయం హోంశాఖామంత్రికి సంబంధించినది. దయచేసి ఆయన కాన్‌సన్‌ట్రేట్ చేయాలి.

1.40 మ. అధ్యక్షా, వరంగల్ జిల్లాలోని గీజుగొండ మండలంలో జూన్ 17నాడు ప్రాథమిక వ్యవసాయ సహకార బ్యాంకుకు వంచనగిరి గ్రామంలో సొసైటీ ఎన్నికలు జరపడానికి, నోటిఫికేషన్ ఇష్యూ అయింది. ఆ వంచనగిరి సొసైటీనందు ధర్మారం, సాయంపేట, వెంకటాపురం అనే గ్రామాలున్నాయి. ఆ రోజు ఉదయం నుండి సాయంత్రం వరకు డైరెక్టర్ పదవులకు నామినేషన్లు వేయడం జరిగింది. ఏడు నామినేషన్లు ఏకగ్రీవంగా, మిగతా ఆరు పదవులకు నామినేషన్లు ఎక్కువగా వచ్చాయి.

అదేరోజు సాయంత్రం వంచనగిరి దళితవాడ మీద బెల్లంపల్లి రైల్వే సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ రవికుమార్ నాయకత్వంలో వెంకన్న, వీరేశం, కట్టయ్య, శ్రీను అనే నలుగురు కలిసి దళితవాడకు వెళ్లి కాంగ్రెస్‌పార్టీ తరఫున 3 ఏకగ్రీవ నామినేషన్లు వచ్చాయని నానా బూతులు తిట్టారు· వారు కులంపేరుతో తిడుతూ, ఆడవాళ్లను, మగవాళ్లను తిడుతూ నానా భీభత్సం సృష్టించి కొట్టడం జరిగింది· ఆ దాడిలో దెబ్బలు తగిలిన వారిని దవాఖానాలో అడ్మిట్‌చేయడం జరిగింది· మరుసటిరోజు మన్నూరు సి·ఇ· వచ్చి పరిశీలించి దరఖాస్తు ఇచ్చిన తరువాత కేసు రిజిస్టరు చేయడం జరిగింది· వెంకన్న, వీరేశం, కట్టన్న, శ్రీను అనే వారిని అరెస్టుచేయడం జరిగింది· కాని, రవికుమార్, సబ్ ఇన్‌స్పెక్టర్‌ని మాత్రం అరెస్టుచేయడం జరగలేదు· ఆయన డ్యూటీ వదిలి ఇక్కడికి వచ్చి నానా భీభత్సం చేయడం జరిగింది·

శ్రీ ఎ· మాధవరెడ్డి:– గౌరవసభ్యులు రెడ్యానాయక్‌గారు ఆ వివరాలు అన్నీ నాకు పంపిస్తే నేను తప్పకుండా చర్య తీసుకుంటాను·

శ్రీ డి·ఎస్· రెడ్యానాయక్:– అధ్యక్షా, ఆ సబ్ ఇన్‌స్పెక్టర్ గురించి లోగడ ఇదే అసెంబ్లీలో రెయిజ్ చేశాను· బత్తుల సుధాకర్ మర్డర్ కేసులో, సిబిసిఐడి విచారణలో ఎ·14 క్రింద కేసు బుక్ చేయడం జరిగింది· అందులో కూడా అతనిని అరెస్టు చేయలేదు· ఈ కేసులో కూడా అతనిని అరెస్టు చేయలేదు· వెంటనే అతనిని అరెస్టుచేసి రిమాండుకు పంప వలసి వుంది· ఒక బాధ్యత గల పోలీసు అధికారి బెల్లంపల్లి నుండి వచ్చి భీభత్సం సృష్టించడం జరిగింది· అతనిని వెంటనే సస్పెండ్‌చేసి, రిమాండుకు పంపాలని కోరుతున్నాను·

శ్రీ ఎస్· వెంకట వీరయ్య:– అధ్యక్షా, గౌరవనీయులైన రెవిన్యూ శాఖామంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను· ఖమ్మంలో గత 45 రోజుల నుంచి షాదీఖానా కావాలని చెప్పి ఆందోళన చేస్తున్నారు· ముఖ్యమంత్రిగారి విజ్ఞప్తి మేరకు, వారు నిరాహారదీక్షను విరమించారు· ఖమ్మంజిల్లాలో ఫైర్‌స్టేషన్ స్థలాన్ని షాదీఖానాకు కేటాయించాలని ముస్లిం మైనారిటీ సోదరులు, అన్ని రాజకీయ పార్టీల సోదరులు అఖిలపక్షంగా ఏర్పడి నిరాహార దీక్షలు చేయడం జరిగింది· ముఖ్యమంత్రిగారిని కలిసిన తరువాత, ఆ స్థలాన్ని గ్యారంటీగా ఇస్తామని హామీ ఇచ్చారు· ఖమ్మంలో ఉన్న ఫైర్‌స్టేషన్ స్థలంలో నీళ్లు దొరకడం లేదని ఆ డిపార్టుమెంటువారు చెప్పడం జరిగింది· ఖమ్మం పట్టణ జనాభాలో ముస్లిమ్స్ 30 శాతం ఉన్నారు· తక్షణమే షాదీఖానాకు ఫైర్‌స్టేషన్ స్థలాన్నికేటాయించి, వారిని ఆదుకోవాలని కోరుతున్నాను· ఖమ్మం పట్టణంలో ఉన్న జనాభాకు అనుగుణంగా షాదీఖానాకు ఆ స్థలం కేటాయించాలని కోరుతున్నాను·

శ్రీ కె· విద్యాధరరావు:– అధ్యక్షా, డిటయిల్సు పంపిస్తే సంబంధిత మంత్రికి పంపించి చర్య తీసుకుంటాను·

(అంతరాయం)

శ్రీ ఎం·ఎ· గఫూర్:– అధ్యక్షా, ఇది లేబర్ మినిస్టర్‌గారు, ఇండస్ట్రీస్ మినిస్టర్‌గారు కలిసి చెప్పవలసిన సమస్య· రాయలసీమలోకెల్లా పెద్ద పేపర్‌మిల్లు· 1989లో

క్లోజ్ అయింది 1994లో బి.ఐ.ఎఫ్.ఆర్.లో రిఫర్ అయింది. తరువాత మరల క్లోజ్ అయి ఆరునెలలు అయింది. వర్కర్సుకు వేతనాలు లేవు. పస్తులు ఉంటున్నారు. చాలామంది ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఉంది. అందువల్ల దానిని రివైవ్ చేయించడానికి లేబర్ మినిస్టర్ మరియు ఇండస్ట్రీస్ మినిస్టరు ఇనీషియేటివ్ తీసుకోవాలి. వర్కింగ్ క్యాపిటల్ లేదని చేతులు ఎత్తివేశారు. దాని ఆస్తులు అమ్ముకుంటున్నారు. దీనిలో ప్రభుత్వం ఇంటర్‌ఫియర్ అవ్వాలి. గతంలో ఎ.పి.ఐ.డి.సి. జాయింట్ వెంచర్, వారికి కూడా బాధ్యత ఉంది. వారు దీనిని పట్టించుకోవడం లేదు. ఎ.పి.ఐ.డి.సి. వారితో స్పెషల్ మీటింగుపెట్టి ఆ కంపెనీని రివైవ్ చేయడానికి చర్య తీసుకోవాలి. దీని విషయమై ముఖ్యమంత్రిగారికి మెమోరాండం కూడా ఇచ్చాము. దానిని త్వరగా రివైవ్ చేయించండి.

శ్రీ టి. శ్రీనివాసయాదవ్:- అధ్యక్షా, గౌరవసభ్యులు రాయలసీమ పేపర్‌మిల్లు గురించి మాట్లాడారు. అది 1981 సంవత్సరంలో ప్రారంభించిన తరువాత 1989 నుండి 1996 వరకు మూసివేయడం జరిగింది. దీనిని దృష్టిలో ఉంచుకొని బి.ఐ.ఎఫ్.ఆర్.కు పంపించిన తరువాత టి.వి. సత్యప్రసాద్ అనేటటువంటి యాజమాన్యం మిల్లు తెరచుటకు ప్రతిపాదన కూడా పంపించారు. 1996-97 వరకు ఉత్పత్తిలో ముందుకు వెళ్ళడమే కాకుండా 1997లో గౌరవసభ్యులు చెప్పిన విధంగా ఇది మూతపెట్టడం జరిగింది. దీనికి సంబంధించి 1996 నుండి 1997 జనవరివరకు జీతాలు ఇవ్వడం జరిగింది. అదే వర్కింగ్ క్యాపిటల్ విషయంలో ఇక్కడ పరిశీలనలో ఉంది. అక్కడ ఉన్న యాజమాన్యంతో గౌరవసభ్యులు చెప్పిన విధంగా త్వరలో ఒక మీటింగు ఏర్పాటుచేసి దీనిని పరిష్కరించడానికి చర్యలు చేపడుతామని తమద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ వి. అబ్బయ్య(ఎల్లందు):- అధ్యక్షా, మీద్వారా ప్రభుత్వానికి ఒక ముఖ్యమైన విషయాన్ని మనవిచేస్తున్నాను. ఇల్లందులో జమా మసీదులో బాంబు బ్లాస్ట్ జరిగింది. అక్కడ మసీదులో ప్రార్థనలు జరగడం లదు. 23.5.98వ తేదీన పోలీసు స్టేషన్‌లో పి.డబ్ల్యు.డి. వాళ్ళు బాంబు బ్లాస్ట్‌చేయడం వల్ల, మసీదు మినార్స్ ఉర్దూ పాఠశాల, అక్కడ ఉన్న మొయిజాన్ అనే అతని ఇల్లు కూలడం వల్ల అబ్దుల్ మజీద్ అనే అతని తలకు బలమైన గాయాలై ఖమ్మం ఆసుపత్రిలో అతను చనిపోవడం జరిగింది. అయాత్ బజార్‌లో ఉన్న 20 దుకాణలు, ఇతర ఇళ్ళు బాగా దెబ్బతిన్నాయి. వారందరికి షాపులు నడుపుకునే పరిస్థితి లేదు. వెంటనే చనిపోయిన అతని కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని, మసీదు విషయంలో తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మసీదులకు వక్ఫ్‌బోర్డు ఇస్తుందండి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, రాష్ట్రంలో చాలావరకు మసీదులకు రిపెయిర్స్ చేశాము. ఆ రిపెయిర్ కూడా తప్పకుండా చేపిస్తాము.

శ్రీ పి. నాగేశ్వరరావు:- బాంబు బ్లాస్టింగు వల్ల ఒక వ్యక్తి చనిపోయాడు. అదీ మీ పోలీస్‌స్టేషన్ బ్లాస్ట్ అవడంవల్ల అతను ఆసుపత్రిలో చనిపోయాడు. అతనికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి. కన్సిడర్ చేయండి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:— మామూలుగా నక్సలైట్ల బ్లాస్టింగ్ సందర్భాలలో ఎక్సగ్రేషియా ఇస్తున్నాము. అందువల్ల ఈ పర్టిక్యులర్స్ అన్నీ నాకు ఇస్తే దానిని పరిశీలించడానికి అవకాశాలుంటాయి.

1.50 మ. శ్రీ వి. రామస్వామి:— అధ్యక్షా, నేను చెప్పే విషయం ఆర్థికశాఖామాత్యులకు సంబంధించిన విషయం. ఎంతోమంది బయటినుంచి హైదరాబాదు సిటీకి వచ్చి ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీలు పెట్టి చీటింగ్ చేసిన సంఘటనల గురించి ఇంతకు ముందు ఈ హౌస్‌లో డిస్కషన్‌కు రావడం జరిగింది. అనేక ఫైనాన్స్ కంపెనీలు ప్రజలనుంచి డిపాజిట్స్ వసూలుచేసి మోసం చేశాయని ప్రభుత్వ దృష్టికి తెచ్చినా ఇంతవరకూ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. అదేవిధంగా ఇప్పుడు అనేజా కంపెనీ అనేక మంది నుంచి డబ్బు వసూలు చేయడం జరిగింది. ఇన్వెస్ట్‌మెంట్ చేసినవారిలో బీదా బిక్కీ, ప్రభుత్వోద్యోగులు, రిటైర్ అయిన ఆఫీసర్లు, ఉద్యోగులు ఉన్నారు. అనేకమంది ఈ కంపెనీల్లో డబ్బు పెట్టి వట్టి చేతులతో కూర్చుని భయంకరమైన పరిస్థితిలో బ్రతుకుతున్నారు. ఫైనాన్స్ కంపెనీల ఆగడాలను గురించి గతంలో చెప్పాం. అలాగే ఇప్పుడు అనేజా కంపెనీకి సంబంధించిన వివరాలు కూడా మంత్రిగారికి పంపుతాను. అనేక మంది యిందులో ఇన్వెస్ట్‌చేసిన వారు జీవితాల్ని పణంగా పెట్టి ఇన్వెస్ట్‌మెంట్ చేశారు. అలాంటివారికి తక్షణమే న్యాయం చేసేందుకు ప్రభుత్వం చర్య తీసుకోవాలి. ఇకముందు ఇలాంటివి జరగకుండా చూడాలని హోం మినిస్టర్‌గారికి కోరుతున్నాను. ఇన్వెస్టర్స్ వెల్ఫేర్ ఎసోసియేషన్‌వారు కమీషనర్‌కు ఎన్ని లెటర్స్ వ్రాసినా ఇప్పటికీ చర్య తీసుకోలేదు. కాబట్టి హోం మంత్రిగారు వెంటనే స్పందించి ఆ కంపెనీవారిని అరెస్ట్‌చేసి వారి మువబుల్ అండ్ ఇమ్మువబుల్ ప్రాపర్టీస్‌ను ఎటాచ్‌చేసి ఇన్వెస్టర్లుకు న్యాయం చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి:— అధ్యక్షా, రామస్వామిగారు చెప్పినట్లు స్టేట్‌లో మనీ లెండింగ్ ఆక్టుగానీ, పాన్‌బ్రోకర్స్ ఆక్టుగానీ సమగ్రంగా తేవలసిన అవసరం ఉంది. వారు చెప్పినట్లు ఇతర రాష్ట్రాలకు చెందినవారు కొంతమంది ఇక్కడికి వచ్చి డిపాజిట్స్ పేరిట డబ్బు వసూలుచేసి మోసం చేస్తున్నారు. ఇప్పుడు మనీ లెండింగ్ ఆక్టును తెస్తున్నాం. ఇక ఇలా డిపాజిట్స్ వసూలుచేస్తున్న కంపెనీలు ఉన్నాయి. వాటిని రెగ్యులేట్ చేయవలసిన అవసరం ఉంది..

శ్రీ వి. రామస్వామి:— మనీ లెండింగ్ ఆక్టును వేరు తీసుకువస్తున్నాం. అదే విధంగా డిపాజిట్స్ వసూలు చేసేవారికి సంబంధించి తమిళనాడులో చట్టం వచ్చింది. వారి ప్రాపర్టీస్‌ను సీకవర్‌చేసి నష్టపోయిన డిపాజిటర్స్ ఎవరైతే ఉన్నారో వారికి ఇవ్వడానికి అవకాశాలు ఉన్నాయి. అలాంటి చట్టాన్ని కూడా త్వరలో మనం తీసుకురాబోతున్నాం. డిపాజిటర్స్‌కు రక్షణ కల్పించడానికి అలాంటి చట్టాన్ని తెచ్చి తప్పకుండా చర్యలు తీసుకొంటాం.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:— ఆరు నెలలనుంచి అంటున్నారు చట్టాన్ని తెస్తామని...

శ్రీ ఎ. మాధవరెడ్డి:— అన్ని విషయాలు ఎగ్జామిన్ చేసి చట్టాన్ని తేవలసి వుంటుంది. ఇక ఇలాంటి కేసులలో ఇప్పుడున్న చట్ట పరిధిలో చర్యలు తీసుకొంటాం...

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- పోలీసు సంస్కరణలు అంటున్నారు. ఇంతవరకు ఏమీ లేదు...

శ్రీ వి. రామస్వామి:- మంత్రిగారు చట్టాన్ని తెస్తామంటున్నారు. ఎప్పుడు తెస్తారు? అంతా అయిపోయిన తరువాత తెస్తారా?....

మి. డిప్యూటీ స్పీకర్:- నెక్స్టు సెషన్ ఉంది కదా? అప్పుడు తెస్తారు. ఎక్కడికి పోతారు?

శ్రీ వి. రామస్వామి:- ఇప్పుడు జరిగిన దానికి రియాక్షన్ కావాలి కదా? పోలీసులు ప్రయత్నిస్తే తప్పకుండా ఫలితం ఉంటుంది...

శ్రీ ఎ. మాధవరెడ్డి:- గౌరవసభ్యులకు వివరంగా చెప్పాను. మనీ లెండింగ్ ఆక్టు వేరే తీసుకువస్తున్నాం. అది ప్రిపేర్ అవుతున్నది. ఇక డిపాజిట్స్ వసూలుచేసి మోసం చేయడంవల్ల అనేకమంది నష్టపోతున్నారు. డిపాజిట్స్ వసూలు చేసేవారికి సంబంధించి తమిళనాడులో చట్టం ఉంది. దాని కాపీని తెప్పించి ఆ చట్టాన్ని పరిశీలించిన తరువాత అవసరమైన మార్పులేమైనా వుంటే చేసి ఇక్కడ కూడా అలాంటి చట్టాన్ని తేవడం జరుగుతుంది. ఇక వారు ఏదైతే రెయిజ్ చేశారో ఆ అంశంతో ప్రభుత్వపరంగా తీసుకోవలసిన అన్ని చర్యలూ తీసుకొంటామని తెలియజేస్తున్నాను.

శ్రీ పి. పురుషోత్తమరావు(సిర్పూర్):- అధ్యక్షా, నేను చెప్పేది మెడికల్ అండ్ హెల్త్ మినిస్టర్‌గారికి సంబంధించిన అంశం. అదిలాబాద్ జిల్లాలో అతిసార వ్యాధివల్ల సంభవించిన మరణాల గురించి నేను మొన్న కూడా ఇక్కడ ప్రస్తావించాను. అయితే మొన్న సంబంధిత మంత్రిగారు లేరు. అశోక్ గజపతిరాజుగారు నోట్ చేసుకొంటామన్నారు. కాని దాని ఫలితం కనిపించడం లేదు. అందువల్ల మరొకసారి మీద్వారా ప్రభుత్వ దృష్టికి ఈ విషయాన్ని తెస్తున్నాను. మా జిల్లాలో గత 15, 20 రోజుల నుంచి మా జిల్లాలో అతిసార వ్యాధివల్ల దాదాపు 60 మంది జీవవాళ్ళు చనిపోవడం జరిగింది. నా నియోజకవర్గంలోనే దాదాపు 25, 26 మంది మరణించడం జరిగింది. సంబంధిత అధికారులు మేము స్టేట్‌మెంట్స్ ఇప్పిస్తున్నాము. అక్కడికి టీమ్స్ కూడా పోతున్నాయని చెప్పినా వ్యాధి కంట్రోల్ కావడంలేదు. అందువల్ల మేము కోరేది హైదరాబాదునుంచి, ఇతర జిల్లాల నుంచిగానీ, మూడు, నాలుగు టీమ్స్‌ను పంపిస్తే తప్ప కంట్రోల్ అయ్యే పరిస్థితి లేదు. అక్కడ హెల్త్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఉన్న డాక్టర్లు సరిగా పనిచేయడం లేదు. ఎ.ఎన్.ఎం. పోస్టులు కూడా వేకెంట్‌గా ఉన్నాయి. ఇప్పటికే దాదాపు 60 మంది చనిపోవడం జరిగింది. జిల్లాలోని ప్రతి మండలంలోనూ ముఖ్యంగా గిరిజన ప్రాంతాలలో చావులు సంభవిస్తున్నాయని పేపర్లలో వార్తలు వస్తున్నాయి. రోజుకు రెండు, మూడు, నాలుగు, ఐదు, ఆరు మరణాలు కూడా సంభవిస్తున్నాయి. అందువల్ల దయచేసి స్ట్రిక్ట్‌గా ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చి స్పెషల్ టీమ్స్‌ను పంపించి అదిలాబాద్ జిల్లాలో, ముఖ్యంగా గిరిజన ప్రాంతాలలో అతిసార వ్యాధివల్ల మరణాలు సంభవించకుండా అరికట్టాలని మంత్రిగారిని కోరుతున్నాను. అక్కడి పరిస్థితి చాలా సీరియస్‌గా ఉంది.

డాక్టర్ ఎస్. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకొన్నాను. వెంటనే ఇక్కడినుంచి స్పెషల్ టీమ్‌ను పంపి, మందులను పంపి వ్యాధిని అరికట్టడం జరుగుతుంది. అక్కడ డాక్టర్ల పోస్టులను ఫిలప్ చేయడం జరిగింది. మారుమూల ప్రాంతాలలో అవసరమైతే డాక్టర్లను కేంప్‌గా ఉంచి అతిసార వ్యాధిని అరికడతాం.

శ్రీ ఎస్. అమర్‌నాథ్‌రెడ్డి(పుంగనూరు):- అధ్యక్షా, ఇది నా నియోజకవర్గంలోని పేద రైతాంగానికి సంబంధించిన విషయం. చిత్తూరు జిల్లాలోని పడమటి ప్రాంతంలో ముఖ్యంగా క్షామపీడిత ప్రాంతమైన నా నియోజకవర్గంలో దాదాపు 973 మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు పంచాయతీరాజ్‌కు సంబంధించినవి వున్నాయి. వాటి క్రింద దాదాపు 16,682 ఎకరాల ఆయకట్టు ఉంది. అందులో 41 ట్యాంకుల రిపేర్ పనులు జరగవలసి వుంది. ఈ మధ్యనే ట్యాంకులకు కొంత డబ్బు కేటాయించి కొన్ని పనులు చేయిస్తున్నారు. అసలు పంచాయతీరాజ్ ట్యాంకులన్నింటినీ పూర్తిగా స్టాండర్డైజేషన్ చేయకపోతే మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు పూర్తిగా పాడైపోయే ప్రమాదం ఉంది. అవి జమీందారీ ప్రాంతంలో ఉండడం వల్ల ఇదివరకు ఎన్నడూ ఇన్వెస్టిగేషన్ పూర్తిగా చేయలేదు. కాబట్టి ప్రభుత్వం ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని వాటన్నింటినీ స్టాండర్డైజ్ చేయాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, గౌరవసభ్యులు మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల రిపేర్ విషయం అడిగారు. మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల రిపేర్‌కోసం ప్రభుత్వం ఎంత డబ్బయినా సరే ఖర్చుపెట్టి ముందుకుపోతున్నది. డబ్బులకు కొదవలేదు. రిపేర్స్ చేయాలి. మైనర్ ఇరిగేషన్ శాఖామంత్రి వారి జిల్లా మంత్రి, కాబట్టి వారి దృష్టికి ఈ విషయాన్ని తీసుకుపోయి తప్పకుండా పరిష్కారం చేస్తాము.

2.00 మ.

శ్రీ పి. నారాయణమూర్తి(నగరం):- అధ్యక్షా, తూర్పుగోదావరి జిల్లాలోని నా నియోజకవర్గం నగరంలో మూడు ప్రక్కల గోదావరి, ఒకవైపు సముద్రం ఉంది. 1986వ సంవత్సరంలో వచ్చిన గోదావరి వరదలవల్ల ఏటిగట్లు పటిష్టం కోల్పోవడం జరిగింది. ఇప్పటివరకూ ఏ విధంగానూ చర్య తీసుకోలేదు. రాబోయేది వర్షాకాలం. వరదలు వచ్చేటట్లున్నాయి. సుమారుగా నాలుగు గ్రామాలు నదీ ప్రాంతంలోవి కొట్టుకుపోయే పరిస్థితి ఉంది. నా నియోజకవర్గంలో కె. ఏనుగుపల్లి, పాశర్లపూడి, దొడ్డవరం గ్రామాల ప్రజలు ఇతరచోట్లకు పోయే పరిస్థితి ఉంది. ఏటిగట్లు పటిష్టంగా ఉండేందుకు రోడ్లు వెయ్యాలి. 18 డ్రెయిన్స్ ఉన్నాయి. ఈ ఆగస్టులో వరదలు వచ్చే ప్రమాదం ఉంది కనుక త్వరగా ఏటిగట్లు పటిష్టం చేసే కార్యక్రమం చేపడితే బాగుంటుంది.

శ్రీ ఎస్. జనార్ధన్‌రెడ్డి:- నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారికి చెబుతాను.

(ఇంటరప్షన్)

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి:- అధ్యక్షా, నాకు అవకాశం ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇస్తాను. కూర్చోండి. ఇంకొక అరగంట హౌస్ ఉంటుంది.

శ్రీ పి. రామయ్య:- వ్యవసాయంపై మీద రిప్లయ్ అన్నా ఇప్పించండి.

శ్రీ కె. జానకిరాం(నర్సాపూర్):- ఇది హెల్త్ మినిస్టర్‌గారికి సంబంధించినది నర్సాపురం నియోజకవర్గంలో నర్సాపురం పట్టణంలో డాక్టర్లు లేరు. సుమారు 6 నెలల నుంచి మెడికల్ సూపరింటెండెంట్ కానీ, లేదా డాక్టర్ కానీ, డెంటిస్ట్ కానీ, ఎక్స్‌రే టెక్నీషియన్ కానీ ఎవరూ లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. గడచిన బడ్జెట్ సమావేశాలలో కూడా నేను ఈ విషయం ప్రస్తావించాను. 5 నెలలు దాటింది. అయినా కూడా ఇంత వరకూ నియామకం చెయ్యకపోవడంవల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. వెంటనే ఎప్పటిలోగా చేస్తారో మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

డా. ఎన్. జనార్ధనరెడ్డి:- రాష్ట్రంలో 1300 మంది డాక్టర్లను రిక్రూట్ చేసుకున్నాము. ప్రతి జిల్లాలో అక్కడ గల వేకెన్సీలను ఫిలప్ చెయ్యడానికి ఎలాట్ చేశాము. వారిలో కొందరు జాయిన్ కాలేదు. వారు జాయిన్ కాకపోతే మెరిట్‌లిస్టులో గల వారితో భర్తీ చేస్తాము. పేరామెడికల్ గురించి 15 రోజులలో ప్రాసెస్ మొదలవుతుంది. ఒక నెల రోజులలో పూర్తిచేస్తాము.

శ్రీమతి ఇ. సీతారామమ్మ(కూచినపూడి):- అధ్యక్షా, బి.సి. సంక్షేమ శాఖ మంత్రిగారికి సంబంధించినది. రేపల్లె, కూచినపూడి నియోజకవర్గాలలో ఉన్న బి.సి. హాస్టల్స్ గురించి మనవిచేస్తున్నాను. మూడు సంవత్సరాలనుంచి అక్కడి విద్యార్థులకు దుస్తులు, ట్రంక్‌పెట్టెలు, చాపలు లేకుండా దుస్తులు ఉతుక్కోడానికి సబ్బులు లేక ఇబ్బంది పడుతున్నారు. రు.230 వారికి నెలకు ఇస్తున్నారు. నేను విజిట్ చేశాను. పౌష్టికాహారం లేదు. ఆ మొత్తాన్ని రు.300లకు పెంచాలి. నా నియోజకవర్గంలో 12 హాస్టల్స్ ఉన్నాయి. నిజాంపట్నంలో, రెండు ఆశ్రమ పాఠశాలలు ఉన్నాయి. కొత్తపాలెం నక్షత్రమండలం, పల్లెపాలెం, పల్లెపట్ల, వడ్డెవారిపాలెం, రేపల్లె, భట్టిప్రోలు, చెరుకువల్లి మండలాలలో హాస్టల్స్ ఉన్నాయి. సరైన సదుపాయాలు లేక 3 సంవత్సరాల నుంచి ఇబ్బంది పడుతున్నారు. వాషింగ్ సోప్స్ లేవు. వెంటనే తగిన సౌకర్యాలు కల్పించాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ వై. ఎల్లారెడ్డి:- వారు చెప్పింది పరిశీలించి, చర్య తీసుకుంటాను.

శ్రీ టి. ద్వారకానాథరెడ్డి(లక్కిరెడ్డిపల్లి):- అధ్యక్షా, ఇది హోం మినిస్టర్‌గారికి సంబంధించినది. నా నియోజకవర్గంలోని చేరవల్లి మండలంలో పెదవీడు గ్రామంలో మే 2వ తేదీన తొటికుంట్ల జయరామిరెడ్డిని అతి దారుణంగా హత్యచేశారు. హోం మంత్రిగారికి రెండుసార్లు చెప్పాను. వారు ఎస్.పి.కి ఫోన్‌చేసి చెప్పారు. ఇప్పటికీ చర్య తీసుకోలేదు. జయరామిరెడ్డి బ్రదర్ నరసింహారెడ్డి నలుగురిమీద కంప్లయింట్ చేశారు. టి. నరేంద్రనాథరెడ్డి, టి. వెంకటనరసింహారెడ్డి, ఖాదర్‌భాషా, సురేష్‌కుమార్ అనేవారు. కేసు రిజిస్టర్ చేశారు. ఇంతవరకూ వారిని అరెస్టు చెయ్యలేదు. ముఖ్యంగా సంబంధం లేని వ్యక్తులను తీసుకురావడం, విచారించడం, కొట్టడం, 10 రోజులు స్టేషన్‌లో పెట్టడం, మళ్లీ వదిలిపెట్టడం ఈ రకంగా రెండు నెలలనుంచీ జరుగుతోంది. ఎప్పటిలోగా అరెస్టుచేసి, రిమాండ్‌కు పంపుతారు?

శ్రీ ఎ. మాధవరెడ్డి:- వారు నా దృష్టికి తెచ్చారు. వెంటనే ఎస్.పి.కి చెప్పాను. ఈ మధ్యలో ఏం చర్య తీసుకున్నారో నాకు తెలీదు. తెలుసుకుని, సంబంధిత అధికారులతో మాట్లాడి వారికి చెబుతాను. చర్య తీసుకుంటాను.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి:- అధ్యక్షా, నాకు అవకాశం ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇస్తాను. ప్రొసీజర్ ప్రకారం రావాలి.

శ్రీ డి. నాగేందర్:- రెవెన్యూ మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. వారు లేరు. ఏ మంత్రిగారు నోట్ చేసుకుంటున్నారో తెలీదు. ఇక్కడ ఎన్నో సందర్భాలలో ఎన్నో సమస్యలు జీరోఅవర్‌లో ప్రభుత్వదృష్టికి తెస్తున్నాము. మీరు చెప్పింది నోట్ చేసుకున్నాను. పరిశీలిస్తాను. అనే జవాబులే వస్తాయి. ఇప్పుడు నేను చెప్పేది రెవెన్యూ మినిస్టర్‌గారి దృష్టికి తేవాలి. వారు లేరు. పాస్ ఆన్ చేస్తాము అని మరొకరు చెబుతారు. దీనివల్ల సమస్య పరిష్కారం కాదు. బాధ్యత గల మంత్రులెవరయినా నోట్ చేసుకోవాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- చేసుకుంటున్నారు.

శ్రీ డి. నాగేందర్:- ఈ సమస్య పరిష్కరించాలని కోరుతున్నాను. ప్రత్యేకించి ఎన్నో సందర్భాలలో ముఖ్యమంత్రిగారు చెబుతారు. ఈ రోజు ఉదయం కూడా చెప్పారు. అర్బన్ ఏరియాస్‌లో హౌసింగ్ కాలనీల గురించి చెబుతారు. ఒక లక్ష ఇళ్ళు కట్టిస్తామన్నారు. నా నియోజకవర్గంలో ముఖ్యమంత్రిగారు స్వయంగా వచ్చి చేసిన వాగ్దానాలు ఎన్నో ఉన్నాయి. ప్రభుత్వ పరిస్థితి, ముఖ్యంగా ముఖ్యమంత్రిగారి పరిస్థితి చూస్తే ఆయన టీక్‌గా ఉంటారు. కానీ బిరోక్రసీ వారిది.

(అధికార పక్షంనుంచి అంతరాయం).

డా. ఎన్. జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, ఆయన ఏం మాట్లాడుతున్నారు? ఏ రాష్ట్రంలో ఎన్నడూ జరగనంత అభివృద్ధి మన రాష్ట్రంలో జరుగుతోంది.

శ్రీ డి. నాగేందర్:- మంత్రిగారి పరిస్థితి అట్లాగే ఉంది. కూర్చోమనండి.

డా. ఎన్. జనార్ధన్‌రెడ్డి:- గృహాల విషయంలో కానీ రోడ్ల విషయంలో కానీ ఎంతో అభివృద్ధి జరుగుతోంది. అన్ని రంగాలలో రాష్ట్రాన్ని అభివృద్ధిపథం వైపు తీసుకుపోతున్నాము. వారు ఆ విధంగా మాట్లాడడం మంచికాదు. కరెక్టు కాదు.

శ్రీ డి. నాగేందర్:- కూర్చోండి. ఇది పేద ప్రజల సమస్య. దయచేసి అర్థం చేసుకోండి.

2.10 మ. డా. ఎన్. జనార్ధన్‌రెడ్డి:- ఈనాడే రైతాంగానికి ఎంతో చేశాము. పేదలకు లక్షలాది ఇళ్ళు కట్టించాము. ప్రతీ గ్రామానికి మంచినీటి సౌకర్యం కలుగ జేశాము. వారు అనవసరపు ఆరోపణలు చేస్తున్నారు.

శ్రీ డి. నాగేందర్:- ఎన్నో సందర్భాలలో ఈ ప్రాంతాలలో పర్యటించారు. ప్రత్యేకంగా నేను ఎంతో ఆవేదనతో ప్రజలయొక్క ఆవేదనను సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఫూల్‌బాగ్‌లో పట్టాలిస్తామన్నారు. టి.ఎస్.నగర్, భారత్‌నగర్, అఫ్జల్‌సాగర్,

లక్ష్మీదాస్‌బాడాలో, శ్రీరాం, భాగ్యనగర్‌లో, దర్గా-షా-కామోస్ మరియు సుభాస్‌పురాలను ముఖ్యమంత్రిగారు విజిట్‌చేశారు. 6 నెలల్లో పక్కా ఇళ్ళు కట్టిస్తామని వారు వాగ్దానం చేశారు. ఫాల్స్ ప్రామిస్ ఎందుకు చేయాలి? వారి పరిధిలో లేకుంటే లేదని చెప్పాలి. ప్రభుత్వం చేయకుండా ఎందుకు చెప్పాలి సర్? దయచేసి ఈ పట్టాలు ఇప్పించాలని, పక్కా ఇళ్ళు నేను మెన్షన్‌చేసిన ప్రాంతాలలో తప్పకుండా ఇప్పించే చర్య తీసుకునేవిధంగా ప్రభుత్వం స్పందించాలని కోరుతున్నాను. లేకపోతే ముఖ్యమంత్రిగారు ఈ రాష్ట్రంలో, హైదరాబాదులోగాని పర్యటించినప్పుడు ఘెరావ్ చేస్తామని మనవిచేస్తున్నాను.

డాక్టర్ ఎన్. జనార్ధన్‌రెడ్డి:— ఏ ముఖ్యమంత్రి చేయనివిధంగా, అన్నిరంగాలలో అభివృద్ధిచేయడం జరిగింది. పేద ప్రజలకు పట్టాలిచ్చారు. ఖచ్చితంగా ముఖ్యమంత్రిగారు ప్రామిస్‌చేసి ఉంటే తప్పక పరిశీలించి ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్ళి దానిమీద వెంటనే తగిన చర్య తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

శ్రీ కె. రామకృష్ణ:— సర్, కార్మికశాఖామంత్రి శ్రీనివాసయాదవ్‌గారికి సంబంధించిన సమస్య సర్. ముఖ్యంగా పత్రికలకు సంబంధించినది. ఎ.పి.టైమ్స్‌లో దాదాపు 150 మంది వర్క్‌చేస్తున్నారు. నవంబర్ 1997 నుంచి జీతాలు ఇవ్వడం లేదు. ఫిబ్రవరి 4 నుంచి పేపర్ కూడా ప్రింట్ చేయడం లేదు. గతంలో డెప్యూటీ కమీషనర్ ఆఫ్ లేబర్ దగ్గర కన్సీలియేషన్ జరిగింది. అలాగే చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ దగ్గరనుంచి డైరెక్షన్ ఇవ్వడం జరిగింది. ప్రాపర్టీస్ అటాచ్‌చేయడం జరిగింది. డిపాజిట్ చేసి రు.10 లక్షలు జీతాలు ఇవ్వవలసిందిగా చెప్పారు. ఎంప్లాయీస్ చాలా ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా మంత్రిగారికి మనవి చేసేది గతంలో ఎప్పుడూ లేనట్లుగా పత్రికా యాజమాన్యం అందులో పనిచేస్తున్న ఉద్యోగస్థులను బెదిరించి వారిని కొట్టడం జరిగింది. అందులో పనిచేసే ఫోటోగ్రాఫర్ పి. ధర్మారావు అన్న వ్యక్తిని యాజమాన్యానికి సంబంధించిన గుండాలు కార్యాలయంలో కొడితే అతను పోలీస్‌స్టేషన్‌లో కంప్లయింట్ ఇచ్చారు. ఇప్పటికీ సరయిన చర్యలు చేపట్టలేదు. అందువల్ల మనవిచేస్తున్నాను. వారందరికీ జీతాలు ఇప్పించే ఏర్పాటు చేయాలి. హిందూపురం టౌన్‌లో ఉన్న లేబర్ హాస్పిటల్‌గురించి కూడా మంత్రిగారు చెప్పాలి.

శ్రీ టి. శ్రీనివాసయాదవ్:— ఎ.పి.టైమ్స్ విషయంలో ఉద్యోగులు కాని, కార్మికులు కాని 150 మంది ఎ.పి.టైమ్స్ క్లోజ్‌చేసిన సందర్భంలో జీతాలు ఇవ్వలేదనే విషయం నా దృష్టికి తీసుకువచ్చిన వెంటనే సంబంధిత డి.సి.ఎల్.గారితో ఒక మీటింగ్ ఏర్పాటుచేయడం జరిగింది. చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్‌గారికి డి.సి.ఎల్‌ద్వారా లెటర్ వ్రాయడం జరిగింది. సుమారు రు.10.00 లక్షలు డిపాజిట్ చేయాలని కోర్టునుంచి ఆర్డర్స్ ఇవ్వడం జరిగింది. వెంటనే సంబంధిత కోర్టునుంచి అటాచ్‌మెంట్ తీసుకువచ్చిన తరువాత అక్కడ గాంధీనగర్ పోలీసుస్టేషన్‌లో అటాచ్‌మెంట్ తీసుకున్న తరువాత వారి మొండి వైఖరిని దృష్టిలో ఉంచుకుని చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్‌గారికి లెటరు వ్రాసి వెంటనే వారికి రు.10 లక్షలు ఇవ్వాలని నిన్నటితేదీన అంటే 27న ఇవ్వాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఎ.పి. టైమ్స్ యొక్క మొండివైఖరిని దృష్టిలో పెట్టుకుని రేపు మీటింగ్ ఏర్పాటుచేయడం జరిగింది. తప్పకుండా కార్మికులకు న్యాయం చేసేవిధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని, దీనిలో ఎటువంటి కాంప్రమైజ్ లేదని తెలియజేస్తున్నాను.

శ్రీ కె. వెంకటనర్సయ్య:— అధ్యక్షా, నా సమస్య మధిర నియోజకవర్గంలో మధిర, బనిగళ్ళపాడులో రెండు హాస్పిటల్స్ 30 పడకలు గలవి ఉన్నాయి. ఆ హాస్పిటల్స్ పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉంది. మధిర పట్టణంలో ఉన్న హాస్పిటల్లో 7 మంది డాక్టర్లను వేశారు. వుమన్ సర్జన్ తప్ప మిగతా ఆర్గురు డాక్టర్లు లేరు. నిత్యం వందలాది మంది నిరుపేదలు, వైద్యసహాయం లేకుండా అనేక ఇబ్బందులు పడుతున్నారు. సివిల్ సర్జన్, డెప్యూటీ సర్జన్, అసిస్టెంట్ సివిల్ సర్జన్, డెంటల్ డాక్టర్, పిడియాటిక్ డాక్టర్, వుమన్ అసిస్టెంట్ సర్జన్ ఈ ఆర్గురు డాక్టర్లు లేనందువల్ల అనేక నెలలుగా హాస్పిటల్లో వైద్యసహాయం లేకుండా చాలా ఇబ్బందులు పడుతున్నారు. బనిగళ్ళపాడులో 30 పడకల హాస్పిటల్ ఉంది. డాక్టర్ లేరు. సౌకర్యాలు లేవు. అక్కడ ఎక్స్‌రే–ప్లాంట్ పనిచేయదు. ఈ రెండు హాస్పిటల్స్‌లో ఏ ఎక్విప్‌మెంట్ సరిగా లేదు. ఇంత పెద్ద హాస్పిటల్స్‌లో ఆ రకమైన పరిస్థితి ఉంది. దీర్ఘకాలంగా రోగులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని అక్కడ డాక్టర్లను పోస్టుచేయాలని, అన్ని సౌకర్యాలు కలిగించాలని కోరుతున్నాను. ఈ సభలోనే మానవ వనరుల అభివృద్ధిపేరుతో అనేక వందల కోట్లు ఖర్చాయిస్తున్నామని చెప్పారు. అందుకని ఈ హాస్పిటల్స్‌లో అన్ని వసతులు కల్పించవలసిందిగా డాక్టర్లను పోస్టుచేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

నిజాం ఆర్థోపెటిక్ హాస్పిటల్లో వందలమంది పేషెంట్లకు సహాయంగా వచ్చిన వారు బయట చెట్లక్రింద ఉండి ఎలాంటి షెల్టర్ లేకుండా ఉంటున్నారు. వారికి హాస్పిటల్ యాజమాన్యం కాని, ప్రభుత్వంవారు కాని గదులు నిర్మించి అద్దెకు ఇచ్చే సౌకర్యం కల్పించాలని కోరుతున్నాను. ఈ రెండు సమస్యలను పరిష్కరించవలసిందిగా కోరుతున్నాను.

డా. ఎన్. జనార్ధన్‌రెడ్డి:— కొంతమంది డాక్టర్లు మారుమూల ప్రాంతాలలో పోస్టుచేస్తే వెళ్ళడం లేదు. ఈ నెలాఖరులోగా జాయిన్ కావలసి ఉంది. ఈ నెలలోపల జాయిన్ కాకపోతే వారు చెప్పిన డాక్టర్లను ఫిలప్ చేస్తాము. ఎక్స్‌–రే ప్లాంట్ అన్నారు. ఆ పర్టిక్యులర్స్ నాకు ఇప్పుడు అందచేస్తే వెంటనే వాటి గురించి శ్రద్ధతీసుకుంటాము. నిజాం హాస్పిటల్లో షెల్టర్ గురించి అన్నారు. షెడ్స్ ఏర్పాటు చేయడం జరుగుతోంది. కన్‌స్ట్రక్షన్ జరుగుతోంది. త్వరలోనే కంప్లీట్ చేస్తాము.

శ్రీ ఆర్. దామోదరరెడ్డి(తుంగతుర్తి):— మా వెనుకబడ్డ తెలంగాణా ప్రాంతంలో 34 సంవత్సరాల క్రితం శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు పునాదిరాయి వేశారు. ఇప్పటివరకు పూర్తి చేసుకోలేదు. మీద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఈ ప్రాజెక్టు ఎన్ని సంవత్సరాలలో పూర్తిచేసుకోగలుగుతాము. ఈ వెనుకబడిన ప్రాంత అభివృద్ధికొరకు ఇక్కడ ఉండే తెలంగాణా శాసనసభ్యులం ఈ సభలో చర్చ చేయాలని అడిగాము. పదే పదే కోరాము. గత సమావేశంలో షార్ట్‌డిస్కషన్ పెట్టారు. కాని ఎప్పటికప్పుడు పోస్టుపోన్ అవుతూ వచ్చింది. అదేవిధంగా ఈ శ్రీరాంసాగర్ ప్రాజెక్టు గురించి 304 క్రింద నోటీసు ఇస్తే ఈనాడు ఈ జవాబిచ్చారు. దానిపైన చర్చ సాగలేదు. 34 సంవత్సరాల క్రింద ప్రారంభించబడిన శ్రీరాంసాగర్ ఆరోజునే పూర్తిచేస్తే రు.40 కోట్లతో పూర్తిఅయ్యేది. దాదాపు 6, 7 లక్షలు ఎకరాలు సేద్యం జరిగేది. ఇప్పటివరకు జరగలేదు. దీనిలో పోచంపాడు, శ్రీరాంసాగర్ ఫస్టు, సెకండ్ ఫేజ్ ఉన్నాయి. 6.3.1996 నాడు రెండు సంవత్సరాల క్రితం గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు నా నియోజకవర్గంలోని తిరుమలగిరివద్ద

ప్రగతినగర్‌లో పునాదిరాయి వేశారు· దానిని త్వరగా కంప్లీట్ చేస్తామన్నారు·

2·20 మ. ఈరోజు వరకు ఒక్కపైసా కూడా ఖర్చు పెట్టలేదు· ఈ రోజు 304 క్రింద మంత్రిగారి జవాబు చూస్తే ఈ ప్రాంతంపైన ఈ ప్రభుత్వానికి ఎంత శ్రద్ధ వున్నదో, ఎంత ప్రేమవున్నదో అర్థం అవుతున్నది· The detailed investigation, land acquisition proposals, HPS approval and estimate preparations are programmed to be completed by March, 2000 A.D. ల్యాండ్ ఎక్విజిషన్ ఇన్వెస్టిగేషన్ పూర్తి చేస్తామన్నారు· ముఖ్యమంత్రిగారు పునాదిరాయి వేసి రెండు సంవత్సరాలు దాటిపోయింది· రెండు సంవత్సరాలు దాటిన తరువాత ఇప్పుడు మంత్రిగారు ఏమి అంటున్నారంటే రెండువేల సంవత్సరాల నాటికి ఇన్వెస్టిగేషన్ పూర్తిచేస్తామని అంటున్నారు· ఇన్వెస్టిగేషన్ రెండువేల సంవత్సరాల నాటికి పూర్తిచేస్తే ఈ సంవత్సరం బడ్జెట్‌లో 20 కోట్ల రూపాయలు పెడితే మరి ఎన్ని సంవత్సరాలకు పూర్తి అవుతుందనేది ఒక్కసారి అర్థం చేసుకోవాలి· మొన్న ముఖ్యమంత్రిగారిని నేను వ్యక్తిగతంగా కలిశాను· ఈ వెనుకబడిన ప్రాంతాల ప్రాజెక్టులపైన శ్రద్ధ వహించమని అంటే మాకు ఫండ్స్‌కు కొదవలేదు· ఎవ్వరయినా ఇంజనీర్స్‌ను మంచివారిని చూసి ఈ ప్రాజెక్టులను పూర్తిచేస్తామని చెప్పారు· 20 కోట్ల రూపాయలు ఈ సంవత్సరం బడ్జెట్‌లో కేటాయించారు· దీని ఎస్టిమేటెడ్ కాస్ట్ 697 కోట్ల రూపాయలు· 697 కోట్ల రూపాయలు అయితే మరి 20కోట్ల రూపాయలు ప్రతి సంవత్సరం కేటాయిస్తే ఎన్ని సంవత్సరాలకు పూర్తి అవుతుందో వారే చెప్పాలి· ల్యాండ్ ఎక్విజేషన్ కానీ, ఇన్వెస్టిగేషన్ కానీ ఇంతవరకు పూర్తికాలేదు· రెండువేల సంవత్సరాలనాటికి ఇన్వెస్టిగేషన్ చేస్తామంటున్నారు· ముఖ్యమంత్రిగారు పునాది రాయి వేసిన దాని గతే ఈ విధంగావుంటే ఇంక మిగతా వాటి గతి ఏమిటనేది అర్థం చేసుకోవాలి· శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్‌ను రెండువేల సంవత్సరాల నాటికి పూర్తి చేసుకోకుంటే మనకు నీటిమీద పూర్తి హక్కు కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుంది· గోదావరికి డిస్‌ప్యూట్ లేదు· గోదావరి నుంచి తెలంగాణా ప్రాంతానికి నీరు తీసుకువచ్చినట్ల యితే అలా శ్రీశైలం మరియు శ్రీరాంసాగర్ ఫస్ట్‌ఫేజ్ గాకుండా ఫ్లడ్ ఫ్లో కెనాల్ కంప్లీట్ చేసుకుంటే తెలంగాణా ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసుకోవడమే గాకుండా జంటనగరాలకు నీటి సమస్య కూడా తీరిపోతుంది· ఈ ప్రాజెక్టును ఎన్ని సంవత్సరాలకు పూర్తిచేస్తారు? ఇన్ని సంవత్సరాలలో పూర్తిచేయాలని ఏదయినా ప్లాన్ ప్రిపేర్ చేశారా?

శ్రీ పి· అశోక్‌గజపతిరాజు:- అధ్యక్షా, మన దురదృష్టం అనుకోవాలి· బి·ఎ·సి· కూర్చున్నప్పుడు ఈ సమస్యలన్నీ చివరకు వస్తాయని అనుకుని 27వ తేదీ నిర్ణయించారు· ఒక్క బిజినెస కూడా పూర్తిగాకుండా ఆఖరురోజుకు రావడం అనేది ఇదే మొదటిసారి నేను చూడడం· ఇంత ఘనంగా అసెంబ్లీని మనం నడిపిస్తున్నప్పుడు ఇలాంటి సమస్యలు ఉత్పన్నం అవుతాయి· ఈ సమస్యలు తగ్గేవిధంగా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి కొనసాగిస్తుందని తమద్వారా గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను·

శ్రీ ఆర్· దామోదరరెడ్డి:- అధ్యక్షా, సున్నితమైన సమస్య సర్· వెనుకబడ్డ ప్రాంత ప్రజలలో అపోహలు వున్నాయి· ఈ ప్రాజెక్టును ఎప్పుడు పూర్తిచేస్తారో చెప్పాలి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- సమయం లేదు. మేజర్ ఇరిగేషన్ మంత్రిగారు కూడా సభలో లేరు.

శ్రీ పి. అశోక్‌గజపతిరాజు:-- అధ్యక్షా, అపోహలను తీర్చడానికే ఈ సభ నడుస్తున్నది. దురదృష్టవశాత్తు కొందరు సభ్యులు సభను నడవనియ్యకుండా అపహాస్యం పాలు చేశారు కాబట్టి మనకందరికీ ఇబ్బంది వచ్చింది. వారికి ఒక్కరికే కాదు అందరికి ఇబ్బంది వచ్చింది.

శ్రీ ఆర్ దామోదర్‌రెడ్డి:- ఇప్పటికి 34 సంవత్సరాలు అయినా ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తికాలేదు. వరల్డ్‌బ్యాంక్ నుంచి తీసుకువచ్చి ఖర్చు పెడతామని అంటున్నారు. ఆ రోజులలో ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణ అనిపించుకున్నది కానీ దానికి విరుద్ధంగా ఇప్పుడు అన్నపూర్ణకాదు గదా అన్నమే లేకుండా పోతున్నది. ఎన్ని సంవత్సరాలలో ఆ ప్రాజెక్టు పూర్తి చేస్తారనేది చెప్పాలి. అలా చెప్పలేమని అంటే ఆశ వదులుకుంటాము. ముఖ్యమంత్రిగారు రెండు సంవత్సరాల క్రితం పునాదిరాయి వేసి ఇప్పటికి ఒక్కపైసా ఖర్చు పెట్టకపోతే ఎలా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మేజర్ ఇరిగేషన్ మంత్రిగారు లేరు. దయచేసి కూర్చోండి. బుచ్చయ్య చౌదరిగారు మాట్లాడండి.

(అంతరాయం)

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి:- అధ్యక్షా, అజెండాలో దాదాపు ఎనిమిది అంశాలు వున్నాయి. అవి చర్చకు రాకుండా పోవడానికి కారకులు ఎవరు?

(అంతరాయం)

శ్రీ ఆర్. దామోదర్‌రెడ్డి:- పునాదిరాయివేసి రెండు సంవత్సరాలు అయినా ఇంకా ఇన్వెస్టిగేషన్ పూర్తికాలేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దయచేసి కూర్చోండి. బుచ్చయ్యచౌదరిగారు మాట్లాడండి.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి:- జీరో అవర్ గంటలుగా మారిపోయినా అసలు విషయం ఏదీ చర్చకు రాకుండా శాసనసభ సమయం అంతా గొడవలతోనే సరిపోయింది. బహుశా మేమంతా బఠాణీలు తింటూ రోడ్డుమీద కూర్చునే పరిస్థితి వస్తున్నది. అసలు విషయం చర్చకు రావడం లేదు. కనీసం సమస్యను జీరోఅవర్‌లో క్లుప్తంగా చెప్పి ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్ళే విధానమే లేదు. ఇక్కడే ధర్నాలు, వాకౌట్లు. ఇక జీరోఅవర్ ఎక్కడ సరిపోతుంది. నేను చెప్పే అంశం ఎజెండాలో ఆఖరున వున్నది. లిటరసీ అండ్ ప్రైమరీ ఎడ్యుకేషన్‌లో వచ్చేది. ఈ గొడవలతో ఇది కూడా చర్చకు రాకుండా పోతున్నది. కనీసం జీరోఅవర్‌లో చెప్పవలసిన దౌర్భాగ్యం మాకు దాపురించింది. అవకాశం యివ్వండని మనవి చేస్తున్నాను.

శ్రీ ఆర్. దామోదర్‌రెడ్డి:- ప్రాముఖ్యమైన్న సమస్యలు ఎన్నో ఉన్నాయి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- కూర్చోండి. మీకు అవకాశం ఇచ్చాము.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి:- అధ్యక్షా, లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిష్టర్‌గారు వున్నారు. బిజినెస్‌కు సంబంధించి దయచేసి నెక్స్ట బి.ఎ.సి.లో అయిన చర్చించండి. ఈ షార్ట్ అవర్‌తోనే చర్చలు లేకుండా పోవడం అనేది సరైన విధానం కాదు. అర్థాంతరంగా చర్చలు ముగియడం ఎంతవరకు సబబు?

శ్రీ ఆర్. దామోదర్‌రెడ్డి:- నాకు అవకాశం ఇవ్వండి సర్. నేను ప్రొటెస్ట చేయడానికి అయినా అవకాశం ఇవ్వండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- దీనికి ప్రొటెస్ట ఏమిటి? ఇలా అయితే నేను హౌస్‌ను అడ్జర్న్ చేస్తాను. మీకు అవకాశం ఇచ్చాను.

All the papers are deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షములో ఉంచిన పత్రము

"A copy in each of the Annual Reports for the years 1990-91 to 1994-95 of A.P. State Irrigation Development Corporation Limited, in compliance with Section 619-a(3) of the Companies Act, 1956.

## ప్రభుత్వ ప్రతిపాదన

## 1996, హైదరాబాద్ నగరపాలక సంస్థ (సవరణ) బిల్లుపై విశిష్టసమితి నివేదిక సమర్పణ గడువు పొడిగింపు గురించి.

Sri B. Satyanarayana Murthy:- Sir, with your permission, I beg to move:

"That the time for presentation of the Report of the Select Committee on Hyderabad Municipal Corporation (Amendment) Bill,1996 be extended upto last day of the next session."

Mr. Deputy Speaker:- Motion mvoed. The question is:

"That the time for presentation of the Report of the Select Committee on Hyderabad Municipal Corporation (Amendment) Bill,1996 be extended upto last day of the next session."

(Pause)

The motion was adopted and the time was extended.

## ప్రభుత్వ ప్రతిపాదన

### 1997, ఆంధ్రప్రదేశ్ (తెలంగాణాప్రాంత) వడ్డీవ్యాపారుల (సవరణ) బిల్లుపై పరిశీలనసమితి నివేదిక సమర్పణ

Mr. Deputy Speaker:- The Report of the Select Committee on the Andhra Pradesh (Telangana Area) Money Lenders' (Amendment) Bill, 1997 is deemed to have been presented.

"The Report of the Select Committee on the Andhra Pradesh (Telangana Area) Money Lenders' (Amendment) Bill, 1997."

(Interruptions)

(Sri R. Damodar Reddy, Sri M. Kodanda Reddy,
Sri P. Pusushothama Rao, Sri M. Sikhamani,
Sri Y.S. Vivekananda Reddy and Sri N. Narasimha Reddy
went to the Podium)

### శాసనసభ పదునాలుగవ సమావేశపు గణాంక వివరములు

Mr. Deputy Speaker:-

| | | | |
|---|---|---|---|
| 1. | No. of days for which the Assembly sat | .. | 11 |
| 2. | No. of Hours for which the Assembly worked. | | 71 Hrs. 30 Mts. |
| 3. | No. of Starred Questions answered orally. | .. | 75 |
| 4. | No. of Supplementaries answered | .. | 296 |
| 5. | No of answers to Un-starred Questions including in the lists and circulated to the Members (Printed list) | .. | 110 |
| 6. | No. of Short Notice Questions answered | .. | 3 |
| 7. | No. of Notices under Rule 304 admitted and Statements made by the Ministers | .. | 4 |
| 8. | No. of answers to Un-starred Questions placed on the Table of the House on 29.11.1997. | .. | 51 |
| 9. | No. of answers to Starred Questions placed on the Table of the House | .. | 87 |
| 10. | No. of Speeches made by the Members. | .. | 204 |
| 11. | No. of Statements made by the Ministers | .. | 23 |

| | | | |
|---|---|---|---|
| 12. | No. of Bills introduced | .. | 9 |
| 13. | No. of Bills passed | .. | 13 |
| 14. | No. of Short Discussions | .. | 1 |
| 15. | No. of Reports presented | .. | 4 |

**PARTY POSITION IN THE ASSEMBLY AS ON 29.11.1997**

| | | | |
|---|---|---|---|
| 1. | Telugu Desam Party | .. | 216 |
| 2. | Indian National Congress | .. | 26 |
| 3. | Communist Party of India | .. | 18 |
| 4. | Communist Party of India(Marxist) | .. | 14 |
| 5. | Bharatiya Janatha Party | .. | 3 |
| 6. | Majlis Batchao Tahreek | .. | 2 |
| 7. | A.I.M.I.M. | .. | 1 |
| 8. | N.T.R. Telugu Desam Party(LP) | .. | 1 |
| 9. | Independents | .. | 11 |
| 10. | Nominated | .. | 1 |
| 11. | Vacant | .. | 2 |
| | | Total: | 295 |

Mr. Deputy Speaker:- With the consent of the House, I adjourn the House Sine Die.

(The House was adjourned sine die at 2.30 p.m.)

| | | | |
|---|---|---|---|
| | | | పేజి. నెం. |
| 4. | శ్రీమతి కె. జ్యోతిదేవి ప్రభుత్వ లెక్కల సమితి సభ్యురాలిగ ఎన్నికగుట గురించి. | | |
| 5. | జీరో అవర్. | .. | 399 |
| 6. | సభా సమక్షములో ఉంచిన పత్రము. | .. | 438 |
| 7. | ప్రభుత్వ ప్రతిపాదన: | .. | 438 |
| | 1996, హైదరాబాద్ నగరపాలక సంస్థ (సవరణ) బిల్లుపై విశిష్ట సమితి నివేదిక సమర్పణ గడువు పొడిగింపు గురించి. | | |
| 8. | 1997, ఆంధ్రప్రదేశ్ (తెలంగాణా ప్రాంత) వడ్డీ వ్యాపారుల (సవరణ) బిల్లుపై విశిష్ట సమితి నివేదిక సమర్పణ. | .. | 439 |
| 9. | శాసనసభ పదునాలుగవ సమావేశపు గణాంక వివరములు. | .. | 439 |